

దీప్తి జీవన్‌జీకి అర్జున అవార్డు..

## అభినందనలు తెలిపిన
# సీఎం రేవంత్ !

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 02, పారాలింపిక్స్‌లో భారత్‌కు కాంస్య పతకం సాధించిన తెలంగాణ యువ క్రీడాకారిణి, వరంగల్ జిల్లా ముద్దుబిడ్డ దీప్తి జీవన్‌జీ ప్రతిష్టాత్మక క్రీడా పురస్కారం అర్జున అవార్డు 2024 కు ఎంపికైనందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభినందనలు తెలిపారు. తెలంగాణ యువ క్రీడాకారులు మరింత రాణించాలని, అందుకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్మించను న్న యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, క్రీడా సముదా యాలు దోహదపడతాయని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పేర్కొన్నారు.అలాగే క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఏపీ నుంచి అర్జున అవార్డుకు ఎంపికైన జ్యోతి యర్రాజీకి (అథ్లెటిక్స్) ధ్యాన్ చంద్ ఖేల్ రత్న అవార్డుకు ఎంపికైన గుకేశ్ (చెస్), హర్మన్ ప్రీత్ సింగ్ (హాకీ), ప్రవీణ్ కుమార్ (పారా అథ్లెటిక్స్), మను బాకర్ (షూటింగ్)లను సీఎం రేవంత్ అభినందించారు. వివిధ క్రీడల్లో ప్రతిభ కనబరిచి 2024లో అర్జున, ద్రోణాచార్య అవార్డులకు ఎంపికైన క్రీడాకారులు, కోచ్‌లను ముఖ్యమంత్రి అభినందించారు.


2వ పేజీలో...

## 14నుంచే రైతుభరోసా
# పంపిణీ

**రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించే యోచన**
**అసలుసిసలు సాగుదారులకే సాయం**
**కేబినేట్ సబ్ కమిటీలో మరోమారు చర్చ**

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 02, రైతు భరోసాపై చర్చించిన కేబినేట్ సబ్‌కమిటీ ఇక సాగురైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని నిర్ణయించింది. మంత్రివర్గానికి చేయాల్సిన సిఫార్సులపై చర్చించేందుకు మంత్రివర్గ ఉపసంఘం గురువారం సమావేశమై పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. సాగు చేసే రైతులందరికీ రైతు భరోసా ఇవ్వాలని నిర్ణయించింది. రైతు భరోసాకు ఐటీ చెల్లింపు, భూమి పరిమితి పెట్టవద్దని కమిటీ అభిప్రాయపడింది. రైతుల నుంచి దరఖాస్తులు తీసుకోవాలని సబ్ కమిటీ నిర్ణయించింది.


2వ పేజీలో...

## ఈ నెల 8న విశాఖకు
# మోదీ

- నేరుగా ఏయూ ఇంజనీరింగ్ కాలేజీకి..
- అక్కడి నుంచే పలు ప్రాజెక్టులకు వర్చువల్ గా శంకుస్థాపన
- హాజరుకానున్న సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్




## రైతు భరోసాపై
# షరతులా..?

2వ పేజీలో...

## 11మంది లాయర్ల బృందం ప్రయత్నాలు విఫలం

ఢాకా,జనవరి2 :దేశ ద్రోహం నేరారోపణతో బంగ్లాదేశ్‌లో అరెస్టయి జైల్లో ఉన్న హిందూ సాధువు చిన్మయ్ కృష్ణదాస్‌కు ఊరట లభించలేదు. ఆయన బెయిల్ పిటిషన్‌ను చటోగ్రామ్‌లోని కోర్టు తిరస్కరించింది. బెయిల్ కోసం 11 మంది లాయర్ల బృందం ప్రయత్నించినప్పటికీ అది ఫలించలేదు.బంగ్లాదేశ్‌లోని చటోగ్రామ్ మెట్రోపాలిటన్ సెషన్స్ కోర్టులో 30 నిమిషాల పాటు ఈ బెయిల్ పిటిషన్‌పై వాదనలు జరిగాయి. చిన్మయ్ అరెస్టు అనంతర పరిణామాలను దృష్టిలో పెట్టుకొని గురువారం న్యాయస్థానం వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు. కాగా.. ఈ కేసు తీవ్రత దృష్ట్యా ప్రస్తుతానికి ఆయనకు బెయిల్ ఇవ్వలేమని కోర్టు తేల్చిచెప్పింది.బంగ్లాదేశ్‌లో ఇస్కాన్ ప్రచారకర్తగా పనిచేస్తున్న చిన్మయ్ కృష్ణదాస్ గతేడాది నవంబరులో చిట్టగాంగ్‌లో జరిగిన ఓ ర్యాలీలో పాల్గొన్నారు. అక్కడ బంగ్లా జాతీయజెండాను అగౌరవ పరిచారనే అభియోగాలపై 2024 నవంబరు 25న పోలీసులు ఆయనను అరెస్టు చేశారు. అనంతరం జైలుకు తరలించారు. ఆయన తరఫున వాదనలు వినిపించేందుకు ఓ న్యాయవాది ప్రయత్నించగా.. అతడిపై ఆందోళనకారులు దాడి చేశారు. మరో సీనియర్ న్యాయవాది కేసును టేకప్ చేయగా.. ఆయనపైనా బెదిరింపులకు పాల్పడ్డారు. దీంతో చిన్మయ్ కేసును వాదించేందుకు ఎవరూ ముందుకు రాలేదు. చివరకు చిన్మయ్ భాగస్వామిగా ఉన్న సమ్మిళిత సనాతన జాగరణ్ జోతే అనే సంస్థ.. 11 మందితో లాయర్ల బృందాన్ని ఏర్పాటుచేసింది. హిందూ సాధువు చిన్మోయ్ కృష్ణ దాస్ బంగ్లాదేశ్‌లో నెల రోజులకు పైగా జైలులో ఉన్నారు.


2వ పేజీలో...

## చిన్మోయ్ కృష్ణ దాస్‌కు దక్కని
# బెయిల్



2వ పేజీలో...

## అమరావతిలో రూ.2,733 కోట్ల పనులకు
# పచ్చజెండా

అమరావతి, యదార్థవాది ప్రతినిధి, జనవరి 02: అమరావతిలో రూ.2,733 కోట్లతో చేపట్టనున్న పనులతో పాటు సీఆర్‌డీఏ 44వ సమావేశంలో నిర్ణయం తీసుకున్న రెండు పనులకు ఎపి కేబినేట్ ఆమోదముద్ర వేసింది. మున్సిపల్ చట్ట సవరణ ఆర్డినెన్స్‌కు అంగీకారం తెలిపింది.భవన నిర్మాణాలు, లేఅవుట్ల అనుమతుల జారీ అధికారంపై సమావేశంలో చర్చ జరిగింది. అనుమతులు జారీ చేసే అధికారం మున్సిపాలిటీలకు బదలాయించేలా చట్ట సవరణకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. రాష్ట్ర సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఏపీ మంత్రివర్గ సమావేశం ముగిసింది. ఈ భేటీలో పలు కీలక నిర్ణయాలకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది.



- ఎస్ఐపీబీ ఆమోదించిన రూ.1,82,162 కోట్ల పెట్టుబడులకు ఓకే
- మున్సిపల్ చట్ట సవరణ ఆర్డినెన్స్‌కు అంగీకారం
- పిఠాపురం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీలో కొత్తగా 19పోస్టులు
- తిరుపతిలో ఈఎస్ఐ ఆస్పత్రిని 100 పడకలకు పెంచాలని నిర్ణయం
- 14 అంశాల ఎజెండాలకు ఎపి క్యాబినెట్ ఆమోదం

## బిసిల పేరుతో
# కవితమ్మ
## రాజకీయ డ్రామా


2వ పేజీలో...

**ముందు బిసికి పార్టీ అధ్యక్ష పదవి ఇవ్వాలి**
**పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ డిమాండ్**

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 2 : కవితమ్మ రాజకీయంగా తన ఉనికిని కాపాడుకోవడం కోసం బీసీలపై కపట ప్రేమను ప్రదర్శిస్తోందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. బీఆర్ఎస్ పాలనలో బీసీలను అడుగడుగున అణగదొక్కి.. ఇప్పుడు బీసీ జపం చేయడం దెయ్యాలు వేదాలు వల్లించిన్నట్లుగా ఉందని విమర్శించారు.

# ఖజానా ఖాళీ చేసిన బిఆర్ఎస్



- ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా వస్తుంది
- పార్టీ కార్యకర్తల భేటీలో మంత్రిపొన్నం

4వ పేజీలో...

## కాలేజీ హాస్టల్‌లో
# రహస్య చిత్రీకరణ



*విద్యార్థుల ఆందోళనపై*
*మహిళా కమిషన్ స్పందన*
*సుమోటాగా కేసు నమోదు..*
*నివేదిక ఇవ్వాలని కమిషనర్‌కు ఆదేశం*
*వార్డెన్‌ను తొలగించామన్న ప్రిన్సిపాల్*

2వ పేజీలో...

అధికారుల సర్వే, శాటిలైట్ మ్యాపింగ్ ద్వారా సాగు భూములు గుర్తించనున్నారు. జనవరి 5 నుంచి 7 వరకు దరఖాస్తులు తీసుకునే అవకాశముంది. సంక్రాంతి తర్వాత రైతు భరోసాను చెల్లిస్తామన్న ప్రభుత్వం.. నాలుగో తేదీన జరిగే మంత్రివర్గ సమావేశంలో దీనిపై తుది నిర్ణయం తీసుకోనుంది. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఛైర్మన్‌గా, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్‌బాబులు సభ్యులుగా ఏర్పాటైన ఉపసంఘం ఇప్పటికే పలు దఫాలుగా సమావేశమై చర్చించింది. రైతు భరోసా పంపిణీపై కీలక అప్‌డేట్ వచ్చింది. ఈ పథకం అమలు విధి విధానాల కోసం ఏర్పాటు చేసిన క్యాబినెట్ సబ్ కమిటీ.. గురువారం నాడు కీలక సమావేశం నిర్వహించింది. ఈ సమావేశంలో రైతు భరోసాకు సంబంధించి మంత్రివర్గ సభ్యులు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. రైతు భరోసా ఎవరికి ఇవ్వాలి.. ఎంతమేర భూమికి ఇవ్వాలి.. ఈ పథకానికి సంబంధించిన నిధులు రైతుల ఖాతాల్లో ఎప్పటి నుంచి జమ చేయాలి.. అనే అంశాలపై సమావేశంలో ప్రధానంగా చర్చ జరిగింది. క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశంలో పంట పండించే ప్రతి రైతుకు రైతు భరోసా ఇవ్వాలని చర్చించారు. అలాగే.. రైతు భరోసా కోసం రైతుల నుంచి అప్లికేషన్స్ తీసుకోవాలని

# బిసిల పేరుతో కవితమ్మ రాజకీయ డ్రామా

**మొదటిపేజీ తరువాయి...**

బీసీ ధర్నా చేయాలని నిర్ణయించిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బీసీలకు బీఆర్ఎస్ పాలనలో చేసిన అన్యాయాలపై సమాధానం చెప్పిన తర్వాత, ధర్నా చేయాలన్నారు. ఈ మేరకు పలు ప్రశ్నలతో ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన కవితమ్మ బీసీల పేరిట కపట నాటకం మొదలు పెట్టారని విమర్శించారు. పదేండ్లు బీసీలను పట్టించుకోకుండా.. ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తోందన్ని ÷ర్?అయ్యాడు. 'బీసీలకు అన్యాయం చేసి గొంతు కోసింది బీఆర్ఎస్ పార్టీ. లిక్కర్ స్కాంలో మరకంటించుకున్న కవిత దాన్ని పోగొట్టుకోవడానికి బీసీ డ్రామా చేస్తుంది. ఫస్ట్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుగా బీసీ నేతకు అవకాశం ఇవ్వండి.. తర్వాత ధర్నా చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ బీసీలకు పెద్దపీట వేస్తుందనడానికి నిదర్శనం నాకు పీసీసీ చీఫ్?గా పదవి ఇచ్చింది. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రభుత్వం బీసీ సంక్షేమం కోసం అనేక చర్యలు తీసుకుంటున్నం. వారికి మరింత ప్రయోజనకరంగా ఉండేలా సలహాలు, సూచనలు ఇవ్వాల్సింది పోయి ధర్నా చేపట్టడం దురదృష్టకరం. బీసీల అభివృద్ధి కోసం పదేళ్ల బీఆర్ఎస్ హయాంలో చేపట్టిన చర్యలు, ప్రస్తుతం ఏడాది కాంగ్రెస్ ప్రజా పాలనలో చేపట్టిన చర్యలపై కవిత బహిరంగ చర్చకు సిద్ధమా' అని పీసీసీ చీఫ్ సవాల్ చేశారు.



**డిల్లీ:** ప్రధాని నరేంద్ర మోదీ ఈ నెల 8న ఆంధ్రప్రదేశ్ లో పర్యటించనున్నారు. ఈ టూర్ కు సంబంధించి ప్రధాని కార్యాలయం ఏపీ అధికారులకు సమాచారం అందించింది. ఈ నెల 8న ప్రధాని మోదీ విశాఖపట్నంలో ల్యాండ్ అవుతారని, అక్కడి నుంచి నేరుగా ఆంధ్రా యూనివర్సిటీ చేరుకుంటారని తెలుస్తోంది. ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రధానికి స్వాగతం పలుకుతారని అధికారులు తెలిపారు. ఎయిర్ పోర్ట్ నుంచి ప్రధానితో పాటు వారు కూడా ఏయూ చేరుకుంటారని వివరించారు. అక్కడి నుంచే ప్రధాని మోదీ ఏపీలోని పలు ప్రాజెక్టులకు వర్చువల్ గా శంకుస్థాపన చేస్తారని సమాచారం. ఎన్టీపీసీ ఆధ్వర్యంలో ఏర్పాటు కానున్న గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టు, రైల్వేజోన్ పరిపాలన భవనాలతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలకు మోదీ వర్చువల్ గా శంకుస్థాపన చేస్తారు. అనంతరం జరిగే బహిరంగ సభలో చంద్రబాబు, పవన్ కల్యాణ్ లతో కలిసి మోదీ పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో పలువురు కేంద్ర, రాష్ట్ర మంత్రులు కూడా పాల్గొంటారు. ఈమేరకు విశాఖ అధికారులకు పీఎంవో నుంచి సమాచారం అందిందని, అవసరమైన ఏర్పాట్లలో అధికారులు నిమగ్నమయ్యారని సమాచారం.

# అయ్యప్ప స్వాములను సన్మానించిన పుట్ట మధు

మంథని, యదార్థవాది ప్రతినిధి, జనవరి 02 : మంథని పట్టణానికి చెందిన ఎడ్ల రమేష్ గురుస్వామీ, జంబొజు సాయి లు అయ్యప్ప మాల ధరించి 48 రోజుల పాటు మహా పాదయాత్ర ద్వారా శబరిమలై వెళ్లి అయ్యప్ప స్వామి నీ దర్శించుకుని వచ్చిన సందర్భంగా స్వాములను మంథని పట్టణంలోని రాజాగృహ లో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్- శైలజ దంపతులు వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. మెమొంటో లు బహుకరించారు. ఈ సందర్భంగా మహా పాదయాత్ర చేసిన విధానాన్ని ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో కౌన్సిలర్ కాయితి సమ్మయ్య, అయ్యప్ప దీక్షపరులు రామారావు, దాసరి రాజేశం, మోహన్, బద్రి, నీలం రమేష్ లతోపాటు పలువురు పాల్గొన్నారు.

# అమరావతిలో రూ.2,733 కోట్ల పనులకు పచ్చజెండా

**మొదటిపేజీ తరువాయి...**

సచివాలయంలో సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఏపీ కేబినెట్ భేటీ జరిగినది. మంత్రివర్గ సమావేశంలో 14 అంశాల ఎజెండాలకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ రాష్ట్ర పర్యటనపై కేబినెట్‌లో చర్చ జరిగింది. జనవరి 8న ప్రధాని మోడీ వైజాగ్ రానున్నారు. వైజాగ్ పర్యటన సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రధాని శంకుస్థాపనలు చేయనున్నారు. ప్రధాని పర్యటనకు భారీ ఏర్పాట్లు చేయాలని మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు.పిఠాపురం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీలో కొత్తగా 19పోస్టుల ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. తిరుపతిలో ఈఎస్ఐ ఆస్పత్రిని 100 పడకలకు పెంచేందుకు, గుంటూరు జిల్లా పత్తిపాడు మండలంలో 100 పడకల ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మాణానికి అంగీకారం తెలిపింది. ఎస్ఐపీబీ ఆమోదించిన రూ.1,82,162 కోట్ల పెట్టుబడులకు క్యాబినెట్ ఆమోదముద్ర వేసింది. రామాయపట్నంలో బీపీసీఎల్ రి÷నైరీ, కాకినాడలో గ్రీన్ అమ్మోనియా ప్లాంట్ ఏర్పాటుపై సమావేశంలో చర్చించారు. నంద్యాల, వైఎస్ఆర్, కర్నూలు జిల్లాల్లో పవన, సౌర విద్యుత్ ఎ÷-లాంట్ల ఏర్పాటుకు మంత్రివర్గం అంగీకరించినట్లు తెలుస్తోంది. చిత్తూరు జిల్లాలో హోంశాఖ ఐఆర్ బెటాలియన్ ఏర్పాటుకు కేటాయించనున్న స్థలంపై క్యాబినెట్‌లో చర్చ జరిగినట్లు సమాచారం.అమరావతిలో రెండు ఇంజనీరింగ్ కాలేజీల పనులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.భవనాలు, లేఔట్‌ల అనుమతులను మున్సిపాలిటీలకు అప్పగిస్తూ చేసిన సవరణ ప్రతిపాదనకు ఆమోదం లభించింది. రాష్ట్రంలో కొత్తగా ఐదు సంస్థలు క్లీన్ ఎనర్జీలో రూ.83 వేల కోట్ల పెట్టుబడులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. విశాఖపట్నంలోని మిలీనియం టవర్స్‌లో 2,08,280 చదరపు అడుగుల విస్తీర్ణంలో టీసీఎస్ రూ.80 కోట్ల పెట్టుబడులకు అమోదంశ్రీ సత్యసాయి జిల్లా, గుడిపల్లిలో ఆజాద్ మొబిలిటీ ఇండియా లిమిటెడ్ సంస్థ ఎలక్ట్రిక్ త్రీ వీలర్ ట్రక్కులు, బస్సులు, బ్యాటరీ ప్యాక్‌ల కోసం ఈ సంస్థ రూ.1,046 కోట్ల పెట్టుబడిలకు క్యాబినెట్ ఆమోదం ఇచ్చింది. అనకాపల్లి జిల్లా రాంబిల్లిలోని 106 ఎకరాల్లో బాలాజీ యాక్షన్ బిల్డ్‌వెల్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రూ.1,174 కోట్ల పెట్టుబడులకు ఆమోదం ఇచ్చింది. వీటితో పాటు చిత్తూరు జిల్లాలో హోంశాఖ ఐఆర్ బెటాలియన్ ఏర్పాటుకు కేటాయించనున్న స్థలంపై క్యాబినెట్‌లో చర్చ జరిగినట్లు తెలుస్తోంది. సీఎం చంద్రబాబు తన డ్రీమ్ ప్రాజెక్ట్ అని పేర్కొన్న రాష్ట్రంలోని నదుల అనుసంధానం గోదావరి టూ బనకచర్ల ప్రాజెక్టుపై క్యాబినెట్‌లో చర్చ జరిగింది. ఎస్ఐపిబి అమోదించిన రూ.1,82,162 కోట్ల పెట్టుబడులకు క్యాబినెట్ అమోదం తెలపనుంది. ఈ పెట్టుబడులు వలన 2,63,411 మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశముంది. నెల్లూరు జిల్లా రామయ్యపట్నం లో 6 వేల ఎకరాల్లో రూ. 96,862 కోట్ల పెట్టుబడితో బీపీసీఎల్ భారీ రిఫైనరీ ఏర్పాటుకు మంత్రి మండలి అమోదం తెలపనుంది. దీని వలన 2,400 మందికి ఉపాధి కలగనుంది. మొత్తం 9 మిలియన్ మెట్రిక్ టన్నులు సామర్థ్యంతో ఐదు బ్లాకుల్లో రానున్న ఈ ప్రాజెక్టులో టౌన్‌షిప్, లెర్నింగ్ సెంటర్, రిఫైనరీ, పెట్రోకెమికల్స్ యూనిట్స్, క్రూడ్ ఆయిల్ టెర్మినల్, గ్రీన్ హెచ్2, అడ్మినిస్ట్రేషన్ బ్లాకులు నిర్మించ నున్నారు. వచ్చే 20 ఏళ్లలో ఈ ప్రాజెక్టు ద్వారా రాష్ట్రానికి రూ. 88,747 కోట్ల ఆదాయం రానుంది.. 2029లోగా మొత్తం ప్రాజెక్టు పూర్తి కానుంది. విశాఖపట్నంలోని మిలీనియం టవర్స్‌లో 2,08,280 చదరపు అడుగుల విస్తీర్ణంలో టీసీఎస్ రూ. 80 కోట్ల పెట్టుబడులకు అమోదం తెలపనుంది. దీంతో 2 వేల మందికి ఉద్యోగాలు రానున్నాయి. శ్రీ సత్యసాయి జిల్లా, గుడిపల్లిలో ఆజాద్ మొబిలిటీ ఇండియా లిమిటెడ్ సంస్థ ఎలక్ట్రిక్ త్రీ వీలర్ ట్రక్కులు, బస్సులు, బ్యాటరీ ప్యాక్‌ల కోసం ఈ సంస్థ రూ. 1,046 కోట్ల పెట్టుబడిలకు క్యాబినెట్ అమోదం తెలపనుంది. దీని ద్వారా 2,381 మందికి ఉపాధి కలుగనుంది..దీనికి కూడా క్యాబినెట్ ఆమోదం తెలపనుంది.. రాష్ట్రంలో కొత్తగా ఐదు సంస్థలు క్లీన్ ఎనర్జీలో రూ. 83 వేల కోట్ల పెట్టుబడులకు.. వీటితోపాటు సీఎం చంద్రబాబు తన డ్రీమ్ ప్రాజెక్ట్ అని పేర్కొన్న రాష్ట్రంలోని నదుల అనుసంధానం గోదావరి టూ బనకచర్ల ప్రాజెక్టుపై క్యాబినెట్‌లో చర్చకు వచ్చే అవకాశం ఉంది. గడిచిన ఆరు నెలల పాలన రానున్న ఏడాది పాలనలో తీసుకురావాల్సిన మార్పులు చేర్పులపై మంత్రులకు ముఖ్యమంత్రి చంద్రబాబు దిశా నిర్దేశం చేయనున్నారు. ఇప్పటికే మంత్రులందరి నుంచి పర్ఫామెన్స్ రిపోర్టులను తీసుకున్న సీఎం... వాటి పైన, తన వద్ద ఉన్న రిపోర్టుల వివరాలతో కలిపి క్యాబినెట్లో చర్చించే అవకాశం ఉన్నట్లు తెలియవచ్చింది.

తిరస్కరించింది. ఇది చాలా బాధాకరమైన వార్త అని కోల్‌కతా ఇస్కాన్ వీపీ రాధా రామన్ అన్నారు. ప్రపంచం మొత్తం దీన్ని గమనిస్తోందన్నారు. కొత్త సంవత్సరంలో చిన్మయ్ ప్రభుకి స్వేచ్ఛ లభిస్తుందని అందరూ ఆశించారని పేర్కొన్నారు. అయితే 42 రోజుల తర్వాత కూడా ఈరోజు విచారణలో ఆయన బెయిల్ తిరస్కరించబడింది. బంగ్లాదేశ్ ప్రభుత్వం ఆయనకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు.చిన్మోయ్ కృష్ణ దాస్‌పై బంగ్లాదేశ్ జాతీయ జెండాను అగౌరవపరిచినట్లు ఆరోపణలు పెడుతూ దేశద్రోహం కేసు నమోదు చేయబడింది. ఈ కేసులో ఆయన తరపున న్యాయవాది అపూర్బా కుమార్ భట్టాచార్జీ నేతృత్వంలో బంగ్లాదేశ్ న్యాయవాదులు వాదిస్తున్నారు. 2024 నవంబర్ 25న

చిట్టగాంగ్ కోర్టులో దేశద్రోహం కేసులో జైలు శిక్ష అనుభవిస్తున్న చిన్మోయ్ కృష్ణ విచారణకు ఆయన హాజరుకాలేదు. చిన్మయ్ దాస్ అరెస్టుపై, దాస్ బంగ్లాదేశ్ జాతీయ జెండాను అవమానించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటు న్నారని ఆయనపై వచ్చిన ఆరోపణల గురించి ఢాకా పోలీసులు తెలిపారు. చిన్మయ్ దాస్‌పై బీఎన్పీ మాజీ నేత ఫిరోజ్ ఖాన్ కూడా ఈ ఆరోపణలు చేశారు. అక్టోబర్ 25న చిట్టగాంగ్‌లో హిందూ సంఘాల ర్యాలీ జరిగిందని ఖాన్ ఆరోపించారు. అక్కడే చిన్మోయ్ దాస్, మరో 18 మంది వ్యక్తులు బంగ్లాదేశ్ జాతీయ జెండాను అగౌరవపరిచారని అన్నారు. అయితే ఆ సమయంలో బీఎన్పీ నేతగా ఉన్న ఫిరోజ్ ఖాన్ పార్టీ ఆరోపణలు చేసిన కొద్ది రోజులకే బీఎన్‌పీ నుంచి బహిష్కరించబడ్డారు.

# జగిత్యాల నుంచే కవిత పోటీ..?



కరీంనగర్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 2 : ఢిల్లి లిక్కర్ స్కాం లో అరెస్టు అయి బెయిల్‌పై బయటకు వచ్చిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కొన్నాళ్ళ మౌనం తరువాత ఇప్పుడు యాక్టివ్ అయిపోయారు. కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలకి వ్యతిరేకంగా పోరాటం చేస్తూనే శాసనమండలి సమావేశాల్లో పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదేసే ప్రయత్నం చేశారు. నిజామాబాద్ ఎంపీగా ఒక్కసారి గెలిచి, రెండు సార్లు ఓడిపోయిన కవిత తండ్రి ఆశీస్సులతో ప్రస్తుతం శాసనమండలి సభ్యురాలిగా ఉన్నారు. వచ్చే ఎన్నికల్లో ఆమె అసెంబ్లీకి పోటీ చేస్తానంటున్నారంట. బెయిల్ వచ్చాక ఇన్ని రోజులు మౌనమే అన్నింటికి సమాధానం అన్నట్లు వ్యవహరించిన కవిత ఇప్పుడు తనకి పేరు ప్రఖ్యాతులు తీసుకువచ్చిన బతుకమ్మనే మరో సారి నమ్ముకొని మరోసారి తెలంగాణ సెంటిమెంట్ ని రగిల్చే పనిలో పడినట్లు కనిపిస్తున్నారు. ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ తల్లికి సంప్రదాయ రూపమిచ్చి.. సెక్రటేరియట్‌లో అధికారికంగా ప్రతిష్టించింది. అయితే తెలంగాణ తల్లి విగ్రహం చేతిలో బతుకమ్మ లేదని బీఆర్ఎస్ రచ్చ చేస్తుంది. తెలంగాణ జాగృతి సంస్థ వ్యవస్థాపకురాలు కవిత ఏ సెంటిమెంట్‌ని తన అస్త్రంగా రాజకీయాలకి వాడుకున్నారో.. ఇప్పుడు అదే సెంటిమెంట్‌ని మరోసారి రగిలించే ప్రయత్నాలు మొదలుపెట్టారు.ప్రభుత్వం ఆవిష్కరించి తెలంగాణ తల్లి విగ్రహాన్ని.. కాంగ్రెస్ తల్లి అంటూ నిరసనలు తెలుపుతూ? బతుకమ్మ లేని తెలంగాణ తల్లి ని ఒప్పుకోమని జగిత్యాల లో 20 అడుగుల తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుకి భూమిపూజ చేసారు. యితే జగిత్యాలలోనే ఆమె తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించడం వెనుక ప్రత్యేక కారణాలు ఉన్నాయని బీఆర్ఎస్ శ్రేణులు, జాగృతి శ్రేణులు భావిస్తున్నాయి. వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో కవిత జగిత్యాల నుండి పోటీ చేయాలని నిర్ణయించుకున్నట్లు ప్రచారం జరుగుతుంది.ఇంకా ఎన్నికలకు నాలుగేళ్ల సమయం ఉండడంతో ఇప్పటి నుండే జగిత్యాల నియోజకవర్గం లో గ్రౌండ్ వర్క్ చేసుకుని జైత్రయాత్రకి సిద్ధమవ్వాలని భావిస్తున్నారంట. అందుకే తరుచుగా జగిత్యాల బీఆర్ఎస్ లీడర్లతో సమావేశాలు నిర్వహిస్తూ పార్టీ బలోపేతంపై దృష్టి సారించాలని ఫిక్స్ అయ్యారంట. అందుకే మరోసారి తెలంగాణ సెంటిమెంట్ , తెలంగాణ తల్లి సెంటిమెంట్ ని రగిల్చేందుకు బతుకమ్మ తో కూడిన తెలంగాణ తల్లి ఏర్పాటుకు జగిత్యాలలోనే భూమిపూజ చేసారంట. అయితే ఆమె జగిత్యాలలో అంత యాక్టివ్ అయి. పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తుండటం వెనుక మరో కారణం ఉందని బీఆర్ఎస్ శ్రేణులు అంటున్నాయి.గత రెండు అసెంబ్లీ ఎన్నికలలో జగిత్యాలలో అన్ని తానై తన అనుంగు అనుచరుడిగా పేరున్న సంజీవ్‌కుమార్‌ను కవిత గెలిపించుకున్నారు. ఆయన కాంగ్రెస్ లో చేరడాన్ని కవిత జీర్ణించుకోలేక పోతున్నారట. అప్పటి వరకు కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా ఉన్న జగిత్యాలలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జీవన్ రెడ్డిని టార్గెట్ చేసి ఆయనకు కవిత చెక్ పెట్టగలిగారు. జగిత్యాలలో కంటి వైద్యుడిగా మంచి పేరున్న డాక్టర్ సంజయ్ కుమార్‌ను బీఆర్ఎస్ అభ్యర్థిగా నిలబెట్టి అసెంబ్లీ ఎన్నికలలో ప్రచారం చేసి జీవన్‌రెడ్డిని ఓడిస్తానన్న ఛాలెంజ్‌ను నిలబెట్టుకున్నారు.2023 అసెంబ్లీ ఎన్నికల తరువాత ఒక్కసారిగా రాజకీయ సమీకరణాలు వేగంగా మారిపోయాయి. బీఆర్ఎస్ అధికారం కోల్పోవడంతో పాటుగా లిక్కర్ స్కాంలో కవిత అయిదునెలలు పైగా తీహార్ జైలుకు వెళ్లడంతో జగిత్యాల జిల్లా బీఆర్ఎస్ క్యాడర్ పూర్తిగా నైరాశ్యంలో మునిగిపోయింది. ఇటు జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ కూడా నియోజకవర్గం అభివృద్ధి కోసం కాంగ్రెస్‌లో చేరిపోయారు. సంజయ్‌కుమార్ కాంగ్రెస్ పార్టీలో చేరడాన్ని బీఆర్ఎస్ క్యాడర్ ముఖ్యంగా కేటీఆర్, కవితలకు అస్సలు మింగుడు పడటం లేదంట.తనకి అనుంగ అనుచరుడుగా ఉన్న వెలమ సామాజిక వర్గానికి చెందిన సంజయ్‌కుమార్ కాంగ్రెస్ లో చేరడంతో ఆయన గెలుపు కోసం తాను పట్ట కష్టమంతా వృధా అయిందని కవిత ఫీలవుతున్నారంట. అందుకే జగిత్యాల నుండి తానే స్వయంగా బరిలోకి దిగి సంజయ్‌కుమార్‌ని ఓడించి జగిత్యాల గులాబీ పార్టీకి కంచుకోట అని నిరూపించాలని కంకణం కట్టుకున్నారంట. అందులో భాగంగా రానున్న రోజుల్లో జగిత్యాలలోనే మకాం వేసి కార్యక్రమాలు నిర్వహించేలా ప్లాన్ చేసుకుంటున్నారంట. మరి చూడాలి బెయిల్‌పై బయట తిరుగుతున్న కవిత ప్రయత్నాలు ఎంత వరకు ఫలిస్తాయో?

# కాలేజీ హాస్టల్‌లో రహస్య చిత్రీకరణ




**మొదటిపేజీ తరువాయి...**

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి2: మేడ్చల్ సీఎంఆర్ కాలేజీలో బాత్రూంలో దశ్యాలను చిత్రీకరించారని బుధవారం విద్యార్థినులు ధర్నాకు దిగిన వ్యవహారంలో వివాదం చెలరేగింది. దీంతో తెలంగాణ మహిళా కమిషన్ సుమోటోగా స్పందించింది. కాలేజీ ఘటనపై తక్షణమే నివేదిక సమర్పించాలని సైబరాబాద్ కమిషనర్‌కు మహిళా కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. అమ్మాయిల బాత్ రూమ్‌లలో కెమెరాలు పెట్టి 300కు పైగా అశ్లీల వీడియోలు తీసినట్లుగా వచ్చిన మీడియా కథనాలపై విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. మరోవైపు ఈ ఘటనపై విద్యార్థినిలు, విద్యార్థి సంఘాల నేతలు ఆందోళనకు దిగారు. కళాశాలల చైర్మన్ గోపాల్ రెడ్డి విద్యార్థి సంఘాల నేతలతో చర్చలు జరిపారు. కాగా సీఎంఆర్ కాలేజీ ఘటనపై యాజమాన్యం నుంచి ఎలాంటి ఫిర్యాదు అందలేదని మేడ్చల్ ఏసీపీ శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రుల ఫిర్యాదుతో దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.మేడ్చల్ సీఎంఆర్ కాలేజీ లేడీస్ హాస్టల్ బాత్ రూమ్‌లో విద్యార్థినుల నగ్న వీడియోలు చిత్రీకరించారని స్టూడెంట్స్ చేస్తోన్న ఆందోళనపై ఆ కాలేజీ ప్రిన్సిపాల్ నారాయణ స్పందించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ..విద్యార్థినులు బుధవారం మధ్యాహ్నం తమకు కంప్లైంట్ చేశారని ఆయన తెలిపారు. కుకింగ్ డిపార్ట్‌మెంట్‌లోని కొందరు అనుమానితులను ఇప్పటికే పోలీసులు అదుపులోకి తీసుకున్నారని చెప్పారు. వార్డెన్ టర్మినేట్ చేయాలని విద్యార్థులు డిమాండ్ చేశారని.. వారి కోరిక మేరకు హాస్టల్ వార్డెన్ ను విధుల నుండి తొలగించామన్నారు. ఈ విషయంలో అండగా ఉంటామని విద్యార్థునులకు హామీ ఇచ్చామని.. ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. హాస్టల్ సీసీ టీవీ ఫుటేజ్ పోలీసులకు ఇచ్చామని.. పోలీసుల విచారణకు పూర్తిగా సపోర్ట్ చేస్తామన్నారు. ఘటన నుండి హాస్టల్ వార్డెన్ ప్రీతిని మేం తప్పించినట్లు తప్పుడు ప్రచారం జరుగుతోందని.. ఇప్పటికే మేం ఆమెను టర్మినేట్ చేశామని పేర్కొన్నారు. ఈ ఘటనపై ఐదుగురు లేడి సీనియర్ స్టాఫ్‌తో కమిటీ వేసి విచారణ జరిపిస్తున్నామని తెలిపారు. స్టూడెంట్స్ మా పిల్లలతో సమానమని.. వారి భద్రతే మాకు ముఖ్యమన్నారు. నిందితులు ఎవరైనా సరే సీరియస్ యాక్షన్ తీసుకొంటామని స్పష్టం చేశారు. హాస్టల్ బాత్ రూమ్‌లో మొబైల్ ఫోన్లు పెట్టి తమ నగ్న వీడియోలు చిత్రీకరిస్తున్నారంటూ సీఎంఆర్ కాలేజీ విద్యార్థునులు బుధవారం ఆందోళనకు దిగిన విషయం తెలిసిందే. స్టూడెంట్స్‌కు మద్దతుగా విద్యార్థి సంఘాలు రంగంలోకి దిగి.. కాలేజీ ఎదుట ఆందోళన చేస్తున్నాయి. ఈ ఘటనపై దర్యాప్తు మొదలుపెట్టిన పోలీసులు.. హాస్టల్ కుకింగ్ డిపార్ట్‌మెంట్‌లో కొందరిని అదుపులోకి తీసుకున్నారు. వారి మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని పరిశీలిస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

మీనమేషాలు లెక్కిస్తున్నాయి. మద్దతు ధరల విధానం సక్రమంగా అమలు కావడం లేదు. దగాపడుతున్న అన్నదాతను ఆదుకునే ప్రయత్నాలు కేవలం కంటితుడుపు చర్యగానే ఉన్నాయి. సకాలంలో ఎరువుల అందవు. విత్తనాల కొరత యధావిధిగా ఉండనే ఉంటుంది. ఎరువులు, నకిలీ విత్తనాలు, మార్కెట్లో మోసాలను తట్టుకుని మనకు అన్నం పెడుతున్న రైతన్న విషయంలో ఏ ప్రభుత్వం అయినా న్యాయం చేయడం లేదు. నిలదీస్తే వారిని నిలువరిస్తున్నారు. దేశంలో గత మూడు దశాబ్దాల్లో నాలుగు లక్షల మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని ఇటీవల సుప్రీంకోర్టు తనకందిన అధికారిక నివేదిక నుంచి పేర్కొంది. నివేదికలకెక్కని చావులను కూడా పరిగణన లోకి తీసుకుంటే ఈ ఆత్మహత్యల లెక్క ఏడు లక్షలకు పైబడే ఉంటుందని పరిశీలకుల అంచనా. వ్యవసాం ఒక ప్రధాన జీవన రంగంగా సాగుతున్న దేశంలో రైతుల పరిస్థితి ఇంత దుర్భరంగా ఉండడం చాలా బాధాకరం. కేంద్ర ప్రభుత్వం రైతుల కష్టాలను తీర్చకపోగా ఎరువుల ధరలను పెంచి, సహకార వ్యవస్థలను, మార్కెట్టు యార్డులను నిర్వీర్యపర్చి మరిన్ని ఇక్కట్లకు గురి చేస్తోంది. కేంద్రంలోని బిజెపి తాను అమలు చేస్తామని అనేకసార్లు వల్లించిన కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలి తదితర 11 డిమాండ్లతో ఢిల్లీ సరిహద్దుల్లో రైతుల ఆందోళన కొనసాగుతోంది. రైతు నాయకుడు జగ్జిత్‌సింగ్ దల్లేవాల్ నవంబరు 26వ తేదీన నిరాహార దీక్ష చేపట్టి నెలరోజులు గడిచిపోయినా కేంద్రప్రభుత్వ పెద్దల్లో కనీస చలనం లేకపోవటం శోచనీయం. ఎండనక వాననక ఆరుగాలం చెమటోడ్చి కష్టించే అన్నదాతలకు ప్రకృతి వైపరీత్యాలతో ఎదురయ్యే సమస్యలు అన్నీ ఇన్నీ కావు. వాటికి అదనంగా దళారుల మోసాలు, మార్కెట్ ధర పతనాలు, రవాణా భారాలూ చేరి, కష్టాలూ కన్నీళ్లే దిగుబడులుగా వ్యవసాయాన్ని వ్యయభరితంగా మార్చేశాయి. ఈ దుర్భర స్థితి నుంచి రైతును రక్షించాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆ కష్టాలను మరింత పెంచుతు న్నాయి తప్ప, భరోసాగా నిలవటం లేదు. మోసకారి విధానాలతో అన్నదాతల ఉసురు పోసుకోవటం పాలకులకు పరిపాటిగా మారింది. రైతు దేశానికి వెన్నెముక అంటూ ఉపన్యాసాలు ఊదరగొట్టే ప్రభుత్వాలు ఆ వెన్నెముకను కర్కశంగా విరిచేసే చేతలకు తెగిస్తున్నాయి. చేసిన శ్రమకు, ఉత్పత్తికి కనీసంలో కనీసంగా ఖరీదు కట్టటం అనేది ఒక సాధారణ న్యాయం. కానీ, ఈ సాధారణ న్యాయం దశాబ్దాల తరబడి రైతులకు అందటం లేదు. పండించిన పంటలకు కనీస మద్దతు ధర ఇవ్వాలన్న అంశానికి చట్టబద్ధత కల్పించటం ఇంకా ఎండమావిగానే ఉంది. వ్యవసాయరంగం సంక్షోభం నుంచి బయటపడటానికి గతంలో స్వామినాథన్ కమిషన్ కొన్ని సిఫార్సులు చేసింది. పంటలకు మద్దతు ధరను ఇవ్వాలని, సింగిల్ యూనిట్ ప్రాతిపదికన పంటలకు బీమా సౌకర్యం కల్పించాలని, రైతులందరికీ బ్యాంకు రుణాలు ఇవ్వాలని, మార్కెట్ సదుపాయాలు పెంచాలని సూచనలు చేసింది. దశాబ్దం క్రితం వరకూ అధికారంలోకి రాక ముందు బిజెపి బలంగా వినిపించిన ఎన్నికల వాగ్దానాల్లో ఇవన్నీ ఉన్నాయి. గద్దెనెక్కాక ఆ హామీలను ఆవలకు విసిరేసి, రైతులకు పంగనామాలు పెట్టే పనికి సమాయత్తమైంది! ఉన్న రాయితీలను తీసేసి, మూడు నల్ల చట్టాలను తీసుకొచ్చి, కార్పొరేట్లకు లాభాలు చేకూర్చే దుస్సాహసానికి ఒడిగట్టింది. వాటిని వెనక్కి తీసుకోవాలని లక్షలాదిమంది రైతులు నెలల తరబడి, ఢిల్లీ సరిహద్దుల్లో చారిత్రాత్మక పోరాటం చేశారు. తప్పని పరిస్థితుల్లో మోడీ క్షమాపణలు చెప్పి, ఆ చట్టాలను రద్దు చేస్తున్నట్టు ప్రకటించినప్పటికీ, ఆ తరువాత ఈ మూడేళ్లలో రైతులను ఉద్ధరించే చర్య ఒక్కటంటే ఒక్కటీ చేపట్టలేదు. ఏడాదికి మూడు విడతలుగా విదిల్చే రూ.6 వేల సహాయాన్నే గొప్ప ఉపకారంగా మోడీ పరివారం చెప్పుకుంటోంది. అలాంటి అరకొర విదిలింపులతో దేశ వ్యవసాయ రంగానికి ఒరిగేది ఏమీ ఉండదు. రైతు సమస్యలపై అధ్యయనం చేసిన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఇటీవల విడుదల నివేదిక కూడా దీనినే స్పష్టం చేస్తోంది. కనీస మద్దతు ధరకు గ్యారంటీ, రుణమాఫీ, పిఎం కిసాన్ నిధుల రెట్టింపు, బ్జడెట్లో వ్యవసాయరంగ వాటా పెంపు వంటి ప్రతిపాదనలు చేసింది. మోడీ ప్రభుత్వం తాను చెప్పుకుంటున్నట్టు రైతులకు ఇప్పటికే చాలా మేళ్లు చేసివుంటే– కొత్తగా ఈ ప్రతిపాదనలు ఎందుకు? రైతాంగం పట్ల కత్తి కట్టినట్టు వ్యవహరించే ధోరణికి బిజెపి ప్రభుత్వం ఇకనైనా స్వస్తి పలకాలి. రైతుల న్యాయమైన డిమాండ్లను తక్షణం నెరవేర్చాలి.భూములను కార్పొరేట్లకు కట్టబెట్టే ఉదారవాద ఆర్థిక విధానాలను విడనాడాలి. రైతు నిశ్చింతగా ఉండటానికి, వ్యవసాయ రంగం నిలబడటానికి ఎంఎస్ స్వామినాథన్ సిఫార్సులను అమలు చేయాలి. వీటి విషయంలో ఖచ్చితమైన నిబంధనలు రావాలి. అప్పనంగా రైతుల న ఉంచి భూములను లాక్కోవడం, వారికి అరకొరగా విదిల్చడం చేస్తున్నారు. మద్దతు ధరలు, ఎరువుల విధానం, మార్కెట్ల బలోపేతం వంటివన్నీ సక్రమంగా జరగాలి. భూములను అప్పనంగా గుంజుకునే విధానం పోవాలి. లాఠీఛార్జీలు చేయడం, వారిని రోడ్డెక్కించే బరితెగింపు పనులు ఇకముందు సాగకుండా చూడాలి. పారిశ్రామిక వేత్తలకు భూములు కావాలంటే బహిరంగ వేలంలో కొనుగోలు చేసుకునేలా కఠిన చట్టాలు తీసుకుని రావాలి. ఇలా చేస్తే తప్ప అన్నదాత మనుగడ సాగదు.

సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, జనవరి 2 : సూర్యాపేట జిల్లాలో ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా ఆందోళనలు ఉధృతమవుతున్నాయి. మోతె మండలం రావిపహాడ్‌లో ఎన్ఎంకే బయో ఫ్యూయల్స్ ప్రైవేట్ లిమిటెడ్ చేపడుతున్న ఇథనాల్ ఫ్యాక్టరీపై స్థానికులు కొద్దిరోజులుగా ఆందోళన నిర్వహిస్తున్నారు. అయినప్పటికీ యజమానులు ఫ్యాక్టరీ నిర్మాణం కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో ప్రజా సంఘాలు ఆందోళనలు తీవ్రతరం చేశాయి. బుధవారం రావిపహాడ్‌లోని ఇథనాల్ ఫ్యాక్టరీ ఎదుట వామపక్ష, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఇథనాల్ పరిశ్రమను మూసివేయాలంటూ నినాదాలు చేశారు. ఆందోళనల నేపథ్యంలో ఇథనాల్ పరిశ్రమ ఎదుట భారీగా పోలీసులను మోహరించారు. ఈ క్రమంలో పోలీసులు, నిరసనకారుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ప్రజల అభీష్టానికి వ్యతిరేకంగా ఫ్యాక్టరీని నెలకొల్పితే అడ్డుకుంటామని ఆందోళన కారులు హెచ్చరించారు. ప్రభుత్వం భేషజాలకు పోకుండా ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటును నిలిపివేయాలని డిమాండ్ చేశారు

## పూర్తి స్థాయిలో జడ్జిల నియామకాలు చేపట్టండి




హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 2: తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి వెంటనే జోక్యం చేసుకుని పూర్తి స్థాయిలో జడ్జిల నియామకానికి చర్యలు చేపట్టాలని బీఆర్ఎస్ మాజీ ఎంపీ వినోద్ కుమార్ డిమాండ్ చేశారు. జడ్జిలు పూర్తి స్థాయిలో ఉంటేనే తెలంగాణకు న్యాయం జరుగుతుందన్నారు. తెలంగాణ భవన్‌లో వినోద్ కుమార్ మీడియాతో మాట్లాడారు. సరిగ్గా ఆరు సంవత్సరాల క్రితం లోక్‌సభలో ప్రశ్నోత్తరాల సమయంలో హైకోర్టు ఏర్పాటు చేసినందుకు ధన్యవాదాలు తెలిపాను. 2019 డిసెంబర్ 31 నాడు తెలంగాణకు ప్రత్యేక హైకోర్టు వచ్చింది. కేసీఆర్ హయాంలోనే మేము పార్లమెంట్‌లో ఒత్తిడి చేసిన ఫలితంగా హైకోర్టు జడ్జిల సంఖ్యను 42కు పెంచారు. తెలంగాణ హైకోర్టుకు 42 మంది జడ్జిలు ఉండాలని నిర్ణయం తీసుకున్నా.. ఎప్పుడూ 23 మందికి మించి భర్తీ చేయడం లేదు. తెలంగాణ జడ్జిల్లో ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన వారు ఎవ్వరూ లేరు. పూర్తి స్థాయిలో జడ్జిలను నియమిస్తే దళిత, గిరిజన వర్గాలకు కూడా న్యాయం జరుగుతుంది అని వినోద్ కుమార్ పేర్కొన్నారు. హైకోర్టులో పెండింగ్ కేసుల సంఖ్య నానాటికి పెరిగి పోతోంది.. జడ్జిలు పూర్తి స్థాయిలో ఉంటే తప్ప కేసులు తొందరగా పరిష్కారం కావు. సామాజిక న్యాయం న్యాయ వ్యవస్థలో కూడా పాటించాల్సిందే. వేరే రాష్ట్రాల నుంచి తెలంగాణ హైకోర్టులో నలుగురు జడ్జిలు ఉన్నారు. జడ్జిలు పూర్తి స్థాయిలో ఉంటేనే తెలంగాణకు కూడా న్యాయం జరుగుతుందన్నారు వినోద్ కుమార్. శామీర్ పేటకు మెట్రో రైల్ ప్రాజెక్టు వస్తే ట్రాఫిక్ సమస్య పరిష్కారం కాదు. ఉత్తర తెలంగాణ జిల్లాల ప్రజల కష్టాలు పోవాలంటే నాగపూర్ తరహాలో జేబీఎస్ నుంచి శామీర్ పేట వరకు డబుల్ డెక్ ఫ్లై ఓవర్‌ను ఏర్పాటు చేయాలని వినోద్ కుమార్ డిమాండ్ చేశారు.

## మనస్తాపంతో యువకుడి ఆత్మహత్య

రాజన్న సిరిసిల్ల, యదార్థవాది ప్రతినిధి, జనవరి 2 : అమ్మాయికి న్యూ ఇయర్ విషెస్ చెప్పాడమే ఆ విద్యార్థి పాలిట శాపమైంది. ఎంతో ఉత్సాహంగా తన క్లాస్‌మేట్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడంతో ఆగ్రహించిన బాలిక కుటుంబ సభ్యులు సదరు విద్యార్థిపై దాడి చేశారు. దీంతో మనస్థాపం చెందిన విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ విషాదకర సంఘటన రాజన్న సిరిసిల్ల జిల్లాలో గంభీరావు పేట మండలం భీముని మల్లారెడ్డి గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. శివకిశోర్ అనే10వ తరగతి విద్యార్థి న్యూ ఇయర్(బుధవారం) సందర్భంగా తన క్లాస్‌మేట్ అమ్మాయికి విషెస్ చెప్పాడు. కాగా, మా అమ్మాయికి విషెస్ చెప్తావా అని బాలిక కుటుంబ సభ్యులు, బంధువులు శివకిశోర్‌పై దాడి చేశారు. మనస్థాపానికి గురైన శివ కిశోర్ బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఆత్మహత్య విషయం తెలుసుకొని అమ్మాయి కుటుంబ సభ్యులు, బంధువులు పరారయ్యారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

ప్రభుత్వాన్ని అడుక్కోవాలా అని నిలదీశారు. ఎటువంటి నిబంధనలను విధించకుండా బేషతరుగా రైతులందరికీ రైతు భరోసా నిధులను ఇవ్వాలని డిమాండ్ చేశారు. గురువారం నాడు తన నివాసంలో జరిగిన బోధన్ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ రైతు భరోసా పథకానికి కూడా దరఖాస్తులను స్వీకరించాలని ప్రభుత్వం నిర్ణయించడం దారుణమని అన్నారు. ఇప్పటికే ప్రజా పాలన దరఖాస్తుల పేరిట ప్రభుత్వం దరఖాస్తులను స్వీకరించిన విషయాన్ని గుర్తు చేసిన ఎమ్మెల్సీ కవిత ఇంకెన్ని దరఖాస్తులు తీసుకుంటారని ప్రశ్నించారు. రైతులను వ్యవసాయం చేసుకోనిస్తారా లేదా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిప్పుకుంటూ తిప్పలు పెడుతారా అని ప్రభుత్వాన్ని నిలదీశారు. కేసీఆర్ రైతాంగాన్ని కడుపులో పెట్టుకొని కాపాడుకున్నారని, కానీ ఈ కాంగ్రెస్ నాయకులు రైతాంగాన్ని కుదేలు చేస్తున్నారని అన్నారు. రైతు భరోసాకు షరతులు, నిబంధనలు పెట్టి పెట్టుబడి సాయాన్ని ఎగవేసే ప్రయత్నం చేస్తున్నారని ఎండగట్టారు. రైతు సంక్షేమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా గాలికొదిలేసిందని అన్నారు. కాగా, కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేక ఏర్పడిందని, స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడం ఖాయమని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. ఏడాది పాలనలోనే కాంగ్రెస్ పార్టీ తీవ్ర వ్యతిరేకత

మూటగట్టుకుందని తెలిపారు. ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాలకు అన్యాయం చేస్తున్నదని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయలేక కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి చేతులెత్తేశారని, దాంతో ప్రజలు ఆ పార్టీ నాయకులపై గుర్రుగా ఉన్నారని తెలిపారు. మహిళలకు నెలకు రూ 2500 ఇస్తామని, 18 ఏళ్లు నిండిన ఆడబిడ్డలకు స్కూటీలు ఇస్తామని, కళ్యాణ లక్ష్మీ కింద తులం బంగారం ఇస్తామని కాంగ్రెస్ పార్టీ నమ్మించి మోసం చేసిందని ధ్వజమెత్తారు. రుణమాఫీ పేరిట రైతులను మోసం చేసిన సీఎం రేవంత్ రెడ్డి ఇప్పుడు రైతు భరోసాకు షరతులు విధించే ప్రయత్నిస్తూ దగా చేస్తున్నారని చెప్పారు. హామీల అమలుపై ప్రతీ ఒక్కరు గళమెత్తాల్సిన అవసరం ఉందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లో ఎండగట్టాలని కార్యకర్తలకు మార్గనిర్దేశం చేశారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు లేవనెత్తి ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని అన్నారు. ముఖ్యంగా గతంలో కేసీఆర్ అమలు చేసిన పథకాలు, కార్యక్రమాల వల్ల కలిగిన ప్రయోజనాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని వివరించారు. త్వరలో స్థానిక సంస్థలు ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు కలసికట్టుగా నడవాలని సూచించారు. కేసీఆర్, తాము అండగా ఉంటామని, స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని అన్నారు. ఈ సమావేశంలో బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ సతీమణి అయేషా ఫాతిమా, నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ గుప్తా, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి

### –జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



సిరిసిల్ల, యదార్థవాది ప్రతినిధి, జనవరి 2 : జిల్లాలో 18 సంవత్సరాలు నిండి డ్రైవింగ్ వచ్చిన ప్రతి ఒక్కరికి లైసెన్స్ ఉండాలనే ఉద్దేశ్యంతో జిల్లాలోని యువతి యువకులకు జిల్లా పోలీస్ శాఖ,రోడ్ రవాణా శాఖ ఆధ్వర్యంలో రెండవ దశ లైసెన్స్ మెళ నిర్వహించగా 700 వరకు దరఖాస్తులు రావడం జరిగిందని, వారందరికీ దశల వారిగా ఆన్లైన్ పరీక్ష నిర్వహించి ఉత్తీర్ణత సాధించిన వారికి లర్నింగ్ లైసెన్స్ లు జారీ చేసి నెల రోజుల వ్యవధిలో డ్రైవింగ్ టెస్ట్ నిర్వహించి డ్రైవింగ్ లైసెన్స్ జారీ చేయడం జరుగుతుందన్నారు. ఈరోజు ఆర్టీవో కార్యాలయంలో వివిధ పోలీస్ స్టేషన్ల నుండి వచ్చిన 30 మందికి లైసెన్స్ టెస్ట్ లు నిర్వహించి లర్నింగ్ లైసెన్స్ లు అందజేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఈరోజుల్లో ద్విచక్ర వాహనం లేని ఇల్లు లేదని,వాహనం ఉన్నా చాలా మంది డ్రైవింగ్ లైసెన్స్ లేకుండానే వాహనాలతో రోడ్లపైకి వస్తున్నారు. లైసెన్స్ లేకుండా వాహనం నడిపేవారికి రోడ్డు భద్రతపై అవగాహన సరిగా లేకపోవడంతో ప్రమాదాల బారిన పడుతున్నారు. అదేవిధంగా లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపి ప్రమాదాల భారిన పడినప్పుడు వారికి వచ్చే వారికి వచ్చే ప్రమాద భీమా వర్తించదు అన్నారు. జిల్లాలో డ్రైవింగ్ వచ్చిన వారికి లైసెన్స్ ఉండాలనే ఉద్దేశ్యంతో యువతి యువకులకు జిల్లా పోలీస్ శాఖ, జిల్లా రోడ్ రవాణా శాఖ ఆధ్వర్యంలో లైసెన్స్ మెళ నిర్వహించగా 700 దరఖాస్తులు రావడం జరిగిందని వారికి డ్రైవింగ్ లైసెన్స్ ఆన్లైన్ టెస్ట్ కి సబధించిన పరీక్ష పై అవగాహన కల్పించి, వారితో నిర్ణిత రుసుముతో ఆన్లైన్ లో స్లాట్ బుక్ చేపించి ఈరోజు ఆర్టీవో కార్యాలయంలో వివిధ పోలీస్ స్టేషన్ల నుండి వచ్చిన 30 మందికి డ్రైవింగ్ లైసెన్స్ కి ఆన్లైన్ లర్నింగ్ టెస్ట్ సంబంధించిన పరీక్ష నిర్వహించి ఉత్తీర్ణత పొందిన వారికి లర్నింగ్ లైసెన్స్ కు అందజేయడం జరిగిందని,మిగతా వారికి విడుతాల వారిగా పిలవడం జరుగుతుందని, అనంతరం వీరికి డ్రైవింగ్ టెస్ట్ నిర్వహించి ఉత్తీర్ణత అయిన వారికి డ్రైవింగ్ లైసెన్స్ లు అందజేయడం జరుగుతున్నరు. మద్యం సేవించి డ్రంక్ అండ్ డ్రైవ్ లో మూడు సార్లు, లేదా అంతకన్నా ఎక్కవ సార్లు పట్టుబడితే వారి లైసెన్స్ రద్దు కోసం సంబంధిత రవాణా శాఖ అధికారులకు సిపార్సు చేయడం జరుగుతుందన్నారు. ఎస్పీ వెంట డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సి.ఐ లు కృష్ణ, శ్రీనివాస్,డిటిఓ లక్ష్మణ్, వంశిధర్, రజిని దేవి, సిబ్బంది పాల్గొన్నారు.

## కోటిమంది కార్యకర్తల ప్రమాద బీమా ఒప్పందం

### యునైటెడ్ ఇండియాతో పార్టీ తరపున లోకేష్ ఎంఓయు

### జనవరి 1నుంచే ఇన్సూరెన్స్ కవర్ అయ్యేలా అగ్రిమెంట్






అమరావతి, యదార్థ వాది ప్రతినిధి, జనవరి 2 : మరికొద్దిరోజుల్లో సభ్యత్వ నమోదు చారిత్రాత్మక మైలురాయిని చేరుకోబోతున్న నేపథ్యంలో కోటిమంది కార్యకర్తలకు ప్రమాద బీమా కల్పించేలా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఇన్సూరెన్స్ కంపెనీతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు. ఉండవల్లి నివాసంలో జరిగిన కార్యక్రమంలో ఈమేరకు మంత్రి లోకేష్, యునైటెడ్ ఇండియా ఇన్స్యూరెన్స్, ప్రాగ్మాటిక్ ఇన్స్యూరెన్స్ బ్రోకింగ్ ప్రతినిధులు ఎంఓయుపై సంతకాలు చేశారు. కోటిమంది కార్యకర్తల కోసం ఒకేమారు ఇన్స్యూరెన్స్ సౌకర్యం కల్పించడం రాజకీయ పార్టీల చరిత్రలో ఇదే ప్రథమం. ఒప్పందం ప్రకారం జనవరి 1, 2025 నుంచి డిసెంబర్ 31,2025వరకు కోటిమంది కార్యకర్తల భీమా కోసం తొలివిడతలో రూ.42కోట్ల రూపాయలు పార్టీ చెల్లించింది. వచ్చే ఏడాది కూడా దాదాపు ఇదే మొత్తంలో ప్రీమియం సొమ్మును పార్టీనే చెల్లిస్తుంది. ఈ ఒప్పందం ప్రకారం కార్యకర్తలకు రూ.5లక్షల ప్రమాద భీమా లభిస్తుంది. కార్యకర్తల సంక్షేమనిధి సారధిగా యువనేత నారా లోకేష్ బాధ్యతలు చేపట్టాక కేడర్ సంక్షేమమే లక్ష్యంగా విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నారు. కార్యకర్తల సంక్షేమానికి ఇప్పటి వరకూ రూ.138కోట్లు ఖర్చుచేశారు. గత అరాచక ప్రభుత్వంలో కేసుల్లో ఇరుక్కున్న కేడర్ కోసం న్యాయవిభాగాన్ని ఏర్పాటుచేశారు. వివిధ ప్రమాదాల్లో దెబ్బతిన్న కార్యకర్తలను ఆదుకునేందుకు కేంద్ర కార్యాలయంలో ప్రత్యేక సెల్ ను ఏర్పాటుచేశారు. మృతిచెందిన కార్యకర్తల పిల్లల కోసం హైదరాబాద్ తోపాటు కృష్ణాజిల్లా చల్లిపల్లిలో ఎన్టీఆర్ ట్రస్ట్ తరపున రెసిడెన్షియల్ స్కూళ్లు ఏర్పాటుచేసి ఉచితంగా విద్యనందిస్తున్నారు. కుటుంబసభ్యుల మాదిరి పార్టీ కేడర్ ను కంటికి రెప్పలా కాపాడుకునేందుకు లోకేష్ చేస్తున్న కృషిపై కార్యకర్తల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

శాఖ కమిషనర్ ఎస్. హరీష్ తో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఐజేయు మాజీ అధ్యక్షులు దేవులపల్లి అమర్, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం(టీయూడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రాంనారాయణ, ఐజేయు జాతీయ కార్యదర్శి వై. నరేందర్ రెడ్డి, జాతీయ కార్యవర్గ సభ్యులు కె. సత్యనారాయణ, టీయూడబ్ల్యూజే ఉప ప్రధాన కార్యదర్శి కల్కూరి రాములు, అనీల్, హెచ్.యూ.జే అధ్యక్ష, కార్యదర్శులు శిగా శంకర్ గౌడ్, హమీద్ షౌకత్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ రెడ్డికి, సమాచార శాఖ కమిషనర్ హరీష్ కు యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె. విరాహత్ అలీ, కె. రాంనారాయణ లు పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

చెకుకుండమని తెలిపారు. రైతులకు ఇప్పటికే 30 వేల కోట్ల వ్యవసాయం రైతు సంక్షేమం కోసం కేటాయించనని, ఈరోజు కేబినెట్ సబ్ కమిటీ లో రైతు భరోసా పై నిర్ణయం తీసుకుంటామని అందరూ ఆదాయం వచ్చే పంటలు వేయాలని సూచించిన తుమ్మల నాగేశ్వరరావు సుశించారని, త్వరలోనే హుస్నాబాద్, కోహెడ, సైదాపూర్ మార్కెట్ కమిటీ ల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రానున్నారని తెలిపారు. ప్రజా పాలన ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు గ్రామగ్రామాన ప్రజల్లోకి తీసుకెళ్లాలని, గత బిఆరెస్ ప్రభుత్వం ఏం చేసిందని ప్రశ్నించాలని కార్యకర్తలు పిలుపునిచ్చారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం తెలంగాణకు ఏం చేసిందని, రాష్ట్రం నుండి ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్న రాష్ట్రానికి తెచ్చింది ఏమి లేదని, ఇచ్చిన మాట ప్రకారం రైతులకు 2 లక్షల రూపాయల ఆయన అన్నారు. ఇప్పటికే 200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 కి గ్యాస్ అమలు చేస్తున్న గ్రామాల్లో 90 శాతం ప్రజలకు లబ్ధి జరుగుతుందని, ఇందిరమ్మ ఇళ్ల సర్వే జరుగుతుంది.. ఇళ్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇళ్లు కేటాయిస్తం..ఇళ్ల కేటాయింపులో చాలా పారదర్శకంగా ఉంటుందని ఇందులో ఎవరి జోక్యం ఉ ఒడదని అన్నారు. సింహారాయ జాతర లోపు రోడ్లు మరమత్తులు చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చామని ఇచ్చాం.. హుస్నాబాద్ నియోజకవర్గం అంటే గౌరవం పెరిగిందని, కోహెడ మండలం నుండి 20,172 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం సేకరించామని, సన్న వడ్లకు 500 బోనస్ కూడ ఇచ్చాం.. కోహెడలో కృషి విజ్ఞాన కేంద్రం మంజూరు అయింది అని తెలిపారు.

# రోడ్డు ప్రమాదాలపై అవగాహన పెంచుకోవాలి



సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, జనవరి 2 : రోడ్లపై జరిగే వాహనాల ప్రమాదాలపై ప్రతి ఒక్కరు జాగ్రత్త వహించాలని, వాహనాలు నడిపే డ్రైవర్లు అవగాహన పెంచుకోవాలని జిల్లా రవాణా శాఖ అధికారి జి సురేష్ రెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద క్యాబ్, ప్రైవేట్ డ్రైవర్లకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనం నడిపే వ్యక్తిహా, పక్కన ఉన్న వ్యక్తి తప్పనిసరిగ సీటు బెల్టు పెట్టుకోవాలని అన్నారు. రోడ్లపై ప్రభుత్వం వారు ఏర్పాటుచేసిన వేగ పరిమితులను, నిబంధనలను డ్రైవర్లు తప్పక ఆచరించాలని ఆయన తెలిపారు. వాహనాలను పార్కు చేసేటప్పుడు నిర్దేశిత పార్కింగ్ ప్రదేశంలో ప్రజలు పార్కింగ్ చేయాలని కోరారు. వాహనాల లైట్లను లైట్ ను ఎక్కువ కాంతివంతంగా లేకుండా చూసుకోవాలని చెప్పారు. వాహనాలు యూటర్న్ తీసుకునేటప్పుడు ప్రమాదాలను నివారించడానికి ఎల్లప్పుడూ సిగ్నల్ ఇస్తూ, ముందు వెనక చూసుకొని నెమ్మదిగా వెళ్లాలని తెలిపారు. క్రమం తప్పకుండా కారు మెయింటెనెన్స్ సరిగ్గా చూసుకోవాలని అన్నారు.%ఎ%ఈ కార్యక్రమంలో వాహన తనిఖీ అధికారులు ఎస్ జయప్రకాష్, ఏ ఆదిత్య, కే శ్రీనివాసులు, డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆంగ్ల నూతన సంవత్సరంలో..

## -జిల్లాను రాష్టం లోనే ప్రథమ స్థానంలో నిలుపుదం
## -జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి






నల్గొండ ప్రతినిధి, యదార్ధవాది ప్రతినిధి, జనవరి 2 : ఆంగ్ల నూతన సంవత్సరం 2025 లో నల్గొండ జిల్లాకు మంచి పేరు, ప్రఖ్యాతలు తీసుకొచ్చేలా అధికారులు, సిబ్బంది పని చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. 2025 నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఆమె జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన సంవత్సరం సందర్భంగా గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అధికారులు, సిబ్బంది జిల్లా కలెక్టర్ ను కలిసి పుష్పగుచ్చాలను, పూల మొక్కలు, బెడ్ షీట్లు, నోట్ పుస్తకాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నల్గొండ జిల్లాలో సమర్థవంతులైన, బాధ్యత కలిగిన అధికారులు, సిబ్బంది ఉన్నారని, అందువల్లనే గత సంవత్సరం ధాన్యం సేకరణ, ఇందిరమ్మ ఇండ్లు,సామాజిక, ఆర్థిక, రాజకీయ, సమగ్ర కుటుంబ సర్వే వంటి అంశాలలో నల్గొండ జిల్లా మొదటి స్థానంలో నిలిచిందని, ఇందుకు కృషి చేసిన మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, జిల్లా అధికారులను ఆమె అభినందించారు. ఇదే వరవడిని నూతన సంవత్సరం 2025లో సైతం కొనసాగించి నల్గొండ జిల్లా చరిత్రలో మిగిలిపోయే విధంగా పనులు చేయాలని అన్నారు. నల్గొండ జిల్లాలో అన్ని వనరులు ఉన్నాయని ,నూతన సాంకేతికతను అందిపుచ్చుకొని జిల్లాను మరింత అభివృద్ధి చేసేందుకు అధికారులు కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రాధాన్యత క్రమంలో ఏర్పాటు చేసుకొని ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని ఆమె సూచించారు. ప్రతి అధికారి, సిబ్బంది వారి వారి పనులలో ప్రతిరోజు పురోగతి ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, అదే సమయంలో వ్యక్తిగత ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం అన్ని అంశాల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని, ఇందుకు జిల్లా యంత్రాంగం తరఫున ఉ ద్యోగులకు ఎప్పటికప్పుడు అవసరమైన సూచనలు, సలహాలతో పాటు, సహకారాన్ని అందజేస్తామని తెలిపారు .అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా అధికార యంత్రాంగమంతా పూర్తి బాధ్యతతో పనిచేస్తున్నదని, ఇందులో భాగంగానే గత సంవత్సరం దాన్యం సేకరణ, సమగ్ర కుటుంబ సర్వే ,ఇందిరమ్మ ఇండ్లు వంటి కార్యక్రమాల్లో జిల్లాను ముందు వరుసన నిలపడం జరిగిందని, 2024 లో పని చేసినట్లుగానే 2025 సంవత్సరం లో అధికారులు, సిబ్బంది అందరూ ఇంకా కష్టపడి పనిచేసి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా ప్రజలకు 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా రెవెన్యూ అధికారి అమరేందర్, ఆర్డీవోలు అశోక్ రెడ్డి, రమణారెడ్డి, శ్రీదేవి, జిల్లా గజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు, సర్వే ల్యాండ్ రికార్డ్స్ సహాయ సంచాలకులు శ్రీనివాస్ తదితరులు మాట్లాడారు. అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం సంక్షేమ వసతి గృహాలు విద్యార్థులను దృష్టిలో ఉ ంచుకుని బెడ్ షీట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో, జిల్లా అధికారుల సంఘం పూర్వ అధ్యక్షులు ఎండి ముసిబుద్దీన్ జిల్లా కార్యదర్శి బాలరాజు రెడ్డి అసోసియేట్ అధ్యక్షులు అమరేందర్ గౌడ్ ట్రెజరర్ సందీప్ రెడ్డి ఉపాధ్యక్షులు, జాయింట్ సెక్రటరీలు, జిల్లా అధికారులు, కార్యవర్గ సభ్యులు కలెక్టర్ కార్యాలయం ఏవో మోతిలాల్, రాష్ట్ర రైసుమిల్లర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్ , మిర్యాలగూడ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్, వెంకటరమణ చౌదరి తదితరులు హాజరయ్యారు.






# కామ్రేడ్ బర్ధన్ జీవితం భావితరాలకు ఆదర్శం




## రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రశేఖర్

సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, జనవరి 2 : కామ్రేడ్ ఏబి బర్ధన్ జీవితం భావితరాలకు ఆదర్శమని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో కామ్రేడ్ ధర్మ బిక్షం భవనంలో కామ్రేడ్ బర్ధన్ 9వ వర్ధంతి సందర్భంగా ఆయన ఫోటోకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బర్ధన్ సెప్టెంబరు 25 ,1924 బెంగాల్లోని బరి సాల్ గ్రామంలో జన్మించారు. ఆయన 15వ యేట నుండి కమ్యూనిస్టు భావాలు కలిగి ఉండి కార్మిక నేతగా ఏఐటియుసి అధ్యక్షునిగా పలు ఉద్యమాలు చేశారని ఆ సమయంలోనే 20 సార్లు అరెస్ట్ అయ్యారని నాలుగేళ్లు పైగా జైలు జీవితం గడిపిన గొప్ప నేత అన్నారు. మహారాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా గెలుపొందాడని దేశ రాజకీయాలకు ప్రవేశించి సిపిఐ జాతీయ ఉప ప్రధాన కార్యదర్శిగా ఎదిగారన్నారు. 1996 నుండి 2012 వరకు సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా పనిచేసి ఆ ఏడాది కాంగ్రెసేతర, బిజెపి యేతర మూడో కూటమితో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటులో బర్ధన్ కీలకపాత్ర పోషించారని తెలిపారు. పదహారేళ్ల పాటు వరుసగా నాలుగు పర్యాయాలు పార్టీ ప్రధాన కార్యదర్శిగా కొనసాగిన బర్ధన్ ఆ తర్వాత 2012లో పదవి నుండి వైదొలిగారు ఆ తర్వాత కూడా పార్టీ సభ్యులకు మార్గదర్శనం కొనసాగించారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు అనంతుల మల్లేశ్వరి, ఎల్లవుల రాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు బూర వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ జిల్లా నాయకులు చామల అశోక్ కుమార్, పెంద్ర కృష్ణ, రెడీమల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్ విద్యార్థుల కోసం బెడ్ షీట్స్ అందించిన రైస్ మిల్లర్స్ అసోసియేషన్

మిర్యాలగూడ, యదార్థవాది ప్రతినిధి, జనవరి 2 : నూతన సంవత్సరం 2025 వేడుకల సందర్భంగా గురువారం నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ను రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉ పాధ్యక్షులు కర్నాటి రమేష్, మిర్యాలగూడ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్, కార్యదర్శి వెంకటరమణ చౌదరిలు మొక్కను అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా హాస్టల్ విద్యార్థులు చలికాలం ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా తమ వంతు చేయూత అందించేందుకు గాను మిల్లర్స్ అసోసియేషన్ నుంచి 100 బెడ్ షీట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి వెంకటేశ్వర్లు ఉన్నారు. అనంతరం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ మాలెంపాటి, తహసిల్దార్ హరిబాబులకు బొకేలను అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా గోవింద మాల మండల పూజ



సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, జనవరి 2 : జిల్లా కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో గురువారం గోవింద మాల భక్త బృందం ఆధ్వర్యంలో మండల పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాల ఆచార్యులు, అర్చక బృందం స్వామివారికి 108 కలశములతో తిరుమంజన స్నపనం పాలు, పెరుగు, తేనె, నెయ్యి, పండ్లరసాలు శు ద్ధోదకం, గంధోదకం, పుష్పోదకం ఫలోదకములతో ధూప దీపాలతో ఘనంగా మండల పూజ నిర్వహించారు. స్వామివారిని ప్రత్యేక అభిషేక మండపంలో అలంకరించి అభిషేకించి పది రకాల పూలతో పండ్లతో అర్చనలు చేసి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. తదనంతరం భక్తులందరికీ అన్న ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు హరిచరణ్ ఆచార్యులు, శ్రీహరి ఆచార్యులు, సంకర్షణ ఆచార్యులు, ఫణికుమార్ ఆచార్యులు గోవింద మాల భక్తులు శ్రీనివాస్, నాగరాజు, చంద్రశేఖర్, రమేష్, బూర నాగరాజు, బూడిద శేఖర్, వెంకటాచారి, ఫణి కుమార్, ఆండాలు గోష్టి వికాస తరంగిణి మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ హాస్పిటల్ పై జిల్లా కలెక్టర్ రివ్యూ మీటింగ్





జగిత్యాల, యదార్థవాది ప్రతినిధి, జనవరి 2 : జగిత్యాల జిల్లా కలెక్టరేట్లో లోని మినీ కాన్ఫిడెన్స్ హాల్లో సివిల్ హాస్పిటల్ సూపరిండెంటెండ్ అధికారులతో, ప్రిన్సిపాల్ తో గురువారం రివ్యూ మీటింగ్ నిర్వహించారు. సివిల్ హాస్పిటల్ లో శానిటేషన్, కలర్స్ సోమవారం నుండి ఈ నెల లాస్ట్ వరకు పనులు కంప్లీట్ చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఎమర్జెన్సీ వార్డులలో ఆక్సిజన్ పైప్ లైన్స్ అందే విధంగా ఏర్పాటు చేయాలని, నర్సింగ్ సిబ్బందికి, పారామెడికల్ సిబ్బందికి బయోమెట్రిక్ తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని సూపరిండెంటెండ్ ప్రిన్సిపాల్ ను ఆదేశించారు. అటెండెన్స్ సమయపాలన పాటించాలని బయోమెట్రిక్ ఇంజనీర్ ను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీ గౌతమ్ రెడ్డి ప్రిన్సిపాల్ డాక్టర్ సయ్యద్ సైఫ్ ఖాద్రి ఇన్చార్జి సూపరిండెంటెండ్ డాక్టర్ సుమన్ ఆర్ ఎం ఓ లు ఎం డి యాకూబ్ పాషా, డాక్టర్ టి విజయ్ రెడ్డి, డాక్టర్ నవీన, డి సి హెచ్ ఎస్ డాక్టర్ రామకృష్ణారెడి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు



మణిపూర్‌లో చోటుచేసుకున్న అమానవీయ హింసాకాండపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి బీరెన్‌సింగ్ చెప్పిన క్షమాపణల్లో నిజాయితీ ప్రశ్నార్థకంగా మారింది. 2024వ సంవత్సరపు చివరి రోజున ఆయన ఈ ప్రకటన చేసిన తరువాత కూడా కాంగ్‌పోక్పి జిల్లాలో సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్సెస్ కుకి మహిళలపై విరుచుకుపడ్డారని, ఈ దాడిలో పెద్ద సంఖ్యలో మహిళలు గాయపడ్డారని వార్తలు వచ్చాయి. ఈ సంఘటనపై బీరేన్‌సింగ్ నామమాత్రంగా కూడా స్పందించకపోవడంతో ఆయన చిత్తశుద్ధి ఏపాటిదో తేలిపోయింది. పైగా తన క్షమాపణలపై సందేహాలు వ్యక్తం చేసిన వారిపై ఆయన విరుచుకుపడ్డారు. గతంలో ఎప్పుడో జరిగిన సంఘటనలను ఏకరవు పెట్టారు. అప్పటి పాలకులను ఇప్పటి ఘోరాలకు కారకులుగా చిత్రీకరించే ప్రయత్నం చేయడం ఆయన బరితెగింపునకు నిదర్శనం. గడిచిన ఏడాది కాలమంతా హింసాకాండ చోటుచేసుకుందని ఆయన చెప్పారు. కాని, నిజానికి 2023 మే మూడవ తేదీ నుండి మణిపూర్‌లో హింసాకాండ రగిలింది. అంటే ఒకటిన్నర సంవత్సరంపైగానే! ప్రభుత్వ లెక్కల ప్రకారమే, అప్పటి నుండి 865 కాల్పుల సంఘటనలు చోటుచేసుకున్నాయి. 250 మందికి పైగా మరణించారు. 5,600 ఆయుధాలను, 35 వేల మందుగుండు సామాగ్రిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇంత ఘోరం జరుగుతున్నా ఏమాత్రం పెదవి విప్పని ఆయన, ఇప్పుడు విచారం వ్యక్తంచేశారు! 'గత సంఘటనలు' మరచిపోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

తన పాలనలో జరిగిన అత్యంత దారుణమైన జాతి హననాన్ని అదుపు చేయడంలో వైఫల్యానికి క్షమాపణలు చెప్పడానికి, పశ్చాత్తాపం వ్యక్తం చేయడానికి ఒక రాష్ట్ర ముఖ్యమంత్రికి ఒకటిన్నర సంవత్సరాల కంటే ఎక్కువ సమయం ఎందుకు పట్టింది? ఈ ఏడాదిన్నర కాలంలో మన దేశంతో పాటు, ప్రపంచంలోని వివిధ దేశాల్లో విస్తృతంగా పర్యటించిన ప్రధాన మంత్రి నరేంద్రమోడీ మణిపూర్‌కు మాత్రం ఎందుకు వెళ్లలేదు? అక్కడి బాధితులను ఓదార్చడానికి ఆయన ఎందుకు సిద్ధపడలేదు. ఈ నిష్క్రియత్వంపై నుండైనా క్షమాపణలు కోరుతారా? అత్యున్నత స్థాయి నుండి ఆ మాత్రపు కనీస స్పందన లేకుంటే ఎలా? ప్రజల్లో విశ్వాసం ఎందుకు కలుగుతుంది?

క్షమాపణలు చెప్పిన తరువాత బీరేన్‌సింగ్ ఏం చేయనున్నారు? ప్రజల్లో నమ్మకం కలగాలంటే దారుణాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. వీరిలో అత్యధికులు బిజెపికి చెందినవారేనని అన్ని నివేదికలు చెబుతున్నాయి. ముఖ్యమంత్రి సన్నిహితులమీద కూడా ఆరోపణలు వచ్చాయి. వీరందరిపైనా ఆయన చర్యలు తీసుకోగలరా? హింసాకాండను నివారించాల్సిన అధికార యంత్రాంగం కూడా పెద్దఎత్తున మానవహక్కుల ఉల్లంఘనలకు పాల్పడిన సంఘటనలు వెలుగులోకి వచ్చాయి. వాటికి బాధ్యులైన అధికారులను బీరేన్‌సింగ్ ప్రభుత్వం శిక్షించగలదా? ఇంఫాల్ ఆర్చి బిషప్ డొమినిక్ లూమెన్ చెప్పిన సమాచారం ప్రకారం హింసాకాండ మొదలైన మే 3వ తేదీన మొదటి 36 గంటల్లోనే 249 చర్చిలు దగ్ధంచేశారు. ఈ దాడుల వెనుక మతపరమైన లక్ష్యాలు కూడా ఉన్నాయని, అధికార పార్టీ మద్దతుదారులే ఈ దాడులు చేశారని ఆయన ఆరోపించారు. దాడులకు భయపడి వేలాదిమంది ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని నివాసగృహాలు వదిలి పారిపోయారని సంఘటనలు జరిగిన తేదీలతో సహా రాయిటర్స్ ఒక నివేదికను వెలువరించింది. ఈ నేపథ్యంలో శాంతిని నెలకొల్పడమే లక్ష్యంగా కనీసం అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించే చొరవనైనా ముఖ్యమంత్రి చూపగలరా? రెండు వైరి శిబిరాలుగా మారిపోయిన మెయితీ-కుకీ తెగలకు చెందిన వారిని కనీసం కలిసి కూర్చోబెట్టి మాట్లాడగలరా? శాంతి కమిటీ వేసి ఆ దిశలో ప్రజలను సమీకరించగలరా? ఈ చర్యలు తీసుకునే సంకల్పం అసలు బీరేన్‌సింగ్ ప్రభుత్వానికి ఉందా? ఇవేవీ లేకుండా ఊరికే క్షమాపణ చెబితే ఏ ప్రయోజనమూ ఉండదు.

నా ప్రార్థనలు ఫలిస్తాయని ఆశిస్తున్నా' అని అన్నారు. కాగా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో సత్తా చాటిన తర్వాత అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ, ప్రత్యర్థి శరద్ పవార్ వర్గాన్ని ఏకతాటిపైకి తెచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో శరద్ పవార్‌తో తన కుమారుడు మళ్లీ కలవాలని అజిత్ పవార్ తల్లి ఆశా-తాయ్ పవార్ బహిరంగంగా ప్రస్తావించడం ప్రాధాన్యత సంతరించుకున్నది. ఎన్సీపీలో కీలక నేత ప్రఫుల్ పటేల్ కూడా దీనిపై స్పందించారు. 'శరద్ పవార్ మాకు దేవుడు లాంటివారు. పవార్ కుటుంబం ఏకమైతే నేను చాలా సంతోషిస్తా' అని మీడియాతో అన్నారు.

## పిల్లల చదువు ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ

**తాండూర్ యదార్థవాది ప్రతినిధి, జనవరి 02 :** అంగన్వాడీ కేంద్రానికి వచ్చి చదువుకునే విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపడంతో పాటు వారి ఆరోగ్యం పై కూడా అన్ని జాగ్రత్తలను పాటించడం జరుగుతుందని అంగన్వాడి ఉపాధ్యాయురాలు కుష్ణ పల్లి మీనా తెలిపారు కేంద్రంలో ప్రతి వారానికి ఒకసారి వైద్య పరీక్షలను నిర్వహించడంతోపాటు వారి బరువు ఎత్తు లను కూడా పర్యవేక్షించడం జరుగుతుందన్నారు .పిల్లలకు అర్థమయ్యే రీతిలో ఆటపాటలతో విద్యను అభ్యసించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా వారికి కావలసిన పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించడం జరుగుతుందన్నారు. గర్భిణీలపై కూడా ప్రత్యేక శ్రద్ధ చూపించి వారికి ప్రతి రోజు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని కేంద్రంలో పెట్టడం జరుగుతుందన్నారు.

# ఓరుగల్లు కమలానికి కష్టాలు...



**వరంగల్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 02 :** ఓరుగల్లు జిల్లా నేతల తీరు తలనొప్పిగా మారిందట. అంతర్గత వర్గపోరుతో క్యాడర్‌ను చేజార్చుకుంటున్న నేతలు ఇప్పుడు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ అధిష్టానానికి లేఖలు సంధిస్తున్నారట. దీంతో ఏం చేయాలో అర్థం కాక తల పట్టుకుంటున్నారట కాషాయ పెద్దలు. దేశవ్యాప్తంగా బలాన్ని పెంచుకునేందుకు బిజెపి ప్రయత్నాలు ముమ్మరం చేస్తోంది. ప్రధానంగా దక్షిణాది రాష్ట్రాల్లో పార్టీ బలోపేతం కోసం పావులు కదుపుతోంది పార్టీ తప్పిదాలు, అంతర్గత కుమ్ములాటల కారణంగా బలహీనపడుతున్నామని తెలుసుకున్న అదిష్టానం.. మొదటగా పార్టీలో నూతన కమిటీల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. బూత్ స్థాయి కమిటీల నిర్మాణం పూర్తికాగా.. మండల, జిల్లా స్థాయి కమిటీలను జనవరి మొదటి వారంలో ప్రకటించనుంది. క్షేత్రస్థాయిలో కీలకంగా వ్యవహరించే కమిటీల ఏర్పాటుకు సంబంధించి వర్గ పోరు తరాస్థాయికి చేరుతోంది. నేతల మధ్య వర్గపోరు కారణంగా తమ తమ అనుచరులకే కమిటీలలో అవకాశం కల్పించుకునేందుకు ప్రయత్నాలు చేస్తుండడంతో పార్టీ కోసం కష్టపడ్డ శ్రేణుల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తం అవుతోంది.ప్రస్తుత హనుమకొండ జిల్లా అధ్యక్షురాలుగా ఉన్న రావు పద్మకు వ్యతిరేకంగా హనుమకొండ జిల్లా నేతలంతా ఒక్కటయ్యారు. వరుసగా మూడుసార్లు అధ్యక్షురాలుగా పనిచేసిన రావు పద్మపై బిజెపిలోని మాజీ ఎమ్మెల్యేలు, ఇతర నేతలంతా గుర్రుగా ఉన్నారు. రావు పద్మ సీనియర్లకు తగిన ప్రాధాన్యత ఇవ్వట్లేదని ఆరోపణలు ఉన్నాయి. అందుకే రావు పద్మను కాదని మిగతా నేతలంతా ఒక్కటై పార్టీ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. జిల్లా అధ్యక్షురాలి పదవిలో ఉండి నేతలందరినీ కలుపుకోవాల్సిన ఆమె, వర్గాలను పెంచి పోషించారని బహిరంగంగానే బిజెపి శ్రేణులు ఆరోపిస్తున్నాయి. కేంద్రంలో ఉన్న బిజెపి హనుమకొండకు చేసిన అభివృద్ధి పనులను సైతం ప్రజల్లోకి తీసుకెళ్లడంలో తీవ్రంగా విఫలమయ్యారని బీజేపీ నేతలు విమర్శిస్తున్నారు. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, స్మార్ట్ సిటీ నిధులు బిజెపి ప్రకటిస్తే, ఈ విషయాలను కనీసం ప్రజల్లోకి తీసుకెళ్లలేదని మండిపడుతున్నారు.అన్ని జిల్లాలలో బీజేపీ పార్టీ కార్యాలయాలు ఉండగా, హనుమకొండ జిల్లాలో మాత్రం రావు పద్మ సొంత భవనంలో పార్టీ కార్యాలయాన్ని నడుపుతున్నారు. దీంతో రావు పద్మ వ్యతిరేకిస్తున్న కీలక నేతలంతా పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. మరికొంతమంది వేర్వేరుగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అన్ని జిల్లా కేంద్రాలలో బీజేపీ పార్టీ కార్యాలయాలు నిర్మాణం జరిగింది కానీ.. హనుమకొండ జిల్లాలో మాత్రం ఆ నిధులను జిల్లా అధ్యక్షురాలు వాడుకున్నారని ఆరోపిస్తున్నారు కాషాయ నేతలు. మూడు సార్లు జిల్లా అధ్యక్ష పదవిలో కొనసాగినప్పటికీ, పార్టీ కార్యాలయాన్ని ఎందుకు నిర్మించలేకపోయారని మండిపడుతున్నారు.గత అసెంబ్లీ ఎన్నికల్లో సైతం మరో అభ్యర్థికి టికెట్ ఇచ్చి ఉంటే గెలిచే అవకాశాలు ఉండేవని, రావు పద్మకు టికెట్ కేటాయించడంతో బిజెపి శ్రేణులే వ్యతిరేకించారని గుసగుసలు వినిపిస్తున్నాయి. రావు పద్మ కారణంగా పార్టీ తీవ్రంగా డ్యామేజ్ అవుతోందని, ఆమెను అధ్యక్ష పదవి నుండి తొలగించాలని అధిష్టానానికి పెద్ద సంఖ్యలో ఫిర్యాదులు సైతం వెళ్లాయి. అయినా అధిష్టానం ఎటువంటి చర్యలు తీసుకోలేదు.బీజేపీ జిల్లా అధ్యక్ష పదవి కోసం నాంపెల్లి శ్రీనివాస్, సంతోష్ రెడ్డి, రావుల కిషన్, గుజ్జుల వసంత, మరికొంత మంది నేతలు ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే తన వర్గానికి చెందిన వ్యక్తికే జిల్లా అధ్యక్ష పదవి ఇవ్వాలని రావు పద్మ అధిష్టానం పై ఒత్తిడి తెస్తున్నారంట. ఆ క్రమంలో రావు పద్మ అనుచరులకు పదవి దక్కకుండా ఇతర నేతలు ప్రయత్నాలు మొదలుపెట్టారట. వచ్చే ఎన్నికల్లో హనుమకొండలో బిజెపి జెండా ఎగురుతుందని, అందుకే అధ్యక్ష పదవి ఎంపికలో ఆచితూచి వ్యవహరించాలని అధిష్టానానికి కొంతమంది నేతలు లేఖలు రాసారట. ఇన్నేళ్లు పార్టీ కోసం కష్టపడ్డ వారిని రావు పద్మ పట్టించుకోలేదని, ఆమె కారణంగానే పార్టీ బలహీనపడుతోందని సీనియర్లు విమర్శిస్తున్నారు. ఒకవేళ ఈ సారి కూడా పార్టీ పదవి ఆమె అనుచరులకే ఇస్తే.. పార్టీని వీడాల్సి వస్తుందని పద్మ వ్యతిరేకులు హెచ్చరిస్తున్నారు.

# మూసీ పనులు మళ్లీ ప్రారంభం



**హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 02 :** మూసీ ప్రాజెక్టు ఊసే ఈ మధ్య కాలంలో వినిపించడం లేదు. మూసీ నది ప్రక్షాళన చేపట్టాలని భావించిన తెలంగాణ ప్రభుత్వం అందుకు అనుగుణంగా అడుగులు వేసింది. కొన్ని రోజులు జీహెచ్‌ఎంసీ అధికారులు హడావిడి చేశారు మూసీ నదీ పరివాహక ప్రాంతంలో ఉన్న ఇళ్లకు నోటీసులు అందించారు. కొన్ని ప్రాంతాల్లో ఇళ్లేను ఖాళీ చేయించారు. వారికి డబుల్ బెడ్ రూం ఇళ్లను కేటాయించి అక్కడకు తరలించగలిగింది. ఇక ప్రాజెక్టు ఊపందుకుంటుందన్న సమయంలో కొద్ది రోజుల నుంచి ఆ ప్రాజెక్టు గురించి ఇటు అధికారులు కానీ, ఇటు ప్రభుత్వం కానీ పట్టించుకోలేదు. న్యాయపరమైన చిక్కులు ఎదురుకావడంతో పాటు పూర్తి స్థాయిలో ఒకేసారి మూసీ నదీ పరివాహక ప్రాంతంలో నివాసాలను తొలగించాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు కనిపిస్తుంది. సంక్రాంతి తర్వాత పనులు ప్రారంభమవుతాయని తెలుస్తోంది. మూసీ నదీ పరివాహక ప్రాంతంలో ఆక్రమించుకుని ఇళ్లు నిర్మించుకున్న వారికి ఇప్పటికే డబుల్ బెడ్ రూం ఇళ్లను ప్రభుత్వం కేటాయిస్తూ వస్తుంది. దీంతో కొత్త ప్రతిపాదనలను కూడా ప్రభుత్వం సిద్ధం చేస్తున్నట్లు తెలిసింది. పేదలయితే డబుల్ బెడ్ రూం ఇళ్లను కేటాయించడం ఇప్పటికే నిర్ణయం అయిపోయింది. దీనిపై ఎవరికీ ఎలాంటి అభ్యంతరం లేదు. అలాగే కొన్ని ప్రాంతాల్లో సొంత భవనాలను నిర్మించుకుని ఏళ్ల తరబడి నివాసముంటున్నారు. వారికి అన్ని అనుమతులున్నాయి. అలాంటి వారిని అక్కడి నుంచి వారి అనుమతితోనే భవనాలను కూల్చి వేయాలన్న ఆలోచనతో రేవంత్ సర్కార్ ఉన్నట్లు అధికారిక సమాచారం. కొత్త ఏడాదిలో మూసీ నది పునరుజ్జీవం పనులు ప్రారంభం చేసేందుకు సిద్ధమయ్యారు ఇందుకోసం తొలి నాళ్లలో ప్రస్తుతముంటున్న భవనానికి సమీపంలోనే ప్రభుత్వ స్థలం ఉంటే రెండు వందల గజాల స్థలం ఇవ్వాలని నిర్ణయించారు. కానీ మరో ప్రతిపాదన కూడా తెరమీదకు వచ్చింది. మూసీ నిర్వాసితులకు అండగా ఉండేందుకు రేవంత్ ప్రభుత్వం సిద్ధమయింది. అందులో భాగంగా భూసేకరణ చట్టంప్రకారం పరిహారంతో పాటు బాధితుల కోసం 15వేల ఇళ్లను కేటాయించనుంది. దీంతో పాటు బాధితులు ఇల్లు కట్టుకునేందుకు అవుటర్ రింగ్ రోడ్డు చుట్టూ 150 గజాల స్థలం ఇవ్వాలనే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ప్రతిపాదనతో వస్తే నిర్వాసితులు అంగీకారం తెలిపే అవకాశముందని ప్రభుత్వం అంచనా వేస్తుంది. మొత్తం మీద మరికొన్ని రోజుల్లోనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం మూసీ ప్రాజెక్టును మళ్లీ యాక్టివ్ చేసి నదీ పరివాహక ప్రాంతంలో ఉన్న నివాస భవనాలను కూల్చివేసే ప్రక్రియను ప్రారంభిస్తారని తెలిసింది.

# తాగడం లో మనోళ్లు తోపులు



**హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 02 :** మందు తాగడంలో మనోళ్లే తోపులు డిసెంబర్ 31 జనవరి 1లో రికార్డు సృష్టించారు ఎందుకంటే ఈసారి తెలుగు రాష్ట్రాల్లో మందుబాబులు తాగిన తాగుడుకు ఓ రకంగా చెప్పాలంటే మందు సీసాలతో పాటు మందు గ్లాసులు కూడా డ్యాన్స్ చేశాయి,ఎందుకంటే ఈ సారి తెలుగు రాష్ట్రాల్లో మందు బాబులు తాగిన తాగుడు చూస్తే రికార్డులు బద్దలు కొట్టడం ఖాయమనక తప్పదు. సిట్టింగ్ వేశారంటే సీసాలకు సీసాలు లేపే య్యాల్సిందే. దీంతో రాష్ట్ర ఖజానాకు భారీ ఆదాయం చేకూరింది.పండగ ఏదైనా సరే.. తాగడం మాత్రం ఉండాల్సిందే. ఈ సారి తెలుగు రాష్ట్రాల్లో మందు ఏరులై పారింది. క్రిస్మస్ ముందు రోజు నుంచి సంబురాలు షురూ అయ్యాయి. నేటికి ఆ సంబురాల్లో నుంచి జనాలు ఇంకా తేరుకోలేదు. ఎందు కంటే ఎక్సైజ్ శాఖ చరిత్ర లోనే రికార్డు స్థాయిలో మద్యం విక్రయించినట్లు చెబుతోంది. కేవలం ఒక్క రోజులోనే 400కోట్ల మద్య తాగారంటే అర్థం చేసుకోవచ్చు. ఏరేంజ్ లో తాగార నేది. అయితే ఇతర బ్రాండ్స్ తో పోలిస్తే. ఈసారి బీర్లు పొంగిన తీరు చూసి అంతా షాక్ అవ్వాల్సిందే. ఇక ఉమ్మడి

**డిసెంబర్ 30వ తేదీన ఒక్కరోజులోనే మద్యంపై వచ్చిన ఆదాయం అక్షరాలా 402.62 కోట్లు**

కరీంనగర్ జిల్లాలో న్యూ ఇయర్ సెలబ్రేషన్ ఘనంగా జరుపుకున్నారు.మద్యం, మాంసం విక్రయాలు జోరుగా సాగాయి. డిసెంబర్ 31వ తేదీ ఉదయం నుంచి రాత్రివరకుమద్యం, మాంసందుకాణాలతోపాటు బేకరీలు,చికెన్, మటన్ షాపులు, హోటళు గ్రామాల్లో బెల్టు షాపులు కూడా కిట కిట లాడాయి. డిసెంబర్ 31న 16.08కోట్ల మద్యం అమ్మకాలు జరిగాయంటే మామూలు మాట కాదు.సాధారణంగా ఎక్సైజ్ శాఖకు డిసెంబర్ నెల ఆదాయం వచ్చే నెలగా భావిస్తుంటారు. దీనికోసం ప్రభుత్వంతో చర్చించి అన్ని బ్రాండ్ల మందును అందు బాటులోకి తీసుకువస్తుంటారు. వైన్ షాపు యజమానులు కూడా భారీగా మద్యం స్టాక్స్ కు దింపుతుం టారు. ఈ సారి కూడా అది ఎక్కువగానే జరిగిందని చెప్పవచ్చు. డిసెంబర్ 28 నుంచి 5 రోజుల్లో 1800 కోట్లు రాబట్టాలని ఎక్సైజ్ శాఖ ఉన్నట్లు తెలుస్తోంది. డిసెంబర్ 30వ తేదీన ఒక్క రోజులోనే మద్యంపై వచ్చిన ఆదాయం అక్షరాలా 402.62 కోట్లు అని తెలుస్తోంది.అయితే ఇందులో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 3,82,265 లిక్కర్ కేసులు 3,96,114 బీర్ కేసులు అమ్ముడైనట్టు సమాచారం. ఇందంతా ఒక్క రోజులోనే జరిగింది. అది కూడా డిసెం బర్ 30వ తేదీన. అయితే ఈ లెక్కకు ఎక్కువగా ఉంటుందని అధికారుల నుంచి సమాచారం.ఇక అటు ఏపీలోనూ ఇదే తీరు కనిపిస్తుంది. క్రిస్మస్ నుంచి ప్రధాన జిల్లాల్లో మందు విక్రయాలు జోరుసాగాయి. మరోవైపు ప్రభుత్వం కూడా మందు ధరలు తగ్గించి విక్రయిం చడంతో మందుబాబులకు మరింత కిక్కెక్కింది. ఏపీ, తెలంగాణలోని పూర్తి మద్యం విక్రయాల సమాచారం వస్తే మనం షాక్ అవ్వాల్సిందే.

# గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయ నిర్మాణానికి ప్రణాళికలు

**నిర్మాణం 3.4 లక్షల చెట్లు తొలగించాలని నిర్ణయం**
**353కుటుంబాలను తరలించాల్సిక తప్పదు**

**తిరువనంతపురం, యదార్థవాది ప్రతినిధి, జనవరి 02 :** శబరిమల సమీపంలో గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాన్ని నిర్మించేందుకు ప్రణాళికలు వేశారు. అయితే ఆ విమానాశ్రయం కోసం సుమారు 3.4 లక్షల చెట్లను తొలగించాల్సి ఉంటుందని కొట్టాయం జిల్లాశాఖ ఓ నివేదికను తయారు చేసింది. దీని కోసం సోషల్ ఇంపాక్ట్ అసెస్‌మెంట్ నివేదికను రూపొందించారు. ఒకవేళ ఎయిర్‌పోర్టు నిర్మిస్తే సుమారు 353 కుటుంబాలను తరలించాల్సి వస్తుందని రిపోర్టులో పేర్కొన్నారు. ఎయిర్‌పోర్టు నిర్మాణం కోసం 3.3 లక్షల రబ్బరు, 2492 టేకు, 2247 వైల్డ్ జాక్, 1131 జాక్‌ఫ్రూట్, 828 మహోగని, 184 మామిడి చెట్లను తొలగించాల్సి ఉంటుంది. చెట్లతో పాటు ఆ ప్రాంతంలో ఉన్న ఏడు మతపరమైన ప్రదేశాలను మార్చాల్సి వస్తోందని రిపోర్టులో తెలిపారు. శబరిమల గ్రీన్‌ఫీల్డ్ ప్రాజెక్టు ద్వారా 347 కుటుంబాలు నేరుగా నష్టపోనున్నారు. దీంట్లో 238 కుటుంబాలు చెరువెల్లి ఎస్టేట్‌లో పనిచేస్తున్నారు. ఇక్కడే చెరువెల్లి జాతి ఆవు కూడా కనిపిస్తుంది. ఒకవేళ ఎస్టేట్‌ను మార్చేస్తే, అప్పుడు ఆవుల పరిస్థితి దయనీయంగా ఉంటుందని రిపోర్టులో వెల్లడించారు. శబరిమల విమానాశ్రయం కోసం 1039.876 హెక్టార్ల భూమి అవసరం ఉంటుంది. ఆ భూమిని మణిమాల, ఎరుమేలి సౌత్ గ్రామాల నుంచి సేకరించనున్నారు. శబరిమల యాత్రికులు, ఎన్‌ఆర్‌ఐలు, పర్యాటకులు, ఇతర ప్రయాణికుల ఉద్దేశంతో కేఎస్‌ఐడీసీ ప్రాజెక్టును చేపట్టనున్నట్లు తెలిపారు. శబరిమల ఎయిర్‌పోర్టుతో ట్రావెన్‌కోర్ యాత్రా స్థలాలకు వెళ్లే మార్గాలకు దారి సులువు అవుతుంది. వావరు మసీదు, మారమన్ కన్వెన్షన్, ఎటుమన్నూర్ మహాదేవ ఆలయం లాంటి ప్రదేశాలకు యాక్సిస్ పెరుగుతుంది. స్థానికంగా ఆర్థిక వ్యవస్థ బలపడనున్నది. టూరిస్టుల సంఖ్య పెరగనున్నది. కుమరొక్కం బ్యాక్‌వాటర్స్, మున్నార్ హిల్ స్టేషన్స్, గావి ఫారెస్ట్, టెక్కడీ వైల్డ్‌లైఫ్ సాంక్చురీ, పెరియార్ టైగర్ రిజర్వ్, ఇడుక్కి డ్యామ్‌కు లింకు రోడ్డు ఈజీ అవుతుంది.



( పెండ్యాల రామ్ కుమార్, మంథని ) రవి శాస్త్రి ఆరు సిక్సుల రికార్డ్ కు 40 ఏళ్ళు నిండాయి. 18 సంవత్సరాల వయసులోనే అంతర్జాతీయ క్రికెట్లోకి అడుగుపెట్టిన రవిశాస్త్రి... కుడి చేతితో బ్యాటింగ్ ఎడమచేతితో స్పిన్ బౌలింగ్ చేయగలడు. 1985 సంవత్సరంలో జనవరి 3వ తేదీన ఆరు బాళ్లలో ఆరు ఆరు సిక్సర్లు కొట్టిన మొట్ట మొదటి భారతీయుడిగా రికార్డు సాధించాడు రవి శాస్త్రి. ప్రపంచంలో ఈ ఘనత సాధించిన రెండో ఆటగాడిగా రవిశాస్త్రి రికార్డు సృష్టించాడు. 1985లో ఆస్ట్రేలియాలో జరిగిన ప్రపంచ చాంపియన్ క్రికెట్లో తన క్రీడా జీవితంలోనే అత్యంత ప్రతిభను కనబర్చి చాంపియన్ ఆఫ్ చాంపియన్స్‌గా ఎన్నికైనాడు. అదే సీజన్‌లో ఒకే ఓవర్లో వరుసగా 6 సిక్సర్లు కొట్టి ఈ ఘనతను సాధించిన తొలి భారతీయుడిగా రికార్డు సృష్టించాడు. ఫస్ట్ క్లాస్ క్రికెట్లో ప్రపంచంలోనే ఈ ఘనతను సాధించిన వారిలో వెస్ట్ఇండీస్ కు చెందిన గారీ సోబర్స్ తర్వాత ఇతను రెండో వాడు మాత్రమే. టెస్ట్ క్రికెట్లో ఇతను 11 సెంచరీలు సాధించాడు, రవిశాస్త్రి క్రికెట్ కు వీడ్కోలు పలికిన తర్వాత క్రికెట్ కామెంటేటర్ గా మారిపోయాడు. ఎన్నో మ్యాచ్ లకు తన స్టైల్లో క్రికెట్ కామెంట్రీ ఇచ్చి ప్రేక్షకులను అలరించారు రవి శాస్త్రి. కొన్ని రోజుల పాటు టీమిండియా కోచ్ గా కొనసాగి టీమిండియా విజయాలను ముందుండి నడిపారు.

ప్రాంతాల నుంచి ఇక్కడికి వచ్చేవారు ఇప్పటికే రైలు, బస్సు, ఫ్లైట్ టికెట్లు బుక్ చేసేసుకున్నారు. ఇక పందెం రాయుళ్లు హడావిడి కూడా పండుగ ముందు నుంచే మొదలైంది మరో రెండువారాలు దాటితే?.కోడిపుంజులను కొనేందుకు ఎగబడతారు పందెం రాయుళ్లు. కండబట్టి పందేనికి సిద్ధంగా ఉన్న ఒక్కో కోడి పుంజు ధర 50 వేల నుంచి 2 లక్షల రూపాయల వరకు పలుకుతోంది.నాటు కోడి పుంజు మాంసం కిలోవెయ్యి నుంచి పదిహేను వందల రూపాలయవరకు ఉంటుంది. అదే పందెం కోడి పోషణ కోసమే 25వేల రూపాయలు వరకు ఖర్చుచేస్తారు. గోదావరి జిల్లాలో పందెం కోళ్ల పెంపకం ఒక కుటీర పరిశ్రమలా సాగుతుంది. పామాయిల్ తోటల్లో షెడ్లు నిర్మించి పందెం కోళ్లను పెంచుతారు. ఒక్కో తోటలో నాలుగు వందల పుంజుల వరకు ఉంటాయి. పందేల్లో గెలిచిన పుంజులను ప్రత్యేకంగా చూస్తారు. వాటిని కోడి పెట్టలతో కలిసేలా చేస్తారు. కోడి గుడ్లు పెట్టడంనుంచి వాటిని పొదిగి పిల్లలయ్యేలా చేస్తారు. పిల్ల దశ నుంచే ఒక్కో పుంజుపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ ఆరు నెలలు మొదలు ఏడాది వరకు వాటిని గుంపులోనే ఉంచుతారు. వాటిలో పోరాడే నైజం వచ్చే వరకు స్వేచ్ఛ గా వదిలేస్తారు. తర్వాత వాటిని గాబుల్లోకి మారుస్తారు. ఇలా వీటిని మరో 5 నెలల పాటు ఉంచి బలవర్ధకమైన ఆహారం, పోషణ అందించి వాటితో వ్యాయామం చేయించి కండను పెంచుతారు.తిండి కలిగితే కండ కలదు.. కండ ఉన్నదే పందేనికి సిద్ధం?. ఈ పందెం కోళ్ల కండలను పెంచడానిక వాటికి పెట్టే మేతను చూస్తే నోళ్లు వెళ్లబెట్టాల్సిందే.. బాదంపప్పు, పిస్తా, అంజీర్, తేనె, మటన్ కైమా, విటమిన్ టాబ్లెట్స్, ఇంజెక్షన్లు ఇలా ఈ మెనూ చాంతాడంత ఉంటుంది. కోడి పుంజులు అనారోగ్యం బారిన పడకుండా ఎప్పటికప్పు డు పరీక్షించి నాణ్యమైన మెడిసిన్స్ అందిస్తారు. పందేల్లో పాల్గొనే కోడి పుంజుల ఈకల రంగును బట్టి



దాని జాతిని నిర్ణయిస్తారు. కాకి, సేతు, పర్ల, కొక్కిరాయి. డేగ, నెమలి, కౌజు, పూల, నల్లబోర ఇలా కోడిపుంజుల్లో చాలా రకాలున్నాయికోడిపుంజుల పెంపకంలో మొదటి ప్రక్రియ నీటిలో ఈత కొట్టించడం ఒకటైతే.. తర్వాత సాక చాలా కీలకమైంది? సాక అంటే కొన్ని ఆయుర్వేద వనమూలకలతో తయారైన ఆయిల్, ఆకులను వేడి నీటిలో మరిగించి ఆ నీటితో కోడికి మసాజ్ చేస్తారు .. దీనివల్ల కోడిపుంజు చాలా రిలాక్స్‌డ్‌గా ఫీల్ కావడమేకాక బలిష్ఠంగా తయారవుతుందంటున్నారు నిర్వాహ కులు. పండగకు నాలుగు నెలల ముందునుంచే పందెం కోళ్లపై ప్రత్యేక శ్రద్ధ పెడతారు వీటి పెంపకం దారులు.. పండగ నాటికి కోడిని అన్నిరకాలుగా తీర్చిదిద్దుతారు.ఉమ్మడి తూర్పు, పశ్చిమగో దావరి జిల్లాలో సంక్రాంతికి 200 నుంచి 500 వరకు పందెం బరులు సిద్ధమవుతాయి.. ఉమ్మడి గోదావరి జిల్లాలో రాజమండ్రి కాకినాడ రాజానగరం, కాత్రేనుకోన అమలాపురం రాజోలు, రావుల పాలెం కొత్తపేట , అంబాజీపేట, మలికిపురం, పలు ప్రాంతాల్లో కోడిపందాల బెట్టింగ్ లక్షల్లో కొనసాగుతుంది.. ఈ పందేలను తిలకిం చేందుకు సినీ, రాజకీయ ప్రముఖులు సైతం హాజరవుతుంటారు? వారికోసం ప్రత్యేక ఏర్పాట్లు కూడా పందెం రాయుళ్లు చేస్తారు.. బరిని బట్టి రూ.1 లక్ష నుంచి 25 లక్షల వరకు ఒక్కో కోడి పందెం జరుగుతుంది.ఏ పుంజుపై పందెం కాయాలన్న విషయం నిర్ణయించుకోవడానికి కోడి కండను చూడటమేకాక, కోడి జ్యోతిష్యంపై కూడా ఆధారపడుతున్నారు పందెం రాయుళ్లు. మనుషులకు ఒక శాస్త్రం ఉన్నట్లే కోళ్లకు కూడా కుక్కుట శాస్త్రం అందుబాటులో ఉంది. చాలామంది పందెం రాయుళ్లు కుక్కుట శాస్త్రాన్ని అనుసరించే పందేలు కాస్తారు. ఏ జాములో ఏ రంగు పుంజుపై పందెం వేస్తే గెలుస్తుందో కుక్కుట శాస్త్రంలో ఉందనీ చెప్తున్నారు పెంపకం దారులు. తమ జాతక బలానికి, కోడి జాతక బలం తోడైతే ఇక విజయం తమదేనని నమ్ముతున్నారు పందెం రాయుళ్లు.పందేల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతిస్తుందో లేదో చూడాలి మరి.

## పెంచిన రెట్లు చెల్లించాలని సివిల్ సప్లై హమాలీల ఆందోళన



**పెద్దపల్లి యదార్థవాది ప్రతినిధి, జనవరి 02 :** పెద్దపల్లి సివిల్ సప్లై గోదాంలో పని చేస్తున్న హమాలీ కార్మికులు బుధవారం నుండి సమ్మె బాట పట్టారు. గత అక్టోబర్ నెలలో అధికారులతో జరిగిన చర్చల్లో హమాలీ రేట్లు పెంచడానికి అంగీకారం కుదిరినా 3 నెలలుగా పెంచిన రేట్లు చెల్లించడం లేదని హమాలీ తెలంగాణ రాష్ట్ర సివిల్ సప్లై హమాలీ యూనియన్ పెద్దపల్లి అధ్యక్ష, కార్యదర్శులు కడారి తిరుపతి, కడారి నరేష్ తెలిపారు. పెంచిన రేట్లను చెల్లించాలని అనేక సార్లు అధికారులకు విన్నవించినా ఫలితం లేకపోవ డంతో సమ్మె నోటీసు అందజేసి ఆందోళన చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఒప్పందం ప్రకారం పెంచిన హమాలీ రేట్లను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. గోదాం ముందు గురువారం భైఠాయించి నిరసన దీక్ష చేశారు. దీక్షను ఏఐటియుసి నాయకులు కడారి సునీల్, పూసాల రమేష్ ప్రారంభించి సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో హమాలీ యూనియన్ ఉపాధ్యక్షుడు బూత్కూరి పోషమల్లు, నాయకులు ధర్ని సతీష్, బెల్లపు శ్రీనివాస్, పెసరి లింగయ్య, నర్ర సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలు తీర్చడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నది

### ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్



**రామగుండం, యదార్థవాది ప్రతినిధి, జనవరి 02 :** గోదావరిఖని లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజా పాలన లో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఒక్కరికి సమన్యాయం చేయాలనే ఉద్దేశ్యం తో ఏర్పడిన ఈ కాంగ్రెస్ ప్రభుత్వం దానికి అనుగుణంగా రామగుండం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఈ రోజు ప్రజలు అనేక సమస్యలను ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ దృష్టికి తీసుకొని రాగ వెంటనే వారి సమస్యలను, వారు ఎదుర్కొంటున్నా అనేక ఇబ్బందులను సావధానంగా విని వారి సమస్యలను పరిష్కరించిప్రజా పాలన అంటే ఏవిధంగా ఉంటుంది అని నిరూపించారుఈ సందర్భంగా వారు ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలియజేసారుఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంకా మీకు గాని మీ ప్రాంతంలో ఉన్నటువంటి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్న క్యాంపు కార్యాలయం కు నేరుగా వచ్చి మీ సమస్యలు ఈ విధంగా పరిష్కరించుకోవాలని సూచించారు.మీ వ్యక్తిగత సమస్యలే కాకుండా మీ ప్రాంత అభివృద్ధి కోసం ఎలాంటి కార్యక్రమాలు చేస్తే బాగుంటుంది, మీ ప్రాంత అభివృద్ధి కోసం మీరు పని చేయాలని వారికి సూచించారు.

## 300 కోట్లతో రామగుండం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నాం

**ఏ ఒక్కరైతుకు అన్యాయం జరగనివ్వం..**
**అభివృద్ధి చూసి ఓర్వలేక పోతున్నా బీఆర్ఎస్ నేతలు..**
**రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ ...**



**గోదావరిఖని, యదార్థవాది ప్రతినిధి, జనవరి 02 :** రామగుండం పారిశ్రామిక ప్రాంతం, నియోజకవర్గాన్ని సుమారు 300 కోట్లతో అభివృద్ధి చేపడుతున్నామని శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ అన్నారు. బుధవారం సాయంత్రం గోదావరిఖనిలోని ఆయన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న ఏ ఒక్క రైతుకు అన్యాయం జరగనివ్వమని, అందరికీ 2 లక్షల వరకు రుణమాఫీ చేస్తున్నామని అన్నారుఇప్పటికే 25 వేల కోట్లకు పైగా రుణమాఫీ చేశామన్నారు. అలాగే ఓవైపు అభివృద్ధి చేస్తుంటే మరోవైపు ఆరోపణలు చేయడం సరైన విధానం కాదని బీఆర్ఎస్ పార్టీ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా పూర్తి చేస్తున్నామన్నారు. రైతులు పండించిన పంటను కొనుగోలు చేయడంతో పాటు సన్నాలకు 500 బోనస్ కూడా ఇచ్చామన్నారు. ఇదంతా చేస్తూ ఉంటే సిగ్గు, మానం, బుద్ధి లేకుండా ఉద్యమాలు చేపడతామని బీఆర్ఎస్ నాయకులు అనడం విడ్డూరంగా అనిపిస్తుందని అన్నారు.అధికారంలోకి వచ్చిన తక్కువ సమయంలోనే 55 వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చామని, ప్రతి పనిని పారదర్శకతతో పనిచేస్తున్నామని అన్నారు. దావోసస్ కు వెళ్ళి కోట్ల నిధులు తీసుకువచ్చామన్నారు. విద్యాశాఖ విషయంలో పిల్లలకు 40 శాతం మెస్, కాస్మోటిక్ చార్జీలను పెంచి కొత్త అధ్యయనానికి శ్రీకారం చుట్టామన్నారు. కొత్త బిల్డింగ్ లు, ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్స్, స్పోర్ట్స్ యూనివర్సిటీస్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇచ్చిన హామీల కంటే ఎక్కువగా పనులు చేస్తున్నామన్నారు. ఓవైపు అభివృద్ధి చేస్తుంటే బీఆర్ఎస్ పార్టీ నేతలకు కళ్ళు కనబడడం లేదని... చెవులు వినబడడం లేదా... అని ప్రశ్నించారు. కోల్ బెల్ట్ ప్రాంతాన్ని స్థానిక సంస్థల భాగస్వామ్యంతో మరింత అభివృద్ధి చేస్తున్నామన్నారు. అభివృద్ధి విషయంలో ఆత్రుత పడుతుంటే మరోవైపు బీఆర్ఎస్ పార్టీ నేతలు ఇష్టానుసారంగా మాట్లాడుతూ... ప్రజలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు పారిశ్రామిక అభివృద్ధి విషయంలో కొత్తగా విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. స్థానికంగా ఉన్న మెడికల్ కాలేజీలో అదనపు కోర్సులు ఏర్పాటు చేస్తామన్నారు. అదేవిధంగా రామగుండంలో త్వరలో ఈఎస్ఐ ఆసుపత్రిని ఏర్పాటు చేస్తామన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో కనీస సౌకర్యాలను కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. బండల వాగు ప్రాజెక్టు పూర్తి చేసి రైతులకు సాగునీరు అందిస్తామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు సలహాలతో మరింత అభివృద్ధి చేస్తామన్నారు ఈ ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు వివిధ విభాగాల అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు ఉన్నారులి

## కుతాడి ప్రభాకర్ చేతుల మీదుగా టా ప్ర. డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ



**జమ్మికుంట యదార్థవాది ప్రతినిధి, జనవరి 02 :** తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జమ్మికుంట( ఎస్ టి ఓ ) శాఖ ఆధ్వర్యంలో గురువారం జమ్మికుంట పట్టణంలోని స్థానిక ఎస్ టి ఓ కార్యాలయంలో సూపరిండెంట్ కూతాడి ప్రభాకర్ చే,టా ప్ర డైరీ మరియు క్యాలెండర్ ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్, గౌరవాధ్యక్షులు కట్ట నాగభూషణాచారి, మాట్లాడుతూ టా ప్ర కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతో పాటు ఆర్టీసీ మరియు సింగరేణి కార్మికుల కొరకు పోరాటం చేస్తున్నటువంటి ఏకైక సంస్థ అని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఎన్పీఎస్ విధానాన్ని రద్దు చేయాలని అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం తాను మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి తక్షణమే పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, నూతన పి ఆర్ సి ని, జూలై 2023 నుండి అమలు చేయాల్సి ఉన్నప్పటికీ ఇప్పటివరకు అమలు చేయకపోవడం సరియైన విధానం కాదని మాట్లాడుతూ వెంటనే అమలు చేస్తూ పెండింగ్లోనున్న నాలుగు డీఏలను తక్షణమే విడుదల చేయాలని కోరారు.ఆర్టీసీ సింగరేణి కార్మికులకు కనీస పెన్షన్ 15 వేల రూపాయలు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమములో జమ్మికుంట శాఖ అధ్యక్షులు గరిగ చంద్రయ్య, గౌరవధ్యక్షులు శీలం మల్లేశం, హుజురాబాద్ శాఖ ట్రెజరరీ మండల వీరస్వామి, నాయకులు మారేపల్లి మొగిలయ్య, ముక్క ఐలయ్య, మేకమల్ల సుధాకర్, శీలంసారా భద్రస్వామి, ఎండి హసన్, శీలం దేవదాసు, ఖాజా మొయినుద్దీన్, బొల్లి సమ్మయ్య, కడారి విజయలక్ష్మి, ఎం శ్రీధర్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## దుప్పట్లను పంపిణీ చేసిన యూనివర్సల్ స్కూల్ విద్యార్థులు



**కమాన్ పూర్ యదార్థవాది ప్రతినిధి, జనవరి 02 :** పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం, ఘన్యెందాస్ నగర్ గ్రామపంచాయితీ పరిధిలోని ప్రముఖ పాఠశాల అయిన "యూనివర్సల్ ఐ.ఐ.టి ఫౌండేషన్ హైస్కూల్" విద్యార్థుల దాతృత్వ ప్రతిభ నిర్వహించారు. యూనివర్సల్ పాఠశాలలోని 7. వతరగతి చదువుతున్నట విద్యార్థులు సీతాకాలంలోని జనవరి మాసంలో విపరీతమైన చలి కారణంగా పేదల పాలిట పరిధిగా ఇయర్ కానుకగా చుట్టు ప్రక్కల గ్రామాలలోని పేదవారికి "దుప్పట్లు పంపిణీ " చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మహమద్ ఇస్మాయిల్ మరియు ప్రధానోపాధ్యాయులు సయ్యద్ అఫ్జల్ విద్యార్థులు దాతృత్వ హృదయాలను ఎంతగానో అభినందించారు. చిన్నతనం నుండే నుండే ఇంత దాన హృదయం కలిగి ఉండడం ఎంతో హర్షనీయం అని కొనియాడారు.

## ప్రపంచ శాంతి సందేశాన్ని అందించిన మానవతావాది ఏసుక్రీస్తు దొండపాటి



**ఖమ్మం యదార్థవాది ప్రతినిధి, జనవరి 02 :** ఏసుక్రీస్తు దైవజనుల కోసం తన ప్రాణాన్ని త్యాగం చేసిన గొప్ప మానవతావాది అని మాజీ జడ్పిటిసి సభ్యులు దొండపాటి రమేష్ పేర్కొన్నారు కొనిజర్ల బీసీ కాలనీ చర్చిలో 2025 నూతన సంవత్సర వేడుకలు సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ తన ప్రాణ త్యాగం ద్వారా సమాజానికి శాంతి సందేశం ఇచ్చారని అని అన్నారు ఎన్ని కష్టాలు ఎదురైనా శాంతి మార్గాన ప్రయాణించాలని వారు తెలపారు యేసు క్రీస్తు బోధించిన ప్రేమ దయా కరుణ విలువలు ప్రతి ఒక్కరి తమ జీవితంలో అలమచ్చుకోవాలని ఏసుక్రీస్తు దీవెనలు ప్రతి ఒక్కరి ఇంట్లో సంతోషాన్ని నింపుకోవాలని పేర్కొన్నారు ఏసు క్రీస్తు సోదరు ను ఆనంద ఉత్సవాలతో 2025 నూతన సంవత్సరంలో సుఖ సంతోషాలతో జీవించాలని శుభాకాంక్షలు అందజేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం కొణిజర్ల మండల కార్యదర్శి తండు సోమయ్య తదితరులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు

తాము ఉద్యోగులను రాచి రంపాన పెట్టినట్టు మాట్లాడడం తగదన్నారు. క్యాంపు ఆఫీసు పెట్టి కంట్రోల్ చేశారా? అంటూ మండిపడ్డారు. తామేమైనా స్కూల్ పిల్లలమా? అంటూ ప్రశ్నించారు.ఉపాది అవకాశాలు కల్పించడానికి క్యాంప్ ఆఫీసు పెడితే ప్రజలు హర్షిస్తారని, తోలు తీయించుకోవడానికి తామేమైనా పశువులవమా? అంటూ మండిపడ్డారు. తమను అవమానపరచడానికి వస్తారా అంటూ మండిపడ్డారు. మాతో యుద్ధం చేయాలంటూ నీకు ప్రభుత్వం ఉండాలన్నారు. మాకు అవసరం లేదని చెప్పే ప్రయత్నం చేశారు. అంతేకాదు పవన్ మాటలను రాయలసీమ ఇష్యూగా మార్చే ప్రయత్నం చేశారాయన.రెడ్లను ప్రత్యేకంగా చూడక మొన్నటి ఎన్నికల్లో వారంతా జగన్‌కు దూరమయ్యారని గుర్తు చేశారు మాజీ ఎమ్మెల్యే. వైసీపీకి 11 సీట్లు వచ్చినా ఇంకా అహంకారం తగ్గలేదని డిప్యూటీ సీఎం అనడాన్ని గుర్తు చేస్తూనే.. ఒక్క సీటు వచ్చిన మీరు అధికారంలోకి రాలేదా? మీరు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేదా అంటూ రివర్స్ ఎటాక్ మొదలుపెట్టారు.11 సీట్లు వచ్చిన వైసీపీ.. మళ్లీ అధికారంలోకి రారని అనుకుంటున్నారా? అంటూ ప్రశ్నల మీద ప్రశ్నలు సంధించారు రాచమల్లు. ఏనాడైతే వైసీపీ నేతలను చెప్పుతో కొడతానని బహిరంగంగా చూపించావో.. ఆనాడే మా అధినేత మీ నోటికి తాళం వేస్తే బాగుండేదన్నారు. ఇప్పుడు ఇలా మాట్లాడేవారు కాదన్నారు. జగన్ మంచోడు మంచోడు అంటూ పదేపదే గుర్తు చేసుకున్నారు మాజీ ఎమ్మెల్యే శివప్రసాద్ రెడ్డి. మీడియా చిట్ చాట్‌లో పార్టీ గురించి మాట్లాడారు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్. ఇక పార్టీ విస్తరణపై దృష్టి పెడతానన్నారు. రాబోయే మూడు నెలలు కేడర్‌తో సమావేశాలు.. సమీక్షలు నిర్వహిస్తామన్నారు. ఈ నేపథ్యంలో కడపలో జనసేన ఆఫీసు రావడం ఖాయమని అంటున్నారు అక్కడి కార్యకర్తలు. మొత్తానికి క్యాంపు వ్యవహారం ఇంకెన్ని మలుపు తిరుగుతుందో చూడాలి.

సాధ్యపడుతుందని నమ్మిన సావిత్రిబాయి భర్తతో 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించింది. కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా, శూద్రుల, అస్పృశ్యుల, మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తమ సామాజికబాధ్యతగా ఆ దంపతులు విశ్వసించారు. నూతన వ్యవస్థ కోసం, ప్రాణాల్ని సైతం ఫణంగా పెట్టి సమష్టిగా పోరాటం చేసారు. సావిత్రి బాయి మహారాష్ట్ర సతారా జిల్లాలో నయాగావ్ అనే గ్రామంలో 1831 జనవరి 3 న జన్మించింది. ఆమెది రైతుకుటుంబం. సావిత్రి బాయి కుటుంబానికి తెలంగాణ ప్రాంతంతో బంధుత్వం ఉంది. సావిత్రి బాయి తన 9వ యేట 12 యేండ్ల జ్యోతిరావు ఫూలెను 1840లో వివాహమాడారు. ఆ దంపతులకు స్వంత పిల్లలు లేరు. కానీ ఆ జంట యశ్వంతరావు (బ్రాహ్మణ వితంతువు కుమారుడు) ను దత్తత తీసుకున్నారు. "జ్యోతీరావు ఫూలె" ప్రోత్సాహంతోనే ఇంట్లోనే అక్షరాభ్యాసం చేసి విద్యావంతురాలైంది. అట్టడుగు వర్గాలు, మహిళలకు చదువు సంపద వంటి సమస్త హక్కులు నిరాకరింపబడిన దేశంలో ఆనాటి సమాజపు కట్టుబాట్లను, బ్రాహ్మణవాద సంప్రదాయాలను, ఆధిపత్యవర్గాలను ధిక్కరించి భారతదేశపు మొట్టమొదటి ఉపాధ్యాయురాలుగా పాఠశాలలు ప్రారంభించి,12 మే 1848న దేశంలో బహుజనులకు మొట్టమొదటి పాఠశాల ప్రారంభించారు. సమాజంలో ఎన్ని అవమానాలు ఎదురైనా మడమ తిప్పని ధీశాలి ఆమె. కేవలం 4 సంవత్సరాలలోనే గ్రామీణ ప్రాంతాల్లో 20 పాఠశాలలను ప్రారంభించి ఉచిత విద్యనందించారు. 1848 లోనే దేశంలో విద్యా ఉద్యమం ప్రారంభించిన మొదటి మహిళ ఉపాధ్యాయురాలు , దళితుల, స్త్రీల విద్యావ్యాప్తికి కృషి ప్రారంభించే నాటికి ఆమె వయస్సు 18 ఏళ్ళు మాత్రమే. వారి జీవితకాలంలో మొత్తం 52 పాఠశాలలు ప్రారంభించారు. అయితే ఈ క్రమంలో ఆమె ఆధిపత్య కులాల వారి నుంచి అనేక దాడులను, అవమానాలను తొలిసారిగా నినదించినది సావిత్రిబాయి ఫూలే. అసత్యాలతో, అగ్రవర్ణ దురహంకారపు నిచ్చెనమెట్ల కులవ్యవస్థగా నిర్మాణమైన సమాజంలో "సత్యాన్ని" శోధించడానికి 1873 లో తన భర్త మహాత్మా పూలేతో కలసి "సత్యశోధక్ సమాజ్ "ను ప్రారంభించి బాల్యవివాహాలకు, మూఢనమ్మకాలకు, సతీసహగమనానికి వ్యతిరేఖంగా మరియు వితంతువు పునఃర్వివాహల కొరకు అసమాన బ్రాహ్మనిజ వ్యవస్థకు వ్యతిరేఖంగా బలమైన ఉధ్యమం నడిపారు. బాల్యంలోనే వైధవ్యాన్ని అనుభవించే ఎంతో మంది ఆడపిల్లలకు అన్నం పెట్టి ఆశ్రయం కల్పించారు. గర్భవతులైన వారికి పురుళ్ళు పోసి వారి కళ్లల్లో వెలుగు చూసారు. అలా పురుడు పోసుకుని తన వద్దేవదిలేసి పోయిన ఓ బిడ్డను అక్కున చేర్చుకున్నారు.యశ్వంత్ గా నామకరణం చేసి తమ ఆశయాలకు, ఆకాంక్షలకు అనుగుణంగా పెంచి పెద్ద చేసారు. వితంతువులకు శిరోముండనం చేయడాన్ని తీవ్రంగా ఖండించి, క్షురకులను చైతన్యపర్చి, వితంతువులకు శిరోముండనం చేయబోమంటూ క్షురకుల చేత 1860లో సమ్మె చేయించారు సావిత్రీబాయి. తరువాత 1873 సెప్టెంబరు 24న "సత్యసోధక్ సమాజ్" అనే సామాజిక, ఆధ్యాత్మిక సంస్థను ప్రారంభించి, సత్యసోధన కోసం ఉద్యమాన్ని నడిపారు పూలే. ఈ సత్యసోధక్ సమాజ్ మహిళా విభాగం సావిత్రీబాయి నేతృత్వంలో నడిచేది. వివాహాలు వంటి శుభ కార్యాలను పురోహితులు లేకుండా నిర్వహించే విధానాన్ని ఈ సంస్థ ప్రారంభించింది. 1873 డిసెంబరు 25న భార్యను కోల్పోయిన ఒక యువకునికి తన స్నేహితురాలి కుమార్తెతో సత్యసోధక్ సమాజ్ ఆధ్వర్యన సావిత్రీబాయి వివాహం జరిపించారు.1868 నుంచి సావిత్రీబాయి అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడారు. 1870లో ఒకసారి 1896లో మరోసారి దేశంలో తీవ్ర దుర్భిక్షం ఏర్పడినప్పుడు ఫూలే దంపతులు చేసిన కృషి అనన్య సామాన్యం. కరువు వాతపడిన కుటుంబాలలోని అనాథ



బాలలను దాదాపు 2,000 మందిని అక్కున చేర్చుకున్నారు. తమ పాటశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ప్రారంభించినారు. సావిత్రిబాయి సంఘ సంస్కర్తగానే గాదు, రచయిత్రిగా కూడా వేగుచుక్కగా నిలిచారు. 1854లోనే ఆమె తన కవితా సంపుటి 'కావ్యఫూలే'ను ప్రచురించింది. మరో కవితా సంపుటి 'పావన కాశీ సుభోధ్ రత్నాకర్'ను 1891లో ప్రచురించింది. ఆమె ఉపన్యాసాల్లో కొన్ని 1892లో పుస్తకరూపంలో వచ్చాయి. జ్యోతీరావుపూలే 1890 నవంబరు 28న మరణించడంతో సావిత్రీబాయి అంతులేని దుఃఖ సాగరంలో మునిగిపోయారు. ఈ దుఃఖంలోనుంచే మరో ఆదర్శానికి శ్రీకారం చుట్టారు. తన భర్త పూలే చితికి తానే స్వయంగా నిప్పుపెట్టి కొత్త సంప్రదాయానికి తెరలేపారు. భారతదేశ చరిత్రలో భర్త చితికి భార్య నిప్పు పెట్టిన తొలి సంఘటన ఇది. పూలే మరణాంతరం సత్యసోధాక్ సమాజ్ భాధ్యతనీ స్వీకరించి నడిపించింది. 1897 లో ప్లేగు వ్యాధి, పూణే నగరాన్ని వణికించింది. నగరమంతా ఎడారిగా మారింది. జనమంతా దగ్గర్లోని అడవుల్లోకి పారిపోయారు. అయినా సావిత్రీబాయి పూలే కొడుకు యశ్వంత్ తో కల్సి వ్యాధిగ్రస్తులకు సేవ చేసారు.ప్లేగు వ్యాధి సోకిన మాంగ్ లాంటి దళిత కులాలకి చెందిన దళిత చిన్నపిల్లలని తన చంకన వేసుకొని చికిత్స చేసి కాపాడింది. చివరికి ఆ ప్లేగు వ్యాధే ఆమెకి సోకి మార్చి 10, 1897 లో కబళించింది. ఆమె దత్తపుత్రుడు యశ్వంత్ అంత్యక్రియలు జరిపించిండు. సావిత్రి బాయి జయంతిని భారతదేశ మహిళా ఉపాధ్యాయుల దినోత్సవంగా జరుపుకుంటున్నాము.

# జనసేనలోకి వైసీపీ నేతలు

**విజయవాడ, యదార్థవాది ప్రతినిధి, జనవరి 02 :** జనసేనలోకి చేరికలు మొదలయ్యాయి. వైసీపీ నేతలు క్యూ కడుతున్నారు. ఈ ఎన్నికల్లో వైసీపీ దారుణంగా ఓడిపోయింది. కనీసం ప్రతిపక్ష హోదా కూడా దక్కలేదు. 11 స్థానాలకు పరిమితం అయిన ఆ పార్టీ భవిష్యత్తు ప్రమాదకరంగా మారింది. ఈ తరుణంలో ముఖ్యమైన నేతలంత బయటకు వెళ్ళిపోతున్నారు. చివరకు రాజ్యసభ సభ్యులతో పాటు ఎమ్మెల్సీలు సైతం పదవులు వదులుకుంటున్నారు. కూటమి పార్టీల్లో చేరుతున్నారు. అయితే తాజాగా జనసేనలోకి భారీగా నేతలు వెళ్లడం విశేషం. వైసీపీకి రాజీనామా చేసిన ఎమ్మెల్సీ జయ మంగళం వెంకటరమణ జనసేన పార్టీలో చేరారు. మంగళగిరి నియోజకవర్గానికి చెందిన మున్సిపల్ మాజీ చైర్మన్ గంజి చిరంజీవి కూడా అదే బాటలో నడిచారు. జనసేన కేంద్ర కార్యాలయంలో ఈ ఇద్దరు నేతలు పవన్ సమక్షంలో పార్టీలో చేరారు. ఇద్దరికీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు పవన్.కైకలూరు కి చెందిన జయ మంగళ వెంకటరమణ గతంలో టిడిపిలో ఉండేవారు. ఈ ఎన్నికల కు ముందు ఆయన వైసీపీలో చేరారు. దీంతో ఎమ్మెల్సీగా పదవి దక్కింది. ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత వెంకటరమణ సైలెంట్ అయ్యారు. ఇటీవల పార్టీతో పాటు ఎమ్మెల్సీ పదవికి కూడా రాజీనామా చేశారు. ఆయన తిరిగి టిడిపిలో చేరతారని ప్రచారం నడిచింది. కానీ అనూహ్యంగా జనసేనలోకి వచ్చారు. మంగళగిరి వైసీపీ టికెట్ ఆశించారు గంజి చిరంజీవి. కానీ జగన్ మొండి చేయి చూపారు. ఎన్నికల ఫలితాల తర్వాత సైలెంట్ అయిన చిరంజీవి.. ఇప్పుడు జనసేన లో చేరారు.అయితే టిడిపిలో చేరతారని భావించిన నేతలు అంతా.. జనసేనలోకి వస్తుండడం విశేషం. దీని వెనుక ప్రత్యేక వ్యూహం ఉన్నట్లు తెలుస్తోంది. ఏ నియోజకవర్గంలో అయితే జనసేన బలోపేతం కావాల్సి ఉందో.. అటువంటి వాటిపై దృష్టి పెట్టారు పవన్. ఆ నియోజకవర్గాల్లో వైసీపీ కీలక నేతలను జనసేనలోకి రప్పిస్తున్నారు. తద్వారా పార్టీ బలోపేతంపై పవన్ దృష్టి పెట్టినట్లు సమాచారం. త్వరలో పవన్ జిల్లాల పర్యటనకు సిద్ధపడుతున్న సంగతి తెలిసింది అలాంటోళ్లతోనే సమస్య: సమాజం చాలా తెలివైంది. అన్ని అంశాలను పసిగడుతుంది. తప్పులను సహించదు కూడా. తాము అధికారంలో ఉన్నాం కదా.. ఏం చేసినా చెల్లు బాటు అవుతుందని భావించే వారికి.. మొన్నటి ఎన్నికల్లో వైసీపీకి ఎదురైన పరిణామాలే ఉదాహరణ. ఎన్నికల్లో గెలుపోవటములకు ఒక్క పనితీరే కొలమానం కాదు. పార్టీతో పాటు తమ చుట్టూ ఉన్న వారి వ్యవహార శైలి సైతం ప్రభావం చూపుతుంది. మొన్నటి ఎన్నికల్లో వైసీపీకి అటువంటి నేతలు తెచ్చారు. వైసిపి అధికారంలో ఉన్నప్పుడు మంత్రిగా, అటు తరువాత మాజీ మంత్రిగా కొడాలి నాని తమ ప్రత్యర్థులైన చంద్రబాబు, లోకేష్ లపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడేవారు. ఏమాత్రం గౌరవం లేకుండా వాళ్లపై నోరు పారేసుకునేవారు. వైసిపి పై అసహ్యం ఏర్పడడానికి కొడాలి నాని తనవంతు పాత్రను పోషించారు. వైసీపీ అంటే సభ్యత, సంస్కారం లేని పార్టీగా విద్యావంతులు, తటస్థులు నెగిటివ్ ముద్ర వేయడానికి కొడాలి నాని తో పాటు మరికొందరు నాయకులు కారణంఅయితే వైసిపి అపజయంలో ఎదురైన గుణపాఠా లను నేర్చుకోవడం లేదు కూటమి ప్రభుత్వం. ఒకరిద్దరూ టిడిపి నాయకులు అచ్చం కొడాలి నాని లాగే మాట్లాడుతున్నారు. పార్టీకి నష్టం చేసేలా ఉన్నారు. సమాజంలో ఏ పార్టీతో సంబంధం లేని వారు సైతం ఉంటారన్న విషయాన్ని గ్రహించాలి. వారికి తప్పనిపిస్తే ఏ స్థాయిలో తిప్పి కొడతారో మొన్నటి వైసిపి ఓటమి తెలియజేస్తుంది. అయితే దానిని గుర్తించలేని స్థితిలో కొంతమంది టీడీపీ నేతలు ఉన్నారు. అప్పట్లో వైసీపీ నేతలు మాదిరిగా మాట్లాడుతున్నారు.తాజాగా మీడియా ముందుకు వచ్చారు తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి. ఆయన సైతం కొడాలి నాని మాదిరిగా పదప్రయోగం చేస్తున్నట్లు విమర్శలు వస్తున్నాయి. పేర్ని నానిని ఉద్దేశించి.. ఏకంగా ప్రెస్ మీట్ లోనే ఒరేయ్, నా కొడకా, ఇంటి కాడికి వచ్చే తంత నీకు దిక్కు ఎవరు? లాంటి మాటలను అలవోకగా జేసీ ప్రభాకర్ రెడ్డి నోటి నుంచి వచ్చాయి. అయితే టిడిపి అనుకూల మీడియా దీనిపై రెచ్చిపోతోంది. కానీ ఇటువంటి అసభ్య కామెంట్స్ ను తటస్తులు హర్షించరు. అసహ్యించుకోవడం ఖాయం. మరి ఈ విషయంలో చంద్రబాబు జెసి ప్రభాకర్ రెడ్డిని కట్టడి చేస్తారా? అలానే వదిలేస్తారా అన్నది తెలియాల్సి ఉంది.

## నేడు ఇందిరాపార్కు వద్ద మహా సభ

**హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 02 :** కామారెడ్డి డిక్లరేషన్ అమలుతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలన్న డిమాండ్‌తో సావిత్రీ బాయి పూలే జయంతిని పురస్కరిం చుకొని ఈ నెల 3వ తేదీన ఇందిరా పార్కు వద్ద బీసీ మహాసభ పేరిట తెలంగాణ జాగృతి సంస్థ భారీ సభను తలపెట్టనుంది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ట్వీట్ చేశారు. ఎన్నికల సమయంలో బీసీలకు హామీలిచ్చి.. అధికారంలోకి వచ్చాక వారికి కాంగ్రెస్ ప్రభుత్వం వెన్నుపోటు పొడిచిందని కవిత ధ్వజమెత్తారు. కామారెడ్డి డిక్లరేషన్ అమలు, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇప్పుడు అటకెక్కాయని విమర్శించారు. సావిత్రీ బాయి పూలే జయంతి సందర్భంగా సామాజిక న్యాయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వానికి గుర్తు చేయడానికి రేపు ఉదయం 11 గంటలకు ఇందిరా పార్కు వద్ద బీసీ మహాసభ నిర్వహిస్తున్నట్లు కవిత తెలిపారు. బీసీ మహాసభ పోస్టర్‌ను హైదరాబాద్‌లోని తన నివాసంలో కవిత ఆవిష్కరించారు.

## భారతీయ జనతా పార్టీకి భారీ షాక్

### బీఆర్ఎస్‌లోకి చేరిన పీవీ మహేశ రెడ్డి

**హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 2:** నిర్మల్ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీకి భారీ షాక్ తగిలింది. బీజేపీ సీనియర్ నాయకులు పీవీ మహేశ్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో మహేశ్ రెడ్డి గులాబీ గూటికి చేరారు. ఈ సందర్భంగా మహేశ్ రెడ్డికి కేటీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. నిర్మల్ నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని మహేశ్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు రామకృష్ణారెడ్డి, ఇతర సీనియర్ నేతలు పాల్గొన్నారు.

# తగ్గనున్న భూముల ధరలు



**విజయనగరం, యదార్థవాది ప్రతినిధి, జనవరి 02 :** ఆంధ్రప్రదేశ్‌లో భూముల విలువ పెరగనున్నాయి. ఫిబ్రవరి 1 నుంచి ఈ కొత్త ధరలు అమల్లోకి రానున్నాయి. ప్రస్తుతానికి ఏ ఏ ప్రాంతాల్లో ఎంత పెంచాలనే విషయం ప్రస్తుతానికి ప్రభుత్వం సస్పెన్స్‌లో ఉంచింది. ఆయా ప్రాంతాల్లో అభివృద్ధి, రాబోయే ప్రాజెక్టురేట్లను దృష్టిలో పెట్టుకొని రేట్లు పెంచనున్నారు. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకొని పెంచాల్సిన ధరలపై ప్రభుత్వం నివేదిక కోరింది. రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖపై మంత్రి అనగాని సత్యప్రసాద్ సమీక్ష నిర్వహించారు. రాష్ట్రానికి రెవెన్యూ అవసరమని అందుకే ప్రజలపై పెద్దగా భారం వేయకుండా ఫీజుబులిటీ ఉన్న ప్రాంతాల్లోనే భూములు రేటు పెంచబోతున్నట్టు మంత్రి వెల్లడించారు. గత ప్రభుత్వం విధానాలతో రాష్ట్ర ఖజానా పూర్తిగా దెబ్బతిన్నదన్నారు. దాన్ని ఇప్పుడిప్పుడే గాడిలో పెడుతున్నామని పేర్కొన్నారు. మరోవైపు రాష్ట్ర రెవెన్యూ పెంచేందుకు కూడా ప్రయత్నాలు చేస్తున్నామని వెల్లడించారు. ఇబ్బంది లేకుండా శాస్త్రియా పద్దతిలోనే భూముల విలువల పెంచబోతున్నట్టు మంత్రి అనగాని వెల్లడించారు. అభివృద్ధి కారిడార్లు, ఇతర ప్రాజెక్టులు ఉన్న ప్రాంతంలోనే రేట్లు పెంచేందుకు మొగ్గు చూపామన్నారు. గతంలో రిజిస్ట్రేష్ రేట్లు పెంచినప్పటికీ అది శాస్త్రియంగా జరగలేదని కొన్ని ప్రాంతాల్లో భూమి రేటు కంటే రిజిస్ట్రేషన్ రేటు ఎక్కువగా ఉందని తెలిపారు. అన్నింటినీ సరి చేసి న్యాయబద్ధంగా వాల్యూ పెంచుతామన్నారు. కొన్ని చోట్ల రిజిస్ట్రేషన్ విలువ తగ్గే ఛాన్సు కూడా ఉందన్నారు. పెరిగిన చోట 15 నుంచి 20 శాతం మాత్రమే పెంచుతామన్నారు మంత్రి ప్రస్తుతం ఉన్న భూముల క్లాసిఫికేషన్లను మారుస్తున్నారని టాక్ నడుస్తోంది. ఏరియాను బట్టి భూమికి విలువ కట్టనున్నారు. కొత్తగా లేయర్లు, గ్రిడ్ల విధానాన్ని తీసుకురానున్నారని తెలుస్తోంది. ఇప్పటి వరకు మెట్ట, మాగాణి, కన్వర్షన్ చేసిన భూమిగా.. జాతీయ రహదారులకు ఆనుకుని ఉన్నవి.. వాటి వెనుక ఉన్నవి అంటు విభజించి చెప్పేవాళ్లు. ఇప్పుడు ఈ గ్రేడింగ్‌లో రెండు రకాలు వస్తాయని అంటున్నారు.

## చెట్టును ఢీకొట్టిన ఆటో.. 15 మంది కూలీలకు గాయాలు

**మెదక్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 02 :** కారును తప్పించబోయి ఓ ఆటో చెట్టును ఢీ కొట్టడంతో పలువురు కూలీలు గాయపడ్డారు. ఈ విషాదకర సంఘటన మెదక్ జిల్లా శివ్వంపేట మండలం చిన్న గొట్టిముక్కల వద్ద గురువారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. ఎదురుగా వస్తున్న కారును తప్పించబోయి ఆటో చెట్టును ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఆటోలో ఉన్న 15 మంది కూలీలకు గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు క్షతగాత్రులను నర్సాపూర్ ఏరియా హాస్పిటల్‌కు తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసిదర్యాప్తు చేపట్టారు.తృటిలో పెను ప్రమాదం తప్పడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఏపీకి పెట్టుబడుల వెల్లువ

**విజయవాడ, యదార్థవాది ప్రతినిధి, జనవరి 02 :** ఏపీకి భారీగా పెట్టుబడులు రానున్నాయి. రాష్ట్రంలో 2 లక్షల 63వేల 411 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించేలా లక్ష 82వేల 162 కోట్ల రూపాయల పెట్టుబడులు రాబోతున్నాయి. సచివాలయంలో జరిగిన ఎస్ఐ పీబీ సమావేశంలో ప్రాజెక్టుల ఏర్పాటుకు సీఎం చంద్రబాబు ఆమోదం తెలిపారు. ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఇప్పటికే పలు సంస్థలు దరఖాస్తు చేసుకున్నాయిఇక దరఖాస్తు చేసుకున్న ప్రాజెక్టుల్లో 9 కీలక ప్రాజెక్టుల స్థాపనకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆమోద ముద్ర వేశారు. ఈ 9 ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రానికి లక్ష 82వేల 162 కోట్ల రూపాయల పెట్టుబడులు రాబోతున్నాయి. అంటే దాదాపు 2 లక్షల 63వేల 411కు పైగా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని అధికారులు సీఎం చంద్రబాబుకు వివరించారు. ఇందులో ప్రధానంగా నెల్లూరు జిల్లా రామాయపట్నంలో బీపీసీఎల్.. 6 వేల ఎకరాల విస్తీర్ణంలో 96వేల 862 కోట్ల పెట్టుబడితో భారీ రిఫైనరీ ప్లాంట్ ను ఏర్పాటు చేయబోతోంది. దీని ద్వారా 2వేల 400 మంది ఉపాధి లభించబోతోంది. అలాగే విశాఖ మిలీనియం టవర్స్ లో 80 కోట్ల రూపాయల పెట్టుబడితో కార్యాలయం ఏర్పాటు చేసేందుకు టీసీఎస్ ముందుకొచ్చింది. దీనికి సంబంధించి కూడా ముఖ్యమంత్రి ఆమోద ముద్ర వేశారు. దీని ద్వారా దాదాపు 2వేల మంది ఉద్యోగ అవకాశాలు రాబోతున్నాయి.పెట్టుబడిదారులంతా ఆంధ్రప్రదేశ్ వైపు చూస్తున్నారని చెప్పొచ్చు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతి నెల ఇండస్ట్రియల్ ప్రమోషన్ బోర్డ్ మీటింగ్స్ ఏర్పాటు చేస్తున్నారు. పారిశ్రామికవేత్తలకు అనుకూలమైన రాయితీలు ఇస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక పాలసీ దేశాన్ని కూడా ఆకర్షిస్తోందని చెప్పొచ్చు. ముఖ్యంగా చూసుకుంటే కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయిన బీపీసీఎల్.. ఏపీలో భారీ ఎత్తున రిఫైనరీ ఏర్పాటుకు నిర్ణయం తీసుకుంది. రామాయపట్నం పోర్టు దగ్గర వారికి 6వేల ఎకరాల ల్యాండ్ ఇవ్వడానికి ఏపీ ప్రభుత్వం అంగీకారం తెలిపింది. గుజరాత్ తర్వాత రెండో అతి పెద్ద రిఫైనరీ ఏపీలో ఏర్పాటు కానుందని చెప్పొచ్చు.టాటా. రిలయన్స్ లాంటి దిగ్గజ సంస్థలు క్లీన్ ఎనర్జీలో భారీగా పెట్టుబడులు పెట్టేందుకు నిర్ణయం తీసుకున్నాయి. దీని ద్వారా లక్షలాది మంది ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. నిన్న ఇండస్ట్రియల్ ప్రమోషన్ బోర్డు తీసుకున్న నిర్ణయాలతో దాదాపు 2 లక్షల 84వేల మందికి ఉద్యోగ అవకాశాలు లభించొచ్చు. ఎప్పటిలోగా ప్రాజెక్టులు పూర్తి చేస్తారు అనే వివరాలు కూడా తీసుకున్నారు.

ఏపీకి పెట్టుబడుల వెల్లువ: 9 ప్రాజెక్టుల ద్వారా లక్ష 82వేల 162 కోట్ల రూపాయల పెట్టుబడులు. 2లక్షల 63వేల 411 మంది ఉద్యోగ అవకాశాలు. నెల్లూరు జిల్లా రామాయపట్నంలో బీపీసీఎల్ రిఫైనరీ ప్లాంట్. 6వేల ఎకరాల విస్తీర్ణంలో రూ.96వేల 862 కోట్లతో 5 బ్లాకులు. బీపీసీఎల్ ప్లాంట్ తో వచ్చే 20ఏళ్లలో 88వేల కోట్ల రూపాయల మేర ఆదాయం. విశాఖ మిలీనియం టవర్స్ లో 80 కోట్ల రూపాయలతో టీసీఎస్ కార్యాలయం. గ్రీన్ ఎనర్జీ పాలసీలో రూ.83వేల కోట్ల పెట్టుబడులు. 2028 నాటికి ఈ ప్రాజెక్టులన్నీ పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నారు.



మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం ప్రారంభమై 18 సంవత్సరాలు పూర్తి అయినా, గ్రామీణ పేదలకు పథకంలో పేర్కొన్న విధంగా పనులు కల్పించడంలో విఫలమైంది. గ్రామీణ పేదలకు సంవత్సరానికి 100 రోజులు పని కల్పించాల్సిన ఈ పథకం దినదిన గండం మారింది. 2005 ఆగస్టు 23న గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పార్లమెంట్ ఆమోదించింది. ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లాలోని నార్పల మండలం బండమీదపల్లి గ్రామంలో 2006 ఫిబ్రవరి 2 ఆనాటి ప్రధాని మన్మోహన్ సింగ్ ప్రారంభించారు. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా 742 జిల్లాలు, 7,204 మండలాలు, 2,69,121 గ్రామ పంచాయతీల్లో ఈ పథకం అమల్లో ఉంది. ఆర్భాటంగా ప్రారంభించిన ఈ పథకం నిర్వీర్యమవుతున్నది.దేశ వ్యాప్తంగా ఒక్క పని దినం కూడా నమోదు కాని పంచాయితీలు 13,467 ఉన్నాయంటే ఉపాధి హామీ పథకం అమలు ఎంత దారుణంగా ఉందో తెలుస్తుంది. ఉపాధి హామీ పథకం పనులకు ఇచ్చే వేతనాలు చాలా తక్కువగా ఉన్నాయి. ఒక్కో ప్రాంతంలో ఒక్కో విధంగా ఉంది. వేతనాల పెంపుదల నామమాత్రమే. గత సంవత్సరంతో పోలిస్తే గోవాలో 10.56,% కర్ణాటకలో 10.40% వేతనం పెరగగా, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్‌లో 3% మాత్రమే పెరిగాయి. తెలుగు రాష్ట్రాల్లో 10.29% పెరుగుదల ఉంది. 2923-24లో సగటు దినసరి వేతనం 261 రూపాయలు. నేడు పెంచిన కూలితో 289 రూపాయలుగా ఉంది. వ్యవసాయ పనులకు 4నుండి 5 వందల రూపాయల దాకా రోజు కూలీ ఉంది. దీన్ని గమనిస్తే ఉపాధి కూలీలు ఎలా దోపిడీకి గురవుతున్నది అర్థమవుతున్నది. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలతో పోలిస్తే, ఉపాధి కూలీలకు పెరిగిన వేతనం నామమాత్రమే. ఉపాధి పనులకు లభించే కూలీ, కూలీల కుటుంబ పోషణకు సరిపోక అనేక ఇబ్బందులకు గురవుతున్నారు.2020-21లో రూ. లక్షా 9 వేల కోట్లు కేటాయిస్తే, 2022- 2023లో రూ. 73 వేల కోట్లకు నిధుల కేటాయింపు తగ్గింది. 2024 -25 బడ్జెట్‌లో 60 వేల కోట్లు మాత్రమే కేటాయించారు. 2021లో వేతన కూలీ 255 రూపాయలు ఉంటే, నేడు 305 రూపాయలుగా ఉంది. పెరిగిన వేతనం ప్రకారం తాజా బడ్జెట్‌లో రూ. లక్షా 30 వేల కోట్లు కేటాయించాలి. ఉపాధి కోల్పోయిన కుటుంబాలు. బడ్జెట్ కేటాయింపులు తగ్గటంతో ఉపాధి పని దినాలు కూడా తగ్గాయి. 2020- 21లో ఉపాధి పథకం కింద పని చేసే కుటుంబాలు 7 కోట్ల 55 లక్షల ఉంటే, 2023లో 4 కోట్ల 68 లక్షలకు తగ్గింది. అంటే 2 కోట్ల 87 లక్షల కుటుంబాలు ఉపాధి పనులకు దూరమయ్యారు. 2020- 21లో సగటు కుటుంబానికి 52 రోజులు పని కల్పిస్తే, నేడు 47 రోజులకు పడిపోయింది. వంద రోజులు పని చేసిన కుటుంబాలు 71,97,090 ఉంటే నేడు 44,97,113 గా ఉన్నాయి.ఉపాధి హామీ పథకం గురించి నియమించిన పార్లమెంటరీ స్థాయి కమిటీ, వ్యవసాయ కూలీల వేతనాలకు దీటుగా ఉపాధి కూలీల వేతనాలు ఉండాలని ప్రభుత్వానికి సూచించింది. అలాగే పురుషులతో సమానంగా స్త్రీలకు వేతనం ఇవ్వాలని చెప్పింది. వ్యవసాయ కూలీల కనీస వేతనం 375 రూపాయలుగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ఉపాధి పథకం వేతనాల్లో రాష్ట్రాల మధ్య భారీ వ్యత్యాసాన్ని పార్లమెంటరీ ప్యానల్ ఆక్షేపించింది. దేశ వ్యాప్తంగా ఉపాధి వేతనాలు ఒకే విధంగా చెల్లించాలని కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. వివిధ రాష్ట్రాల్లో ఉపాధి వేతనాలు 204 నుండి 318 రూపాయల మధ్య ఉన్నాయని తెలిపింది.తక్కువ వేతనాలతో శ్రమ దోపిడీకి గురికావటమే కాకుండా, ఆ వేతనాన్ని కూడా కూలీలు పొందలేకపోతున్నారు. కూలీలకు ఇవ్వాల్సిన వేల కోట్ల రూపాయలను కేంద్ర, రాష్ట్ర నెలలుగా వేతనాలు ఇవ్వని ఫలితంగా కూలీలకు 2,300 కోట్ల రూపాయల బకాయిలు ఉండగా, తెలంగాణలో రూ. 200 కోట్లు కూలీలకు చెల్లించాల్సిన బకాయిలు ఉన్నాయి. స్వరాజ్ అభియాన్ అనే స్వచ్ఛంద సంస్థ దాఖలుచేసిన ప్రజాప్రయోజనాల వాజ్యంపై న్యాయస్థానం స్పందిస్తూ 'తీరుబడిగా వేతనాలు ఇస్తామంటే ఎలా కుదురుతుంది? కరువుసాయం చేయడమంటే ఏదో ముష్టి వేస్తున్నామన్న భావన, ఉండటం మంచి పద్ధతి కాదు' అని వ్యాఖ్యానించింది.మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం అవినీతికి నిలయంగా మారింది. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ నాయకుల జేబులు నిండుతున్నాయి. కూలీల హాజరులో మోసాలు, కూలీలకు నెలల తరబడి వేతనాలు ఇవ్వకుండా తమ వద్దే ఉంచుకుని వడ్డీలకు ఇస్తున్న అధికారులు, కూలీల వేతనం తగ్గించి ఇవ్వటం, పనులు చేయకుండా, చేసినట్లు రికార్డులు సృష్టించటం వల్ల ఉపాధి పనుల్లో కోట్లాది రూపాయల అవినీతి జరుగుతున్నది. రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి పథకం నిధులను వేరే వాటికి మళ్లించటం వల్ల కూడా అనేక అవకతవకలకు కారణంగా ఉంది. కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా భారతదేశంలోని ప్రతి రాష్ట్రంలో మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో అవినీతి, అవకతవకల గురించిన అనేక మోసాలకు సంబంధించిన వివరాలను వెల్లడించింది.ఎవరైనా ఉపాధి పనుల అవినీతి మోసాన్ని బహిర్గతం చేస్తే వారి ప్రాణాలకే ప్రమాదం ఏర్పడుతుంది. జార్ఖండ్‌లో ఉపాధి పథకం లో మోసాన్ని చూపించిన ఒక కార్యకర్త హత్య చేయబడ్డాడు. ఎన్‌జిఒలు నిర్వహిస్తున్న సామాజిక తనిఖీలపై అధికారుల బృందం రాజస్థాన్‌లో కేసులు వేశారు. తనిఖీలకు వ్యతిరేకంగా శక్తివంతమైన లాబీ ముఠాలు ఉన్నాయి. జనాభాలో 70 శాతం ప్రజలు, శ్రామిక శక్తి గ్రామీణ ప్రాంతంలోనే నివసిస్తున్నారు. వ్యవసాయమే నేటికీ దేశానికి కీలకంగా ఉంది.పాలకుల విధానాల వల్ల ఉపాధి కోసం పట్టణాలకు వెళ్లిన శ్రామికులు కోవిడ్ కాలంలో ఉపాధిని కోల్పోయి తిరిగి గ్రామాలకు వచ్చారు. వారిని గ్రామాలు ఆదరించాయి. వారికి పని కావాలి. అందుకు వ్యవసాయ పనులతో పాటు అదనంగా గ్రామీణ ఉపాధి హామీ పనులు కల్పించినప్పుడే వారికి ఉపాధి లభిస్తుంది. సేద్యపు భూమి కొద్ది మంది భూ కామందుల చేతుల్లో బందీగా ఉంది. వారి బంధనాల నుండి భూమిని విముక్తి చేసి పేదలకు భూ పంపిణీ జరిగినప్పుడే ఉపాధి సమస్య పరిష్కారంతో పాటు వలసల నివారణ జరుగుతుంది. ప్రజా వ్యతిరేక ప్రభుత్వం భూములు పంచదు. ప్రజలే పోరాడి సాధించుకోవాలి. అందుకోసం పోరాడుతూనే, గ్రామీణ ఉపాధి హామీ పనులు 200 రోజులకు పెంచాలని, రోజు కూలీ 500 రూపాయలు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయాలి.



జమ్మికుంట, యదార్థవాది ప్రతినిధి, జనవరి 2 : తెలంగాణ రాష్ట్రంలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల సొంత భవనాల నిర్మాణం చేపట్టాలని ఎన్ టి ఎస్ ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అమ్మ వెంకటేష్ యాదవ్, డిమాండ్ చేశారు. హుజురాబాద్ నియోజకవర్గం జమ్మికుంట మండలంలో విలేకరుల సమావేశంలో నవ తెలంగాణ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అమ్మ వెంకటేష్, మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరకాలం పూర్తి అయిన ఇప్పటివరకు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల సొంత భవనాల నిర్మాణం చేపట్టకపోవడం ప్రభుత్వం వైఫల్యం అని , కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల పట్ల మొసలి కన్నీరు కారుస్తూ పేద విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటూ వారి జీవితాలను తుంగలో తొక్కుతూ రేపటి తరానికి విద్యార్థులకు విద్యను అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని దానికి నిదర్శనమే ఈ సంవత్సరకాలంలో విద్యారంగా సమస్యల పైన గాని పెండింగ్ లో ఉన్న అద్దె భవనాల బకాయిల చెల్లింపుల గురించి గానీ నూతన భవన నిర్మాణాల గురించి గానీ అసెంబ్లీలో ప్రస్తావించకపోవడం కారణమని అన్నారు . ప్రభుత్వానికి విద్యార్థుల పట్ల గాని విద్యారంగం పైన గాని చిత్తశుద్ధి ఉంటే ఇప్పటికైనా సొంత భవనాలను నిర్మించి రేపటి తరానికి విద్య రంగాన్ని గొప్ప స్థాయిలో చూపించాలని హెచ్చరించారు. ఇకనైనా సొంత భవనాల నిర్మాణం చేపట్టకపోతే రాష్ట్ర స్థాయిలో కార్యక్రమాలను చేపడతామని హెచ్చరించారు..

## అరిజన్ డెయిరీ సీఈవో పై దాడి..
## ఆసుపత్రికి తరలింపు

మంచిర్యాల యదార్థవాది ప్రతినిధి, జనవరి 2 : బెల్లంపల్లి పట్టణం లోని యూనియన్ బ్యాంక్ లైన్ లో అరిజిన్ డెయిరీ సీఈవో ఆదినారాయణపై గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేసారు. అతడిని పోలీసులు ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి తరలించారు. ఆదివారం రాత్రి జరిగిన ఘటన వీడియో వైరల్ అయింది. గుర్తు తెలియని వ్యక్తులు ఆదినారాయణ బట్టలూడదీసి దాడికి పాల్పడ్డారు. బాధితుడు గతంలో బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పై ఫిర్యాదు చేసాడు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసారు.

# ఆపరేషన్ స్మైల్ ఎక్స్ ఐ ను విజయవంతం చేద్దాం



**బాల కార్మిక వ్యవస్థ ను రూపు మాపుదాం**

**కమీషనరేట్ పరిధి వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో సీపీ సమీక్షా సమావేశం**

**ప్రతి ఒక్క అధికారి ముగ్గురు పిల్లలను రెస్క్యూ చేయాలి**

పెద్దపల్లి యదార్థవాది ప్రతినిధి, జనవరి 2 : ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడ జనవరి ఒకటో తారీకు నుండి 31 వ తారీకు వరకు నిర్వహిస్తున్న ఆపరేషన్ స్మైల్ ప్రతి ఒక్కరూ అంకిత భావంతో పని చేసి విజయవంతం చేయాలని రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ వివిధ డిపార్ట్మెంట్ లకు చెందిన అధికారులను కోరారు.రామగుండం పోలీస్ కమిషనరేట్ లో పోలీస్ కమీషనర్ అధ్యక్షత నా వివిధ ప్రభుత్వ శాఖ లతో నిర్వహించిన సమన్వయ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.... ఆపరేషన్ స్మైల్ -ఎక్సి లో పాలుపంచుకొంటున్న ఒక్క అధికారి ముగ్గురు పిల్లలను రెస్క్యూ చేయాలనీ కోరారు. ప్రతీ ఒక్కరి జీవితంలో బాల్యం అమూల్యమైనదని, దానిని అనుభవించటం ప్రతీ పౌరుని హక్కు అని కానీ క్షణికావేషంలో పిల్లలు తొందరపాటులో చిన్న చిన్న విషయాలకే తల్లి దండ్రులను విడిచి ఇంటికి దూరంగా ఉంటున్నారని, ఇట్టి అవకాశాన్ని ఆసరాగా తీసుకొని కొందరు వారిని ప్రమాదకర పనుల్లో వారితో పనులు చేయిస్తూ వారి జీవితాలతో ఆడుకుంటున్నారని అలాంటి వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. తప్పి పోయిన పిల్లలను వెతికి 'దర్పణ్ ' అప్లికేషన్ ద్వారా వారిని గుర్తించి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరు పరచి ,తిరిగి తల్లి దండ్రుల వద్దకు చేర్చి వారి శోకాన్ని తీర్చాలని అన్నారు. బిక్షాటన చేస్తున్న వారి గురించి, బాలకార్మికుల గురించి ఎప్పటి కప్పుడు సమాచారం ఇవ్వడానికి చైల్డ్ హెల్ప్ లైన్ కు చెందిన 1098,112 నెంబర్ల గురించి ప్రజల్లో విస్తృత ప్రచారం చేయాలని చెప్పారు. ప్రతీ పోలీస్ డివిజన్ స్థాయిలో ఒక సబ్-ఇన్స్పెక్టర్ తో పాటుగా ఒక మహిళా పోలీస్ అధికారి, నలుగురు సిబ్బంది, వివిధ డిపార్ట్మెంట్ అధికారులతో నెల రోజుల పాటు ఇదే పనిపై ఇటుక బట్టి లు, వివిధ రకాల పరిశ్రమలు, రైల్వే స్టేషన్లు, బస్ స్టేషన్లు, ట్రాఫిక్ జంక్షన్లు, క్షుణ్ణంగా పరిశీలించి కుటుంబాలకు దూరంగా ఉంటున్న పిల్లలను గుర్తించాలని అన్నారు. స్కూల్స్ కు వెళ్లకుండా వివిధ కారణాల వల్ల డ్రాపౌట్ అయిన పిల్లల తల్లి దండ్రులకు నచ్చ చెప్పి తిరిగి వారిని పాఠశాల కు పంపే ఏర్పాటు చేసి వారికి కొత్త జీవితాన్ని ఇవ్వాలని అన్నారు. ఈ సమావేశం లో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు ఎ.సి.పి. మల్లారెడ్డి, ఇన్స్పెక్టర్- రమేష్ బాబు, ఎస్.ఐ- రాజేష్, శైలజ, లచ్చన్న, శరణ్య, సి.డబ్లు.సి ఛైర్మెన్-శ్రీధర్, డీ.ఎం హెచ్.ఓ- అన్నప్రసన్న కుమారి, లేబర్ ఆఫీసర్- హేమలత సత్యనారాయణ, డి.సి.పి.ఓ- కమలాకర్ ఆనంద్, పి.ఓ- జితేందర్, డి.ఇ.ఓ సెక్టర్ ఆఫీసర్ - సత్యనారాయణమూర్తి అజీముద్దీన్ దబీర్, సంజీవయ్య, లీగల్ ప్రొబేషనరీ ఆఫీసర్- రజీత, చైల్డ్ లైన్- ఉమాదేవి, రమాదేవి ప్రవీణ్ కుమార్, సి.డబ్లు.సి మెంబర్-శ్యామ్ సుందర్, సుమలత సబ్ డివిజనల్ ఇన్చార్జి టీం సభ్యులు పాల్గొన్నారు.

## మరో కానిస్టేబుల్ ఆత్మహత్య

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 2 : పోలీస్ కానిస్టేబుల్ ఉరివేసుకొని ఆత్మ హత్య చేసుకున్నాడు. ఈ సంఘటన మలకపేట పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం రాత్రి జరిగింది. మలక్ పేట ఎస్ఐ నవీన్ తెలిపిన వివరాల ప్రకారం... ఆస్మాన డ్ బస్తీలో నివాసం ఉంటున్న జనావత్ కిరణ్(36) ఫిలింనగర్ పోలీస్టేషన్లో కానిస్టేబుల్ (2014 బ్యాచ్) గా పనిచేస్తున్నాడు. నాలుగు రోజుల క్రితం అనారోగ్య కారణాలతో సెలవు తీసుకున్నట్లు సమాచారం. డిసెం బర్ 31న రాత్రి భార్యాభర్తల మధ్య గొడవ జరగడంతో కిరణ్?ప మలక్పేట పోలీసులకు భార్య ఫిర్యాదు చేసింది. కిరణ్ కూడా భార్యపై పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ నేపథ్యంలో మనస్తాపానికి గురైన కిరణ్ బుధవారం సాయంత్రం ఇంట్లోకి వెళ్లి గది తలుపులు బిగించుకున్నాడు. ఎంత పిలిచిన పలుకకపోవడంతో కుటుంబ సభ్యులు తలుపులు బద్దలు కొట్టి చూడగా కిరణ్ ఫ్యాన్కు ఉరి వేసుకుని వేలాడుతూ కనిపిం చాడు. వెంటనే మలక్పేట పోలీసులకు సమాచార మిచ్చి, కిరణ్ను మలక్పేటలోని యశోద ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధా రించారు. పోస్ట్ మార్టం నిమిత్తం కిరణ్ మృతదేహాన్ని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. కేసును నమోదు చేసుకున్న మలక్పేట్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు మృతుడికి పదేళ్ల క్రితం పెళ్లి కాగా.భార్య లలిత. ఇద్దరు అమ్మాయిలు వున్నారు

# ఎయిడ్స్ కు టీకా...

లండన్, జనవరి 02 : ప్రపంచాన్ని పట్టిపీడిస్తున్న ఎయిడ్స్ వ్యాధికి టీకా వచ్చేసింది. ఈ టీకా కోసం ప్రపంచం కొన్ని సంవత్సరాలుగా కళ్లు కాయలు కాచే విధంగా ఎదురుచూస్తోంది. 2000 నుంచి 2008 వరకు ప్రపంచం మొత్తం ఎయిడ్స్ అంటే భయపడిపోయింది. ఐక్యరాజ్య సమితి ప్రపంచ వ్యాప్తంగా ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించింది.ఆసియా, ఆఫ్రికా అని తేడా లేకుండా ప్రపంచ వ్యాప్తంగా ఐక్యరాజ్యసమితి ఎయిడ్స్ నివారణ పై.. ఎయిడ్స్ రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృతంగా ప్రచారం చేసింది. బహిరంగ ప్రదేశాలలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేసింది. నాడు పులిరాజాకు ఎయిడ్స్ వస్తుందా అనే యాడ్ విస్తృతంగా ప్రచారం, ప్రసారం కావడానికి ప్రధాన కారణం కూడా అదే. అయితే ఎయిడ్స్ వల్ల నాటి రోజుల్లో లక్షలాది మంది చనిపోయారు. ముఖ్యంగా ఆఫ్రికా దేశాలలో చాలామంది కన్నుమూశారు. ఎయిడ్స్ వచ్చిన వారిని సామాజికంగా బహిష్కరించడంతో నరకం చూశారు. అందువల్లే ఎయిడ్స్ పై ప్రపంచ దేశాలు యుద్ధం ప్రకటించాయి. నివారణకు విస్తృతంగా కార్యక్రమాలు నిర్వహించాయి. నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో అయితే సెలబ్రిటీలు తమ బాధ్యతగా ఎయిడ్స్ నివారణ పై ప్రచారం నిర్వహించారు. ఎయిడ్స్ రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తమవంతుగా వివరించే ప్రయత్నం చేశారు.2009 తర్వాత జరిగిన పరిశోధనల అనంతరం ఎయిడ్స్ నివారణకు మందులు అందుబాటులోకి వచ్చాయి. దీనివల్ల ఎయిడ్స్ తగ్గకపోయినప్పటికీ.. రోగి జీవిత కాలాన్ని పెంపొందించే అవకాశం దక్కింది. పరిశోధనలు నిత్యం జరగడం వల్ల కొత్త కొత్త మందులు అందుబాటులోకి వచ్చాయి. అయితే ఎన్ని మందులు అందుబాటులోకి వచ్చినా ఎయిడ్స్ నివారణ మాత్రమే సాధ్యమైంది. రోగి జీవితకాలం పెంపొందించడం మాత్రమే సాధ్యపడింది. కానీ




ఎయిడ్స్ నిర్మూలన అనేది వీలు కాలేదు. అయితే ఇప్పుడు ప్రపంచానికి శుభవార్త చెప్పే విధంగా ఎయిడ్స్ శాశ్వత నిర్మూలనకు వ్యాక్సిన్ వచ్చింది. గిలీడ్ సైన్సెస్ అనే సంస్థ అనే టీకాకు జూ ఈఆం ఆమోదం తెలిపింది.. వచ్చే మూడు సంవత్సరాలలో ఈ టీకా 20 లక్షల మంది దాకా చేరుతుంది. దక్షిణాఫ్రికా, టాంజానియా ప్రాంతాలలో ఈ వ్యాక్సిన్ కు సంబంధించి ట్రయల్ నిర్వహించారు. దీనివల్ల మెరుగైన ఫలితాలు వచ్చాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. దక్షిణాఫ్రికా, టాంజానియా లో ఎయిడ్స్ కేసులు ఎక్కువగా ఉన్నాయి. ఇక్కడ మరణాలు కూడా అదే సంఖ్యలో చోటు చేసుకుంటున్నాయి. అందువల్లే ఇక్కడ ట్రయల్స్ నిర్వహించారు. అవి విజయవంతం కావడంతో ఎయిడ్స్ టీకాకు జూ ఈఆం ఆమోదం తెలిపింది.. ప్రతి ఏడాది రెండుసార్లు ఈ టీకా తీసుకోవాల్సి ఉంటుంది. అయితే దీని ధర ఎంత అనేది బయటికి చెప్పలేదు. వ్యాక్సిన్ బయటికి రావడంతో.. మరో మూడు నెలల్లో అందుబాటులోకి వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో.. రకరకాల అపోహలు చెలరేగుతున్నాయి. వ్యాక్సిన్ ధర పేదలకు అందుబాటులో ఉండదని.. కేవలం శ్రీమంతులకు మాత్రమే దీనిని కొనుగోలు చేసే అవకాశం ఉంటుందని.. ఐక్యరాజ్యసమితి అనుబంధ ఆరోగ్య విభాగం వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ఈ వ్యాక్సిన్ ను పేద దేశాలకు ఉచితంగా అందించాలనే డిమాండ్లు మొదలయ్యాయి. అయితే ఈ వ్యాక్సిన్ ను కేవలం గిలీడ్ సైన్సెస్ మాత్రమే అభివృద్ధి చేసిన నేపథ్యంలో.. దానికి మాత్రమే పేటెంట్ రైట్స్ ఉంటాయని తెలుస్తోంది. ఈ వ్యాక్సిన్ తయారీకి ఆ కంపెనీ భారీగా నగదు ఖర్చు చేసినట్టు తెలుస్తోంది.ఎయిడ్స్ 1983లో వెలుగులోకి వచ్చింది. దీనిని మొట్టమొదటిసారిగా అమెరికాలో గుర్తించారు. ఆ తర్వాత ఈ వ్యాధి అన్ని దేశాలకు విస్తరించింది. ఎయిడ్స్ అనేది ప్రపంచ దేశాలకు పెను ముప్పుగా మారింది. దీంతో ఎయిడ్స్ కు మందు లేదు.. నివారణ మాత్రమే సాధ్యం అనే నినాదం అప్పట్లో పుట్టుకొచ్చింది. ఎయిడ్స్ వల్ల ఇప్పటివరకు ప్రపంచ వ్యాప్తంగా 4.2 కోట్ల మంది చనిపోయారు. మొత్తంగా 8.8 కోట్ల మందికి ఈ వ్యాధి సోకింది. గత ఏడాది చివరి నాటికి నాలుగు కోట్ల మంది ఎయిడ్స్ తోనే బతికీడుస్తున్నారు.. వారు మందులు వాడుతూ తమ జీవిత కాలాన్ని పెంచుకుంటున్నారు.

## మాదాపూర్ పేస్ హాస్పిటల్ లో దారుణం

**రాకూర్ సినిమాను తలపించేలా వైద్యం చేసిన పేస్ హాస్పిటల్స్ సిబ్బంది...**

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 2 : చనిపోయిన రోగికి చికిత్స చేసిన ఆసుపత్రి సిబ్బంది నిర్వాకం బయటపడింది. లింగంపల్లి కి చెందిన ఎల్లమ్మ (60), రెండు రోజుల క్రితం లివర్ ప్రాబ్లం తో బాధపడుతూ పేస్ హాస్పిటల్ లో చేరింది. పేషంట్ అడ్మిన్ పేస్ హాస్పిటల్ యజమాన్యం సమయంలో రెండు లక్షల20 వేలు కట్టించుకుంది. బుధవారం ఉదయం ఎల్లమ్మ ఆరోగ్యం మెరుగుపడింది అని పేస్ హాస్పిటల్ డాక్టర్లు తెలిపింది. కుటుంబ సభ్యులకు తరువాత రోజు డిశ్చార్జ్ చేస్తామని తెలిపింది. గురువారం ఉదయం ఎల్లమ్మ పరిస్థితి విషమంగా ఉందని ఇంకా మూడు లక్షలు చెల్లించాలని తెలిపింది. హాస్పిటల్లో డిపాజిట్ చేయడానికి వెళ్ళగా ఎల్లమ్మ చనిపోయిందని హాస్పిటల్స్ సిబ్బంది తెలిపారు. డాక్టర్ల నిర్లక్ష్యం వల్ల ఎల్లమ్మ చనిపోయిందని కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు.

ప్రవీణ్ కుమార్ కూడా ఈ పురస్కారానికి ఎంపికయ్యారు. క్రీడా మంత్రిత్వ శాఖ అర్జున అవార్డుల కోసం 17 మంది పారా అథ్లెట్లతో సహా 32 మంది అథ్లెట్లను ఎంపిక చేసింది. ఇటీవల ఖేల్ రత్నకు సిఫార్సు చేసిన అథ్లెట్ల జాబితాలో మను బాకర్ పేరు లేదని కొన్ని వార్తా నివేదికలు పేర్కొనడంతో పెద్ద దుమారం చెలరేగింది. మను తండ్రి రామ్ కిషన్, కోచ్ జస్పాల్ రాణా స్నబ్‌పై మండిపడ్డారు. అయితే నామినేషన్ దాఖలు చేసే సమయంలో తన తప్పు జరిగి ఉండవచ్చని మను భాకర్ పేర్కొంది. 22 ఏళ్ల మను భాకర్ ఆగస్టులో 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ వ్యక్తిగత, 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లలో కాంస్య విజేత ప్రదర్శనతో ఒలింపిక్స్‌లో ఒకే ఎడిషన్‌లో రెండు పతకాలు గెలుచుకున్న తొలి ఇండియన్ అథ్లెట్‌గా నిలిచారు. అదే గేమ్స్‌లో హర్మన్‌ప్రీత్ నేతృత్వంలోని భారత హాకీ జట్టు వరుసగా రెండో కాంస్య పతకాన్ని



సాధించింది. ఇక 18 ఏళ్ల గుకేశ్ గత ఏడాది చెస్ ఒలింపియాడ్‌లో చారిత్రాత్మక స్వర్ణం సాధించాడు. అవార్డ్ గ్రహీతలకు రాష్ట్రపతి భవన్‌లో 17 జనవరి, 2025 (శుక్రవారం) ప్రత్యేకంగా ఏర్పాటు చేసి భారత రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డులను ఇవ్వనున్నారు.

సంజయ్ (హాకీ)
జర్మన్‌ప్రీత్ సింగ్ (హాకీ)
సుఖ్‌జీత్ సింగ్ (హాకీ)
స్వప్నిల్ సురేష్ కుసాలే (షూటింగ్)
సరబ్‌జోత్ సింగ్ (షూటింగ్)
అభయ్ సింగ్ (స్క్వాష్)
సజన్ ప్రకాశ్ (స్విమ్మింగ్)
అమన్ (రెజ్లింగ్)
రాకేశ్ కుమార్ (పారా ఆర్చర్)
ప్రీతి పాల్ (పారా అథ్లెటిక్స్)
జీవాంజి దీప్తి ((పారా అథ్లెటిక్స్)
అజీత్‌సింగ్ ((పారా అథ్లెటిక్స్)
సచిన్ సర్జేరావు ఖిలారి (పారా అథ్లెటిక్స్)
ప్రణవ్ సూర్మ (పారా అథ్లెటిక్స్)
మనీశా రాం దాస్ (పారా బ్యాడ్మింటన్)
కపిల్ పర్మార్ (పారా జుడో)
మోనా అగర్వాల్ (పారా షూటింగ్)
రుబినా ఫ్రాన్సిస్ (పారా షూటింగ్)
అర్జున అవార్డ్స్ (లైఫ్‌టైమ్)
సుచా సింగ్ (అథ్లెటిక్స్)
మురళీకాంత్ రాజారాం పెట్కర్ (పారా స్విమ్మింగ్)
ద్రోణాచార్య అవార్డులు (కోచ్‌లు)
సుభాష్ రాణా (పారా షూటింగ్)
దీపాలీ దేశ్‌పాండే (షూటింగ్)
సందీప్ సంగ్వాన్ (హాకీ)
లైఫ్‌టైం కేటగిరీలో..
మురళీధరన్ (బ్యాడ్మింటన్)
అర్మాండో ఆగ్నెలో కొలాకో (ఫుట్‌బాల్)

# 450 కోట్ల రూపాయల భారీ స్కాం..

## శుభ్‌మన్ గిల్,మరో ముగ్గురు క్రికెటర్లకు సీఐడీ సమన్లు

క్రికెట్ ప్రపంచంలో సంచలనం.. నలుగురు భారత క్రికెట్ ఆటగాళ్లకు గుజరాత్ రాష్ట్ర సీఐడీ క్రైం బ్రాంచ్ నోటీసులు పంపించింది. శుభమన్ గిల్, సాయి సుదర్శన్, రాహుల్ తెవాటియా, మోహిత్ శర్మ ఈ నోటీసులు అందుకున్నవారు. వీరికి నోటీసులు అందజేయడానికి కారణం 450 కోట్ల రూపాయల భారీ స్కాంలో వీరి పాత్ర ఉందని భావించటమే. భూపేంద్రసింగ్ అనే వ్యక్తి భారతదేశంలో పోంజీ స్కీమ్ నిర్వహణకు పేరుగాంచాడు. అతనికి బీజెడ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ అనే కంపెనీ ఉంది. గుజరాత్ రాష్ట్రంలో 2020 నుంచి 2024 మధ్య కాలంలో అతను 17 కార్యాలయాలను ప్రారంభించి, "లక్ష పెట్టుబడికి మూడు లక్షల లాభం" అని చెప్పి 11 వేల మందినుంచి 450 కోట్లు సేకరించాడు.అయితే ఆ తర్వాత కంపెనీలు మూసివేసి తప్పించుకున్నాడు. ఈ కేసులోనే నలుగురు క్రికెటర్లకు నోటీసులు జారీ చేశారు. ఈ కేసులో భూపేంద్రసింగ్ ను విచారించగా, నలుగురు క్రికెటర్లు ఈ స్కీమ్‌లో పెట్టుబడులు పెట్టినట్లు బయటపడింది. శుభ్ మన్ గిల్: రూ. 1.95 కోట్లు పెట్టుబడి పెట్టారు. మోహిత్ శర్మ: రూ. 50 లక్షలు పెట్టుబడి పెట్టారు. సాయి సుదర్శన్: రూ. 45 లక్షలు పెట్టారు. రాహుల్ తెవాటియా: సుమారు రూ. 1 కోటి పెట్టుబడి పెట్టినట్లు సమాచారం. గుజరాత్ సీఐడీ అధికారికంగా శుభ్ మన్ గిల్ పెట్టుబడి మొత్తాన్ని వెల్లడించగా, మిగతా క్రికెటర్ల వివరాలను ఇంకా ప్రకటించలేదు. ఈ స్కీమ్ కింద వసూలు చేసిన 450 కోట్ల రూపాయలతో భూపేంద్రసింగ్ ఇళ్లు, స్థలాలు, భూములను కొనుగోలు చేశారని పోలీసులు



చెబుతున్నారు. క్రికెటర్లు ఈ స్కీమ్‌లో పెట్టుబడి పెట్టడంతో, అది ఒక ఆమోదయోగ్యమైన ప్రణాళికగా కనిపించి, మరింత మంది ఆ ఫిర్యాదులలో భాగమయ్యారని విచారణలో తేలింది. క్రికెటర్ల పేరు వాడుకొని ప్రజలను ఆకర్షించినట్లు పోలీసులు చెబుతున్నారు. భూపేంద్రసింగ్ కంపెనీలో పెట్టుబడి పెట్టిన ప్రజలు చివరికి మోసపోయి, పెట్టిన మొత్తాన్ని కూడా తిరిగి పొందలేకపోయారని అంటున్నారు. ప్రస్తుతం భూపేంద్రసింగ్ పోలీస్ కస్టడీలో ఉన్నాడు. అతని వద్ద నుంచి వచ్చిన సమాచారం ఆధారంగా నలుగురు క్రికెటర్లకు నోటీసులు పంపారు. శుభ్ మన్ గిల్ ప్రస్తుతం ఆస్ట్రేలియా టూర్‌లో ఉండగా, భారత్‌కు వచ్చిన వెంటనే విచారణకు హాజరవుతారని భావిస్తున్నారు.

# జస్‌ప్రీత్ బుమ్రా గురించి ఎంత చెప్పినా తక్కువే

### విరాట్, రోహిత్ ట్రైరైనా నష్టం లేదు

### ఆసీస్ మాజీ కోచ్ డారెన్ లెమాన్ ఆసక్తికర వ్యాఖ్యలు






భారత జట్టు ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్‌పై ప్రస్తుత పరిస్థితుల్లో భారీ ఒత్తిడి ఏర్పడింది. న్యూజిలాండ్‌తో స్వదేశంలో జరిగిన వైట్‌వాష్, ఆపై ఆసీస్‌తో బోర్డర్-గావస్కర్ ట్రోఫీలో భారత జట్టు 1-2తో వెనకబడింది. తాజాగా మెల్‌బోర్న్‌లో జరిగిన నాలుగో టెస్టులో ఓటమి నేపథ్యంలో గంభీర్, విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ దెబ్బతో, గంభీర్‌ను కోచ్‌గా కొనసాగించడంపై కామెంట్లు వస్తున్నాయి. కొంతమంది తమకు అగ్ర ఆటగాళ్ల వీడ్కోలు అవసరమంటూ, గంభీర్‌ను ప్రధాన కోచ్‌గా కొనసాగించడం అనర్హమని వ్యాఖ్యానిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో, ఆసీస్ మాజీ కోచ్ డారెన్ లెమన్ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేసాడు. "రాబోయే రోజుల్లో విరాట్, రోహిత్ ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారో చూడాలి. వారు జాతీయ జట్టుకు చాలా కాలం సేవలందించారు. వారు రిటైర్మెంట్ తీసుకున్నా, భారత క్రికెట్‌కు ఎలాంటి ఇబ్బంది లేదు. జట్టులో ఉన్న అద్భుతమైన యువ ఆటగాళ్లు భారత క్రికెట్‌ను ముందుకు తీసుకెళ్ళేందుకు సిద్ధంగా ఉన్నారు. ఈ క్రమంలో, యశస్వి జైస్వాల్ ఒక కొత్త ప్రతిభగా ఎదుగుతున్నాడు. అతడు మాతో పాటు ఉన్న ఆటగాళ్లలో అత్యుత్తమ ప్లేయర్. అతడి ఆట చాలా ఆసక్తికరంగా ఉందని చెప్పవచ్చు. అలాగే, హ్యారీ బ్రూక్ కూడా అద్భుత ఆటగాడు. జైస్వాల్ మెల్‌బోర్న్‌లో ప్రదర్శించిన ఆట చాలా శక్తివంతంగా ఉంది. పెర్త్‌లోనూ అతడు భారీ శతకం సాధించాడు. ఈ పర్యటనలో అతడు అసాధారణ ప్రదర్శన చూపించాడు. "జస్‌ప్రీత్ బుమ్రా గురించి ఎంత చెప్పినా తక్కువే. రోహిత్ కెరీర్ ముగిసిన తర్వాత భారత జట్టుకు సారథిగా బుమ్రానే ముందు ఉన్నాడు. పెర్త్‌లో అతడి సారథ్యం, బౌలింగ్ ప్రతిభ బాగా కనపడ్డాయి. ఈతరంలో వసీమ్ అక్బర్, మెక్‌గ్రాత్ వంటి గొప్ప బౌలర్లను చూస్తే, బుమ్రా కూడా ఒక్కో సిరీస్‌లో గట్టి ప్రభావం చూపిస్తున్నాడు. బోర్డర్-గావస్కర్ ట్రోఫీలో బుమ్రా ఇప్పటివరకు 30 వికెట్లు సాధించాడు. అతని ప్రయత్నాలు భారత జట్టును ఆధిక్యంలోకి తీసుకువెళ్ళడానికి కృషి చేస్తున్నాయి. మా బ్యాటింగ్ పరిస్థితి కొంత ఆందోళనకరంగా ఉంది. బౌలింగ్‌తో పోలిస్తే, ప్రస్తుతం మా బ్యాటింగ్ లైనప్ నిలకడగా లేదు. కమిన్స్, స్టార్క్, బోలాండ్‌తో కూడిన బౌలింగ్ విభాగం బాగా ఉన్నప్పటికీ, బ్యాటింగ్ లో స్థిరత్వం లేకపోవడంతో మా జట్టు కష్టాలు ఎదుర్కొంటోంది. భవిష్యత్తులోనూ మా బౌలింగ్‌కు సమస్యలు ఉండవని అనుకుంటున్నా. కానీ కొత్త యువ ఆటగాళ్లైన లాన్స్ మోరిస్, జేవియర్ బార్ట్‌లెట్ రాణించడం, ఈ అంచనాలకు సహాయపడుతుంది. కానీ, బ్యాటింగ్ లో నిరంతర స్థిరత్వం లేకపోవడం ఆసీస్ జట్టుకు కష్టాల మూలం అవుతోంది"అని డారెన్ వ్యాఖ్యానించాడు.

# మిచెల్ మార్ష్‌ను తప్పించిన కెప్టెన్..

బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ 2024-2025లో చివరి టెస్ట్ మ్యాచ్ సిడ్నీ వేదికగా జరగనుంది. ఇప్పటికే సిరీస్ లో ఆసీస్ 2-1తో ఆధిక్యంలో కొనసాగుతోంది. జనవరి 3న ఐదో టెస్ట్ ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్ ఎలాగైనా గెలవాలని భారత్ పట్టుదలగా ఉంది. అటు చివరి మ్యాచ్ గెలిచి సిరీస్ కైవసం చేసుకోవాలని కంగారులు చూస్తున్నారు. తాజాగా ఐదో టెస్ట్ కు ఆస్ట్రేలియా ప్లేయింగ్ 11 నుంచి ఫామ్‌లో లేని మిచెల్ మార్ష్ తప్పించనున్నట్లు కెప్టెన్ పాట్ కమ్మిన్స్ ప్రకటించాడు. మిచెల్ మార్ష్ స్థానంలో వెబ్‌స్టర్ తీసుకుంటామని వెల్లడించాడు. 33 ఏళ్ల మార్ష్ నాలుగు టెస్టుల్లో ఏడు ఇన్నింగ్స్‌లలో 73 పరుగులు మాత్రమే చేశాడు. అందుకే కమిన్స్ అతన్ని తప్పించాలని కఠిన నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. మార్ష్ ఇప్పటివరకు సిరీస్‌లో కేవలం 33 ఓవర్లు మాత్రమే బౌలింగ్ చేశాడు. కేవలం మూడు వికెట్లు మాత్రమే పడగొట్టాడు. "మా జట్టులో ఒక మార్పు ఉంది. మిచ్ మార్ష్ స్థానంలో బ్యూ వెబ్‌స్టర్ తీసుకున్నాం. అతను తగినంత పరుగులు చేయలేదని అతని తెలుసు" అని కమిన్స్ చెప్పాడు. ఈ సిరిస్ కు ముందు నవంబర్‌లో ఇండియా %గా%తో ఆడిన 31 ఏళ్ల వెబ్‌స్టర్ ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో 5247 పరుగులు, 148 వికెట్లు పడగొట్టాడు. ఇక భారత్ విషయానికొస్తే ఆకాశ్ దీప్ గాయం కారణంగా చివరి మ్యాచ్ కు దూరమయ్యాడు. అతని స్థానంలో రాణా లేదా ప్రసిద్ధ్ కృష్ణను తీసుకునే అవకాశం ఉంది. వాషింగ్టన్ సుందర్, రవీంద్ర జడేజాల్లో ఒకరు మాత్రమే తుది జట్టులో ఆడే అవకాశం ఉంది. సిడ్నీ టెస్ట్ కు శుభ్ మాన్ గిల్ ను జట్టులోకి వచ్చే అవకాశం ఉంది. ఇక రోహిత్ శర్మ చివర టెస్ట్ ఆడడంపై కూడా సందిగ్ధత నెలకొంది. ఈ టెస్ట్ లో రోహిత్ శర్మ ఆడతాడా అని కోచ్ గంభీర్ ను ప్రశ్నించగా.. పిచ్ పరిశీలించి తుది జట్టు ప్రకటిస్తామని చెప్పాడు. రోహిత్ శర్మను విలేకరుల సమావేశానికి



హాజరుకావడం లేదని అడిగినప్పుడు.. టాస్ సమయంలో ప్లేయింగ్ 11 ప్రకటిస్తాడని గంభీర్ చెప్పాడు. భారత్ ప్లెయింగ్ 11 లో యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ, రిషబ్ పంత్()/ధృవ్ జురెల్, రోహిత్ శర్మ(సి), నితీష్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్/ రవీంద్ర జడేజా, రాణా/ప్రసిధ్ కృష్ణ, జస్ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్ ఉండే అవకాశం ఉంది. ఆస్ట్రేలియా ప్లేయింగ్ 11: ఉస్మాన్ ఖవాజా, సామ్ కొన్‌స్టాస్, మార్నస్ లాబుస్‌చాగ్నే, స్టీవెన్ స్మిత్, ట్రావిస్ హెడ్, బ్యూ వెబ్‌స్టర్, అలెక్స్ కారీ, పాట్ కమిన్స్(కాప్టెన్), మిచెల్ స్టార్క్, నాథన్ లియోన్, స్కాట్ బోలాండ్.

# తుది జట్టు కూర్పుపై సమాలోచనలు

### రిషబ్ పంత్ స్థానంలో ధృవ్ జురెల్ జట్టులోకి?

### పిచ్ పరిశీలించిన తర్వాతే ప్రకటిస్తామన్న గంభీర్

బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా సిడ్నీలో జరగబోయే ఐదో టెస్ట్ లో గెలవాలన టీమిండియా పట్టుదలగా ఉంది. ఇండియా ఈ సిరీస్ లో మ్యాచ్ మ్యాచ్ కు మార్పులు చేస్తూనే వచ్చింది. మొదటి మ్యాచ్ లో రోహిత్ ఆడలేదు. మొదటి మ్యాచ్ లో ధృవ్ జురెల్, పడిక్కల్ ఆడాడు. రెండో టెస్ట్ కు వచ్చేసారికి రోహిత్, శుభ్ మన్ గిల్, రవిచంద్రన్ అశ్విన్ జట్టులోకి వచ్చారు. రెండో టెస్ట్ నుంచి వాషింగ్టన్ సుందర్, ధృవ్ జురెల్, పడిక్కల్ తప్పించారు. మూడో టెస్ట్ కు వచ్చేసారికి అశ్విన్ స్థానంలో రవీంద్ర జడేజాను తీసుకున్నారు. హర్షిత్ రాణా స్థానంలో ఆకాశ్ దీప్ ను తీసుకున్నారు. నాలుగో టెస్ట్ కు వచ్చేసారికి గిల్ తప్పించి అతన స్థానంలో వాషింగ్టన్ సుందరు తీసుకున్నారు. అయితే రెండు మూడు టెస్ట్ ల్లో బ్యాట్స్ మెన్లు మార్చలేదు. కానీ నాలుగో టెస్ట్ లో శుభ్ మాన్ గిల్ తప్పించారు. అయినప్పటికీ భారత్ ఓడిపోయింది. దీంతో ఐదో టెస్ట్ జట్టు కూర్పులో కీలక మార్పు జరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. ఆకాశ్ దీప్ గాయం కారణంగా చివరి టెస్ట్ కు దూరమయ్యాడు. అతడి స్థానంలో ఎవరిని తీసుకుంటారనేది స్పష్టత లేదు. ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్, కెప్టెన్ రోహిత్ ప్రస్తుతం రిషబ్ పంత్ స్థానం గురించి చర్చిస్తున్నట్లు ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పేర్కొంది. మెల్ బోర్న్ లో రిషబ్ పంత్ ఆటతీరును మాజీ క్రికెటర్ సునీల్ గవాస్కర్ తప్పుబట్టిన తీరు తెలిసిందే. దీంతో రిషబ్ పంత్ స్థానంలో ధృవ్ జురెల్ తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. పంత్ ఈ సిరీస్ లో ఏడు ఇన్నింగ్స్‌లలో కేవలం 154 పరుగులు చేశాడు. దీంతో అతన్ని తప్పించాలని డిమాండ్ వచ్చింది. అయితే పెర్త్ టెస్ట్ లో ఆడిన ధృవ్ జురెల్ ఆకట్టుకోలేకపోయాడు. రెండు ఇన్నింగ్స్ ల్లో 11, 1 పరుగులు చేశాడు. అంతే కాకుండా వాషింగ్టన్ సుందర్, జడేజా ల్లో ఒకరిని మాత్రమే తుది జట్టుకు తీసుకునే అవకాశం ఉంది. ఆకాశ్ దీప్ స్థానంలో రాణాను తీసుకునే అవకాశం ఉంది. లేకుంటే ప్రసిద్ధ్ కృష్ణను కూడా తీసుకునే అవకాశం ఉంది. అతనికి ఈ సిరీస్ లో ఆడే అవకాశం లభించలేదు. పిచ్ పరిశీలించిన తర్వాతే తుది జట్టును ప్రకటిస్తామని కోచ్ గంభీర్ స్పష్టం చేశాడు.

యదార్థవాది తెలుగు దినపత్రిక

శుక్రవారం 03-01- 2025




# రెండు తేదీలపై అజిత్ కుమార్ టీం ఫోకస్.. విదాముయార్చి ఏ డేట్‌కు రిలీజయ్యేనో..?



కోలీవుడ్ స్టార్ హీరో అజిత్ కుమార్ వరుస సినిమాల్లో నటిస్తున్నాడని తెలిసిందే. ఈ ప్రాజెక్టుల్లో ఒకటి మగిజ్ తిరుమేని దర్శకత్వం వహిస్తున్న విదాముయార్చి. ఏకే 62గా తెరకెక్కుతున్న ఈ మూవీలో త్రిష ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ చిత్రం పొంగళ్ కానుకగా రాబోతుందంటూ వార్తలు వచ్చినా పుకార్లుగానే మిగిలిపోయాయి. వరుస సినిమాల్లో నటిస్తున్నాడని తెలిసిందే. ఈ ప్రాజెక్టుల్లో ఒకటి మగిజ్ తిరుమేని దర్శకత్వం వహిస్తున్న విదాముయార్చి. ఏకే 62గా తెరకెక్కుతున్న ఈ మూవీలో త్రిష ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. కాగా ఈ సినిమా విడుదల తేదీపై ఏదో ఒక న్యూస్ నెట్టింట హల్ చల్ చేస్తున్నా మేకర్స్ నుంచి మాత్రం అధికారిక ప్రకటన బయటకు రావడం లేదు. ఈ చిత్రం పొంగళ్ కానుకగా రాబోతుందంటూ వార్తలు వచ్చినా పుకార్లుగానే మిగిలిపోయాయి. తాజాగా విదాముయార్చి రిలీజ్‌పై ఆసక్తికర న్యూస్ ఒకటి సోషల్ మీడియాలో రౌండప్ చేస్తోంది. మేకర్స్ ఈ చిత్రానికి రెండు విడుదల తేదీలను పరిశీలిస్తున్నట్టు ఇన్‌సైడ్ టాక్. తాజా వార్తల ప్రకారం ఈ మూవీని జనవరి 31న కానీ లేదా ఫిబ్రవరి 7న కానీ విడుదల చేయాలనుకుంటున్నారని ఓ వార్త నెట్టింట వైరల్ అవుతోంది. మరి మేకర్స్ ఈ రెండింటిలో ఏదో ఒక డేట్‌ను ఫైనల్ చేస్తారా..? లేదంటే మరో తేదీని ప్రకటిస్తారా..? అనేది తెలియాల్సి ఉంది. లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై వస్తోన్న ఈ మూవీకి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఈ చిత్రంలో యాక్షన్ కింగ్ అర్జున్ సార్జా కీలక పాత్రలో నటిస్తుండగా.. రెజీనా కసాండ్రా మరో కీ రోల్ పోషిస్తోంది. ఇప్పటికే విదాముయార్చి నుంచి షేర్ చేసిన పోస్టర్లు నెట్టింట చక్కర్లు కొడుతూ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తున్నాయి. ఈ చిత్రంలో ఆరవ్ కీ రోల్‌లో నటిస్తున్నాడు. అజిత్ కుమార్ దీంతోపాటు అధిక్ రవిచంద్రన్ డైరెక్షన్‌లో ఏకే 63 కూడా చేస్తున్నాడని తెలిసిందే. గుడ్ బ్యాడ్ అగ్లీ టైటిల్‌తో వస్తోన్న ఈ సినిమా షూటింగ్ దశలో ఉంది.

# పెళ్లి చేసుకున్న పుట్టబొమ్మ సింగర్



బుట్ట బొమ్మ సాంగ్ ఫేం బాలీవుడ్ సింగర్ అర్మాన్ మాలిక్ పెళ్లి బంధంలోకి అడుగుపెట్టాడు. తన చిరకాల స్నేహితురాలు ఇన్‌ఫ్లుయెన్సర్ ఆష్నా ష్రాఫ్‌ను వివాహం చేసుకున్నాడు. అర్మాన్ మాలిక్ ఆగస్ట్ 2023లో ఆష్నా ష్రాఫ్‌కి ప్రపోజ్ చేశాడు. దీంతో ఆగస్టులోనే ఈ జంట నిశ్చితార్థం జరిగింది. అయితే తాజాగా ఈ జంట పెళ్లి చేసుకున్నట్లు అధికారికంగా ప్రకటించింది. కాగా వీరి పెళ్లికి సంబంధించిన ఫొటోలను ఎక్స్ వేదికగా పంచుకున్నారు అర్మాన్. ఈ పోస్ట్‌కి 'నువ్వు నా ఇల్లు' అంటూ రాసుకోచ్చాడు. అల్లు అర్జున్ నటించిన అలా వైకుంఠపురంలో సినిమాలో బుట్ట బొమ్మ సాంగ్‌తో నేషనల్ వైడ్‌గా పాపులర్ అయ్యాడు అర్మాన్. ఇదే కాకుండా వరుణ్ తేజ్ నటించిన తొలిప్రేమ, నా పేరు సూర్య నా ఇల్లు ఇండియా తదితర సినిమాలలో పాటలు పాడాడు ఈ బాలీవుడ్ సింగర్.

# ఆ ఘటనలో అల్లు అర్జున్‌ది తప్పు లేదు



పుష్ప-2 స్క్రీనింగ్ సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట ఘటనపై బాలీవుడ్ ప్రముఖ నిర్మాత బోనీ కపూర్ తాజాగా స్పందించారు. తొక్కిసలాట ఘటనలో అల్లు అర్జున్ తప్పేమీ లేదన్నారు. మహిళా అభిమాని మృతికి అల్లు అర్జున్‌ని బాధ్యుడిని చేయడం సరికాదన్నారు. ఈ ఘటనలో బన్నిని నిందించాల్సిన అవసరం లేదని వ్యాఖ్యానించారు. జనాలు ఎక్కువగా రావడం వల్లే ఈ పరిస్థితి నెలకొందని అన్నారు. 'సౌత్ ఇండియాలో హీరోలకు ఫ్యాన్ ఫాలోయింగ్ ఎక్కువే. తమిళ్, తెలుగు స్టార్ హీరోల సినిమాలు విడుదల సమయంలో థియేటర్ల వద్ద వేలాది మంది బారులు తీరడం నేను స్వయంగా చూశాను. నేను నిర్మించిన అజిత్ సినిమాని చూసేందుకు అర్ధరాత్రి 1 గంటకు థియేటర్‌కు వెళ్లా. అప్పుడు థియేటర్ వెలుపల 20 వేల నుంచి 25 వేల మంది అభిమానులు ఉన్నారు. అంతమందిని చూసి నేను ఒక్కసారిగా షాక్ అయ్యాను. ఇక సినిమా షో ముగించుకుని 3:30 నుంచి 4 గంటల మధ్య బయటకు వచ్చా. అప్పుడు కూడా చాలా మంది థియేటర్ బయట ఉన్నారు. రజినీకాంత్, చిరంజీవి, జూనియర్ ఎన్టీఆర్, రామ్ చరణ్, మహేష్ బాబు వంటి అగ్ర నటుల చిత్రాల విడుదల సమయంలో ఇలానే జరుగుతుంది. ఆయా స్టార్స్ సినిమాల రిలీజ్‌లకు పెద్ద ఎత్తున అభిమానులు తరలి వస్తారు. అలా జనాలు పరిమితికి మించి రావడం వల్లే సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాటకు దారితీసింది. ఈ ఘటనలో మహిళ ప్రాణాలు కోల్పోవడం బాధాకరం. ఇందులో అల్లు అర్జున్ తప్పేమీ లేదు. ఆయన్ని నిందించాల్సిన అవసరం లేదు' అని బోనీ కపూర్ చెప్పుకొచ్చారు. కాగా, పుష్ప2 సినిమా బెనిఫిట్ షో సందర్భంగా హైదరాబాద్ సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొకిసలాట ఘటనలో పోలీసులు ఇటీవల అల్లు అర్జున్‌ను అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. అయితే అదే రోజు హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేయడంతో ఆయన జైలు నుంచి విడుదలయ్యారు. నాలుగు వారాలపాటు ఈ బెయిల్‌ను మంజూరుచేసిన కోర్టు రూ.50 వేల వ్యక్తిగత బాండ్లు చంచల్‌గూడ జైలు సూపరింటెండెంట్‌కు సమర్పించాలని ఆదేశించింది. మరోవైపు నాంపల్లి కోర్టు అతడికి 14 రోజుల జ్యుడిషియల్ రిమాండ్ విధించింది. ఈ రిమాండ్ ఇటీవలే ముగియడంతో ఆయన వర్చువల్‌గా కోర్టుకు హాజరయ్యారు. అప్పుడే అల్లు అర్జున్ తరపు న్యాయవాదులు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. దీంతో ఈ పిటిషన్‌పై నాంపల్లి కోర్టులో రేపు విచారణ జరగనుంది.



# అడ్వెంచర్‌కు అంతా సిద్ధం



రాజమౌళి దర్శకత్వంలో మహేష్‌బాబు కథానాయకుడిగా నటించబోతున్న గ్లోబల్ యాక్షన్ అడ్వెంచర్ మూవీ అప్‌డేట్ కోసం దేశవ్యాప్తంగా అభిమానుల్లో ఆసక్తినెలకొని ఉంది. 'ఆర్ఆర్ఆర్' తర్వాత రాజమౌళి డైరెక్ట్ చేస్తున్న సినిమా ఇదే కావడం, ఆయన దర్శకత్వంలో మహేష్‌బాబు తొలిసారి నటిస్తుండటంతో ఈ ప్రాజెక్ట్ హైప్ క్రియేట్ చేస్తున్నది. ఈ సినిమా ఎప్పుడు లాంచ్ అవుతుందోనని అభిమానులు ఉత్సుకతతో ఎదురుచూస్తున్నారు. జనవరిలో పట్టాలెక్కనుందని గతంలోనే వార్తలొచ్చాయి. విశ్వసనీయ సమాచారం ప్రకారం నేడు హైదరాబాద్‌లో పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ఈ సినిమాను మొదలుపెడతారని తెలిసింది. అందుకోసం ఇప్పటికే ఏర్పాట్లు పూర్తయ్యాయని ఫిల్మ్‌నగర్ వర్గాల్లో వినిపిస్తున్నది. సాధారణంగా ప్రతీ సినిమా ప్రారంభానికి ముందు ప్రెస్‌మీట్ పెట్టి ప్రాజెక్ట్ వివరాలను వెల్లడించడం రాజమౌళి ఆనవాయితీ. మరీ ఈ సినిమా విషయంలో ఆయన అదే పద్ధతి ఫాలో అవుతారో లేదో వేచిచూడాల్సిందే. ఆఫ్రికా అడవుల నేపథ్యంలో యాక్షన్ అడ్వెంచర్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కించబోతున్నారు. ఈ సినిమా కోసం వెయ్యికోట్ల బడ్జెట్ కేటాయించారని వార్తలొస్తున్నాయి. కీరవాణి సంగీతాన్నందించనున్న ఈ చిత్రాన్ని దుర్గా ఆర్ట్స్ పతాకంపై కె.ఎల్.నారాయణ నిర్మించనున్నారు.

# బాలయ్య కొత్త పాట రిలీజ్



సింహా సినిమాలో దబిడి దిబిడే అంటూ నందమూరి బాలకృష్ణ చెప్పే డైలాగ్ ఏ రేంజ్‌లో ఫేమస్ అయ్యిందో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఇప్పుడిదే డైలాగ్‌ను పాటగా మార్చేసి ప్రేక్షకుల ముందుకొస్తున్నాడు. బాలకృష్ణ టైటిల్ రోల్ పోషిస్తున్న చిత్రం డాకు మహారాజ్. ఎన్‌బీకే 109 తెరకెక్కుతున్న ఈ చిత్రానికి బాబీ దర్శకత్వం వహిస్తున్నాడు. జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది టీం. తాజాగా డాకు మహారాజ్ థర్డ్ సింగిల్ దబిడి దిబిడి సాంగ్‌ను ఇవాళ సాయంత్రం 5:16 గంటలకు లాంచ్ చేయనున్నారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ సాంగ్ లుక్ విడుదల చేశారు. అన్‌స్టాపబుల్ మాస్ బ్లాస్ట్ సాంగ్‌లో బాలకృష్ణ, ఊర్వశి రౌటేలా స్టైలిష్ మాస్ డ్యాన్స్ ఉండబోతున్నట్టు లుక్ చెప్పకనే చెబుతోంది. ఇప్పటికే లాంచ్ చేసిన హై ఎనర్జిటిక్ నెట్టింట సూపర్ హైప్ క్రియేట్ చేస్తోంది. ఈ చిత్రంలో బాలీవుడ్ డ్యాన్సింగ్ క్వీన్ ఊర్వశి రౌటేలా, శ్రద్ధా శ్రీనాథ్ ఫీమేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. బాబీ డియోల్ విలన్‌గా నటిస్తుండగా.. ప్రగ్యాజైశ్వాల్, చాందినీ చౌదరి ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమా బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ , సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ప్రమోషన్స్‌లో భాగంగా టెక్సాస్‌లోని డల్లాస్‌లో జనవరి 4నలో సాయంత్రం 6 గంటల నుంచి ప్రీ రిలీజ్ ఈవెంట్ జరుగనున్న విషయం తెలిసిందే.

# లవ్ స్టోరీని రివీల్ చేసిన కీర్తిసురేష్



'మహానటి' సినిమాతో తెలుగుతోపాటు తమిళంలోనూ సూపర్ ఫేం సంపాదించుకుంది నేషనల్ అవార్డు విన్నింగ్ బ్యూటీ కీర్తి సురేశ్. తెలుగు, తమిళంలో వరుస చిత్రాలతో బిజీగా మారిపోయింది. ఇటీవలే తన చిన్ననాటి మిత్రుడు ఆంటోనీ తట్టిల్ ను కీర్తి ప్రేమ వివాహం చేసుకున్న విషయం తెలిసిందే. గత నెల గోవాలో వీరి వివాహం అంగరంగ వైభవంగా జరిగింది. ఆంటోనీతో తన ప్రేమబంధాన్ని తాజాగా ఓ ఇంటర్వ్యూలో వెల్లడించింది కీర్తి సురేశ్. 12వ తరగతి చదువుతున్నప్పుడే తాను ఆంటోనీతో ప్రేమలో పడినట్లు చెప్పుకొచ్చింది. తన కంటే ఆంటోనీ ఏడేళ్లు పెద్ద అని.. 15 ఏళ్ల నుంచి ఇద్దరం ప్రేమించుకుంటున్నట్లు తెలిపింది. తొలిసారి 2010లో ఆంటోనీ తనకు ప్రపోజ్ చేసినట్లు చెప్పుకొచ్చింది. 2016 నుంచి ఇద్దరి బంధం మరింత బలపడిందని.. తనకు ఆంటోనీ ప్రామిస్ రింగ్‌ను బహుమతిగా ఇచ్చినట్లు తెలిపింది. పెళ్లి చేసుకునే వరకూ ఆ రింగ్‌ను తీసేయలేదని చెప్పింది. తాను నటించిన సినిమాల్లో కూడా ఆ రింగ్‌ను గమనించొచ్చని పేర్కొంది. 'మేమిద్దరం వ్యక్తిగత విషయాలను చాలా గోప్యంగా ఉంచడానికే ఇష్టపడతాం. ఎన్నో సంవత్సరాలుగా ప్రేమలో ఉన్నా.. పెళ్లి ఫిక్స్ అయ్యే వరకూ మా ప్రేమ విషయం సీక్రెట్‌గానే ఉంచాలని నిర్ణయించుకున్నాం. నేను ఆంటోనీతో ప్రేమలో ఉన్నట్లు నా స్నేహితులు, ఇండస్ట్రీలో కొంతమందికి మాత్రే తెలుసు. సమంత, విజయ్, అట్లీ, ప్రియా, ప్రియదర్శన్ వంటి వారికి మాత్రమే మా ప్రేమ గురించి తెలుసు. 2017లో మేమిద్దరం మొదటిసారి విదేశాలకు కలిసి వెళ్లాం. 2022లో పెళ్లి చేసుకోవాలనే నిర్ణయానికి వచ్చాం. 2024 డిసెంబర్‌లో ఒక్కటయ్యాం. ఆంటోనీ నా కెరీర్‌కు చాలా సపోర్ట్ ఇస్తాడు. తను నా జీవితంలోకి రావడం నిజంగా నా అదృష్టం' అని తన ప్రేమ కథను వివరించింది ఈ మహానటి.

EDITOR, PRINTED, PUBLISHED AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, PRINTED AT MEGHA PRINTERS, H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, YAADHARTHAVAADHI@GMAIL.COM TELTEL/02022,
RNI/2023/85376 # 11-52, INDIRA NAGAR PRASHANTH NAGAR, SIDDIPET-502103, PUBLISHED FROM: H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, TELANGANA STATE. CELL:8500765666, 9491330519.